శనివారం
03-06-2023
హైదరాబాద్
సంపుటి 25, సంచిక: 344
పేజీలు: 12 | ఖమ్మం : 8+8
కరీంనగర్ : 8+8
వెల రూ. 5.00
Published from:
Hyderabad, Khammam,
Karimnagar, Mahabubnagar

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఎడిటర్ : కె.శ్రీనివాస్‌రెడ్డి
PRAJAPAKSHAM




# తెలంగాణ నా ప్రాణసమానం

భూగర్భంలో దాగిన రహస్యాలు ఏమిటో! 04

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కృషి 08



## అందుకోవాల్సిన శిఖరాలు ఎన్నో...



### రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సభలో సిఎం కెసిఆర్

ప్రజాపక్షం/హైదరాబాద్

తన ప్రాణ సమానమైన తెలంగాణ రాష్ట్రం చేరాల్సిన గమ్యాలు, అందుకోవాల్సిన అత్యున్నత శిఖరాలు మరెన్నో ఉన్నాయని, ప్రజలందరీ దీవెనలతో తన శరీరంలో సత్తువ ఉన్నంత వరకు తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి పరిశ్రమిస్తూనే ఉంటానని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. తెలంగాణ స్ఫూర్తిని దేశ వ్యాప్తం చేసేందుకు అనవరతం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, సర్వ జనుల సంక్షేమంతో,సంతోషంతో, సమతా మమతలతో సమాన అవకాశాలతో వర్ధిల్లే శ్రేయోరాజ్యంగా భారతీయ సమాజాన్ని రూపుదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్రికరణ శుద్ధితో పురోగిస్తుందని తెలిపారు. దశాబ్ది ముంగిట నిలిచిన 'తెలంగాణ విప్లవాత్మక విజయ యాత్ర , ఉద్యమం నుండి ఉజ్వల ప్రగతి తరువాయి 2లో



## రాష్ట్రంలో భూసమస్య పరిష్కారం కావాలి

### సిపిఐ నేత నారాయణ

ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా భూ సమస్య పరిష్కారం కాలేదని, భూస్వాములకే తిరిగి చట్టబద్ధంగా భూములు అందుతున్నాయని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో పేదల, గిరిజనుల, దళితుల, నిరుద్యోగుల సమస్యల తరువాయి 2లో

## స్వేచ్ఛాయుత తెలంగాణ ఆవిష్కృతం కావాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



ప్రజాపక్షం/కొత్తగూడెం

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పాలన రాచరిక వ్యవస్థను తలపిస్తోందని, పార్లమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ రాజదండం ప్రదర్శించి దేశంలో రాచరిక వ్యవస్థ రానుందనే సంకేతాలను పరోక్షంగా బహిర్గతం చేశాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా సిపిఐ జిల్లా తరువాయి 2లో

## వారం రోజుల్లోగా...

### బ్రిజ్ భూషణ్‌పై చర్య తీసుకోవాలి

### కేంద్రానికి ఖాప్ పంచాయత్ అల్టిమేటం

**కురుక్షేత్రం :** బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయకపోతే ఈనెల 9వ తేదీన బాధిత రెజ్లర్లు, రైతులు ఢిల్లీలోని జంతర్ మంతర్‌కు తరలివెళ్ళి అందోళన చేపడతారని రైతు సంఘాలు కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశాయి. దేశవ్యాప్తంగా రైతులు ఆందోళన చేపడతారని హెచ్చరించారు. రెజ్లర్లను లైంగికంగా వేధించిన కేసులో బిజెపి ఎంపి, డబ్ల్యుఎఫ్ఐ చైర్మన్ తరువాయి 2లో

## రెజ్లర్లకు వరల్డ్‌కప్ విజేతల మద్దతు

### తొందరపాటు నిర్ణయాలొద్దు : కపిల్‌దేవ్ హితవు

**న్యూఢిల్లీ :** లైగింక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆందోళన చేస్తున్న రెజ్లర్లకు వరల్డ్ కప్ (1983) క్రికెట్ విజేతల బృందం మద్దతు తెలియజేసింది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, ఆందోళన చేస్తున్న సమయంలో నిదానంగా నిర్ణయాలు తీసుకోవాలని వరల్డ్ కప్ నాటి విజేత బృందం నాయకుడు కపిల్ దేవ్ హితవు చెప్పారు.తాను వ్యక్తిగతంగా ఏదీ రెజ్లర్లకు సూచించడం లేదని , ఆనాడు తరువాయి 2లో




## పులుల అభయారణ్యం ఆక్రమణ

### ఫారెస్టు అధికారులు, గ్రామస్తుల మధ్య ఘర్షణ

### ముగ్గురు గార్డుల బందీ

**గరియాబంద్ :** ఛత్తీస్‌గఢ్ గరియాబంద్ జిల్లాలో ఉన్న పులుల అభయారణ్యంలో అక్రమ ఆక్రమణలను తొలగించేందుకు అటవీశాఖాధికారులు ప్రయత్నించినప్పుడు గ్రామస్తులు, అధికారులమధ్య ఘర్షణ జరిగింది. గ్రామస్తులు తమపై దాడి చేశారని, ఈ దాడిలో అధికారులు గాయపడ్డారని అటవీశాఖ పేర్కొంది. గ్రామస్తులు ముగ్గురు ఫారెస్టు గార్డులను బందీలుగా చేశారు. కర్రలతో వారిపై దాడి చేశారు. ఫారెస్టు సిబ్బంది వచ్చిన మూడు వాహనాలపై రాళ్ళు రువ్వారు. అయితే తరువాయి 2లో

## ఒడిశాలో ఘోర ప్రమాదం

## రెండు రైళ్లు ఢీ

### 98 మందికి పైగా మృతి : 350 మందికి గాయాలు

### ప్రధాని మోడీ, ఒడిశా సిఎం పట్నాయక్ దిగ్భ్రాంతి

### మృతులకు రూ.10లక్షల పరిహారం

**భువనేశ్వర్ :** ఒడిశాలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. చెన్నైకి వెళుతున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో 12 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో సుమారు 98 మందికి పైగా మరణించారని ప్రాథమిక సమాచారం. మరో 350 మందికిపైగా గాయపడ్డారు. బాధితులను సమీపంలోని గోపాల్‌పూర్, ఖంటపాడలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, ఆసుపత్రులకు తరలిస్తున్నారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల వంతున రైల్వేశాఖమంత్రి పరిహారం ప్రకటించారు. ఒడిశా రాష్ట్రంలోని బాలాసోర్ జిల్లాలోని బహనాగ బజార్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి 7.20 గంటలకు ఈ ఘోర ప్రమాదం సంభవించింది. బోగీల్లో చిక్కుకున్న ప్రయాణకులను సహాయ బృందాలు వెలికితీసే పని ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. కోరమాండల్ బోగీలు తరువాయి 8లో





# అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ నేతల నివాళి

## జాతీయ జెండాను ఆవిష్కరించిన పోటు ప్రసాద్

**ప్రజాపక్షం/ఖమ్మం:** తెలంగాణ రాష్ట్ర పదవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మయూరిసెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమం, అమరుల త్యాగాలు రాష్ట్ర అవతరణ సహా పలు విషయాలను కమ్యూనిస్టు పార్టీ నాయకులు మననం చేసుకున్నారు. అంతకు ముందు సిపిఐ జిల్లా కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనేక దశాబ్దాల కల అని రాష్ట్ర సాధన కోసం అనేక మంది వీరులు ఆత్మ బలిదానాలు చేశారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించిందన్నారు. తెలంగాణకు మద్దతు పలికిన తొలి జాతీయ పార్టీగా సిపిఐ నిలిచిందన్నారు. తెలంగాణ సాధన కోసం జరిగిన అనేక పోరాటాల్లో సిపిఐ ముందుండి పోరాడిందన్నారు. అసమానతలు లేని తెలంగాణను సిపిఐ ఆకాంక్షిస్తున్నదని అన్ని వర్గాల ప్రజల సర్వతోముఖాభివృద్ధి సాధించినప్పుడే తెలంగాణ సాధనకు సార్థకత చేకూరుతుందని ప్రసాద్ తెలిపారు. పాలకులు తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జానిమియా, పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి , తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, రావి శివ రామకృష్ణ, పగడాల మల్లేష్, కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదిగినా ముందుగా నేను తెలంగాణ బిడ్డనే

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాజకీయంగా ఎంత ఎదిగినా, గవర్నర్ అయినా ముందుగా తాను తెలంగాణ బిడ్డనని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్ పర్సన్ బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన ప్రముఖులకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి బండారు దత్తాత్రేయతో పాటు మహారాష్ట్ర మాజీ గవర్నర్ సి.హెచ్.విద్యాసాగర్ రావు, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, ప్రజా గాయకుడు గద్దర్, మాజీ ఎం.పి. బూర నర్సయ్య గౌడ్, మాజీ మంత్రి మేచినేని కిషన్ రావు, మాజీ ఎంఎల్‌ఏలు చింతల రామచంద్రా రెడ్డి, ఎడల లక్ష్మి నారాయణ, ఉద్యమకారులు, విరళ్, గాదె ఇన్నయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణలోని భిన్న భావజాలాలు ఉన్న అందరిని ఐక్యం చేసేందుకు అలయ్ బలయ్ స్థాపించినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమం ఒక పవిత్ర ఉద్యమమని, యావత్ తెలంగాణ పోరాడి సాధించుకున్నామన్నారు. దీన్ని బంగారు తెలంగాణ, భవిష్యత్ తరాల తెలంగాణగా మార్చుకోవాలని, కొన్ని ఆటుపోట్లు వస్తుంటాయని, ఆటుపోట్లు ఎదుర్కొవడంలో ఆలోచనలు సూచించాలని. భారత ప్రభుత్వం కూడా తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తుందని, ఈరోజు దేశంలోని అన్ని రాజ్‌భవన్‌లలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరపాలని ఆదేశించిందని తెలిపారు. విద్యాసాగర్ రావు మాట్లాడుతూ హైదరాబాద్‌ను దేశానికి రెండవ రాజధాని చేయాలనే అంశం తన వ్యక్తిగత అభిప్రాయమని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1955లో లింగ్విస్టిక్ స్టేట్స్ గురించి రాసే సమయంలో బొల్లారం, సికింద్రాబాద్, హైదరాబాద్ కలిపితే రెండవ రాజధాని అవుతుందని, రెండవ రాజధానిగా హైదరాబాద్‌ను చేయాలని అప్పుడే చెప్పారని విద్యాసాగర్ రావు తెలిపారు. ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ తెలంగాణ లాంటి ఉద్యమం మరొకటి రాదని, ఉద్యమాన్ని నడిపించి సాధించిన ప్రజలే అన్నారు. తెలంగాణ ఫలితం అందరికి దక్కాలని, అప్పుడు మా తెలంగాణ మాకు కావాలి అని పోరాటం చేశామని, ఇప్పుడు తెలంగాణని కాపాడుకోడానికి పోరాడాల్సి వస్తుందన్నారు.

# అమల్లోకి వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం

## వ్యవసాయంలో వందశాతం యాంత్రీకరణ

## రైతులకు అందుబాటులో ట్రాక్టర్లు, యంత్రపరికరాలు

**గుంటూరు:** వ్యవసాయంలో వందశాతం యాంత్రీకరణ జరిగేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని సిఎం జగన్ అన్నారు చిన్న రైతులకు మేలు జరిగేలా ఖర్చు తగ్గించేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ యంత్ర సేవా పథకాన్ని ప్రారంభించారు. గుంటూరులోని చుట్టుగుంట సెంటర్‌లో ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లను జెండా ఊపి సీఎం జగన్ ప్రారంభించారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన బిడ్డగా అన్నదాతలకు ఎలాంటి మంచి జరిగితే బాగుంటుందో, వారిని ఏ విధంగా ఆదుకోవాలో తనకు తెలుసునని జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద సీఎం వైఎస్ జగన్ ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు నగరంలోని చుట్టుగుంట దగ్గర ట్రాక్టర్లు, కంబైన్ హార్వెస్టర్ల మెగా పంపిణీ కార్యక్రమం జరిగింది. తొలుత సీఎం జగన్ ఆర్బీకేల పరిధిలో రైతులకు అందజేయనున్న ట్రాక్టర్లను, హార్వెస్టర్లను పరిశీలించారు. అనంతరం హార్వెస్టర్, ట్రాక్టర్‌ను జగన్ కొంతదూరం నడిపి రైతుల్లో జోష్ నింపారు.

# రెజ్లర్లకు వరల్డ్‌కప్ విజేతల మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

ఘన విజయం సాధించిన తమ బృందం తరపున ఈ హితవు చెబుతున్నానని యన సూచించారు. బృందం సభ్యులు అందరూ శుక్రవారం ఈ మేరకు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. రెజ్లర్లపై పోలీసులు దౌర్జన్యం చేస్తున్న దృశ్యాలు మనసును కదలించి వేశాయని, ఏది ఏమైనప్పటికీ అంతిమంగా న్యాయమే గెలుస్తుందని పేర్కొంది. వినేశ్ ఫోగాట్, సాక్షి మాలిక్, బజ్రంగ్ పునియాలు చేస్తున్న డిమాండ్‌ను గౌరవించాలని, బ్రిజ్ భూషణ్‌ను తక్షణం అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. హరిద్వార్‌కు వెళ్ళిన రెజ్లర్లు మే 30వ తేదీన గంగానదిలో తమ పతకాలనునిమజ్జనం చేయాలని నిర్ణయించారు. అయితే చివరి నిమిషంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు చేసిన విజ్ఞప్తి మేరకు వారు తమ నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నారు. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేసేందుకు ఒక నిర్ణయం తీసుకునేలా కేంద్ర ప్రభుత్వానికి ఐదు రోజులు గడువు ఇచ్చారు. ఈ గడువు నాలుగో తారీకుతో ముగుస్తుంది. మే 28న ఢిల్లీ పోలీసులు జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లను నిర్బంధించారు. చట్టాన్ని ఉల్లంఘించారనే పేరుతో అరెస్టు చేశారు. ఏప్రిల్ 23 నుండి ఆందోళన చేస్తున్న రెజ్లర్లను అక్కడి నుండి బలవంతంగా ఖాళీ చేయించడంతో రెజ్లర్లు తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేశారు. ఎంతో కష్టపడి, చెమటోడ్చి సంపాదించుకున్న పతకాలను రెజ్లర్లు ఆ విధంగా గంగపాలు చేయాలని భావించడం సరైన చర్యకాదని వరల్డ్ కప్ క్రికెట్ విజేతల బృందం పేర్కొంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఈ బృందం కోరింది. ప్రకటన విడుల చేసిన ఆనాటి వరల్డ్ కప్ బృందంలో ప్రస్తుతం బిసిసిఐ అధ్యక్షుడుగా ఉన్న రోజర్ బిన్నీ, ఐకానిక్ సునీల్ గవాస్కర్, మహిందర్ అమర్‌నాథ్, కె.శ్రీకాంత్, సయ్యద్ కిర్మానీ, యశ్‌పాల్ శర్మ, మదన్‌లాల్, బల్వీందర్ సింగ్ సంధు, సందీప్ పాటిల్, కీర్తీ అజాద్‌లు ఉన్నారు. 1983 జూన్ 25న లార్డ్స్ మైదానంలో జరిగిన పోటీలో భారతజట్టు మొదటిసారి ఘన విజయం సాధించింది. అనిల్ కుంబ్లే, రోబిన్ ఊతప్ప, ఇర్ఫాన్ పఠాన్ కూడా రెజ్లర్లకు సంఘీభావం ప్రకటించినవారిలో ఉన్నారు.

# టివి చౌదరి ధన్యజీవి

## వర్ధంతి సభలో బాగం



**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం తుదిశ్వాస వరకు కృషి చేసిన సిపిఐ సీనియర్ నాయకులు టివి చౌదరి ధన్యజీవని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగా జీవించారని ఆయన తెలిపారు. టివి చౌదరి మూడవ వర్ధంతి సభ శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జమ్ముల జితేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో హేమంతరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి టివి చౌదరి పలు ఉద్యమాల్లో పాల్గొన్నారని యువజన విద్యార్థి ఉద్యమాల తర్వాత కమ్యూనిస్టు పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా పనిచేశారన్నారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా సమితికి సుదీర్ఘ కాలం కార్యదర్శిగా పనిచేసిన టివి చౌదరి కమ్యూనిస్టు పార్టీ విస్తృతి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగిన అనేక పోరాటాలకు ఆయన నేతృత్వం వహించారన్నారు. రైతాంగ సమస్యలపై ఆయనకు స్పష్టమైన అవగాహన ఉండేదని సాగునీరు లేకుండా రైతాంగ సమస్యలు పరిష్కారం కావంటూ సాగునీటి ప్రాజెక్టుల కోసం ముఖ్యంగా దుమ్ముగూడెం సాధన కోసం సిపిఐ చేపట్టిన మహత్తర పోరాటానికి ఆయన నాయకత్వం వహించారని హేమంతరావు తెలిపారు. పార్టీ నిర్మాణం పై ప్రధానంగా దృష్టి సారించే వారని గ్రామ స్థాయి నుంచి నిర్మాణ శిక్షణా తరగతులను తరచూ నిర్వహించే వారని ఆయన తెలిపారు. రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శిగా, అధ్యక్షునిగా, సిపిఐ జాతీయ సమితి సభ్యునిగా పనిచేసిన టివి చౌదరి త్యాగాలను కమ్యూనిస్టు పార్టీ నిరంతరం మననం చేసుకుంటుందన్నారు. సమాజంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు మతోన్మాద శక్తులతో దేశానికి పొంచి ఉన్న ప్రమాదం పట్ల చౌదరి స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజలను చైతన్యం చేసేందుకు ప్రయత్నించాలని కోరారు. ప్రజా సమస్యల కోసం ప్రజా పోరాటాలను నిర్వహించడమే టివి చౌదరికి కమ్యూనిస్టు పార్టీ ఇచ్చే నివాళి అని హేమంతరావు తెలిపారు. సభకు ముందు టివి చౌదరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి , మేకల శ్రీనివాసరవు, రావి శివ రామకృష్ణ, కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, బండి సత్యం, చానా తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లోగా...

(మొదటి పేజీ తరువాయి)

బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. హర్యానా రాష్ట్రం కురుక్షేత్రంలో ఖాప్ మహాపంచాయత్ జరిగింది. రైతు నాయకులు రెజ్లర్లకు మద్దతు ఇచ్చే విషయంలో తాజాగా మంతనాలు జరిపారు. రెజ్లర్ల న్యాయ సమ్మతమైన డిమాండ్ల ముందు కేంద్రం తల వొగ్గాలని రైతు నాయకులు అన్నారు. ఖాప్ మహాపంచాయత్ సందర్భంగా భారతీయ కిసాన్ యూనియన్ నాయకుడు రాకేశ్ టికాయత్ శుక్రవారం మధ్యాహ్నం కురుక్షేత్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ, దేశానికి ఎంతో గర్వకారణమైన రెజ్లర్లకు తీవ్ర అవమానాలుజరుగుతున్నాయన్నారు. ఈ కేసులో తమకు న్యాయం కావాలని వారు కోరుతున్నారన్నారు. ఇతర రాష్ట్రాలలో కూడా ఇదేవిధంగా ఖాప్ మహాపంచాయత్‌లు జరుగుతున్నాయన ఆయన చెప్పారు. మన దేశానికి గర్వకారణమైన మన కుమార్తెలకుఅన్యాయం జరిగిందన్నారు.రెజ్లర్ల న్యాయ సమ్మతమైన డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం తలవొగ్గాలని అన్నారు. హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల నుండి రైతు సంఘాల నాయకులు వచ్చి ఈ మహాపంచాయత్‌లో పాల్గొని రెజ్లర్లకు జరిగిన అన్యాయంపై చర్చిస్తున్నారు. ఇప్పటికే ఉత్తర ప్రదేశ్‌లో ఖాప్ మహాపంచాయత్ సమావేశం జరిగింది. వారంతా వరుస సమావేశాలు నిర్వహించి పంజాబ్, హర్యానాలలో గురువారం నిరసనలు తెలియజేశారు. రెజ్లర్లకు తమ సంఘీభావం ప్రకటించారు.

# ఆక్రమణ

(మొదటి పేజీ తరువాయి)

తరువాత ఫారెస్టు సిబ్బంది తర్వాత పరిస్థితిని తమ అదుపులోకి తెచ్చుకున్నారు. ఒక మహిళ సహా 20 మంది గ్రామస్తులను అదుపులోకి తీసుకున్నారు. జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా మూడు నెలల క్రితం అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించినప్పుడు వేల సంఖ్యలో వృక్షాలను కూల్చివేయడం కనిపించింది. ఈ ప్రాంతంలో 2011–12లో చాలా దట్టమైన అడవి ఉండేది. ఈ చిత్రాలను తరువాత ఇస్రో ద్వారా కూడా ఉపగ్రహ చిత్రాలతో సరిపోల్చి పెద్ద నష్టం జరిగిందని గుర్తించారు. పొరుగున ఉన్న ఒడిశా నుండి 65 కుటుంబాలు తరలివచ్చి అక్కడ స్థిరపడ్డారు. సమీపంలోని బస్తర్ జిల్లా నుండి వీరంతా వచ్చారు. వారంతా స్మగ్లింగ్ కార్యకలాపాలలో నిమగ్నమైనట్లు అధికారులు చెప్పారు. రూ.10 లక్షలు విలువైన కలప, ఇతర సామాగ్రిని కూడా అంతర్ రాష్ట్రస్థాయిలో అక్రమంగా తరలిస్తుండగా అటవీ అధికారులుగతనెలలో స్వాధీనం చేసుకున్నారు. గరియాబంద్ జిల్లా తౌరెంగా బఫర్ ఏరియాలోని ఉదంతి సీతానది పులుల అభయారణ్యంలో శుక్రవారం ఈ సంఘటన జరిగింది. 200 హెక్టార్లలో ఉన్న అటవీ భూములలో ఉన్న సుమారు 30 వేల చెట్లు కూల్చివేసి ఆ ప్రాంతాన్ని కొందరు ఆక్రమించారు. దాంతో అధికారులు వారిని ఖాళీ చేయించేందుకు సన్నద్ధమైనప్పుడు గ్రామస్తులు దాడి చేశారని డిప్యూటీ కలెక్టర్ వరుణ్ జైన్ పిటిఐ వార్తా సంస్థకు చెప్పారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లో ఈ అభయారణ్య ప్రాంతం ఉంది. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌కు 200 కి.మీ దూరంలో ఈ రిజర్వు ఫారెస్టు ప్రాంతం ఉంది. ఈ మొత్తం సరిహద్దు ప్రాంతంలో నక్సలైట్ల ఆధిపత్యం కొనసాగుతోంది. ఫారెస్టు అధికారులు, సిబ్బంది గ్రామానికి చేరుకుని ఆక్రమణలను తొలగించే ప్రయత్నం ప్రారంభించారు. వెంటనే వారిపై దాడులు మొదలయ్యాయి. ఫారెస్టు అధికారుల వెంట వచ్చినవారిలో ఎన్‌జిఓ కార్యకర్తలు కూడా ఉన్నారు. గ్రామస్తులకు రెండుసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ వారు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయకుండా మొండిగా ప్రవర్తించారని అధికారులు పేర్కొన్నారు. గ్రామస్తులు ఏ మాత్రం సామరస్యపూర్వక పద్ధతుల్లో సహకారం అందించలేదని అధికారులు ఆరోపిస్తున్నారు. మే 26న ఒక ప్రయత్నం చేసినప్పుడు గ్రామస్తులు అటవీశాఖ డిప్యూటీ రేంజర్‌పై దాడిచేసి గాయపరిచారు. ఆ సందర్భంగా ఆరుగురు గ్రామస్తులను అధికారులు నిర్బంధంలోకి తీసుకున్నారు. జెసిబిల ద్వారా 65 గుడిసెలను నేలమట్టం చేయగా వెంటనే తిరిగి మరో 30 గుడిసెలు నిర్మించారని అధికారులు ఆరోపించారు.

# తెలంగాణ ఆవిష్కృతం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయం శేషగిరిభవన్‌లో శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో కూనంనేని మాట్లాడుతూ స్వేచ్ఛాయుతమైన తెలంగాణ ఆవిష్కరించబడాలని, కేంద్రంలో రాచరిక, ఆరాచక పాలన సాగుతోందని అందుకు భిన్నమైన పాలనను తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో నిటిపారుదల, విద్యుత్, మౌలిక సదుపాయాల వంటి అంశాల్లో అభివృద్ధి జరుగుతున్నప్పటికి, ప్రజలకు స్వేచ్ఛలేని అభివృద్ధి అభివృద్ధి అనిపించుకోదన్నారు. కార్మికులు, కర్షకులు, కష్టజీవులు, ఉద్యోగులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచడమే నేరంగా ప్రస్తుత పరిస్థితులు ఉన్నాయని, వారి డిమాండ్ల పరిష్కారంకోసం చర్యలు చేపట్టకుండా సమ్మెలు, నిరసనలు, ఆందోళనా కార్యక్రమాలు చేసే హక్కును కూడా కాలరాసే విధంగా ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం, బెదిరింపులకు పాల్పడటం సరైందికాదని, ఇందుకోసం సబ్బండ వర్గాలు స్వరాష్ట్రంకోసం పోరాడలేదని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను గుర్తించి స్వరాష్ట్రంకోసం జరిగిన పోరులో అగ్రభాగాన నిలిచింది సిపిఐనేనని, ఉద్యమాన్ని తారాస్థాయికి చేర్చి ప్రజల్లో, కేంద్రంలో కదలిక తెచ్చింది సిపిఐనేనన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో ఆ ఉద్యమ ఫలాలను ప్రజల దరిచేర్చే విధంగా ఉద్యమాలతో ప్రభుత్వాలపై వత్తిడి చేయాల్సిన భాద్యత కూడా నెరవేర్చాలన్నారు. ప్రజల సంక్షేమాన్ని విస్మరించి పదవులకు, అధికారానికి ప్రాధాన్యత ఇస్తున్న టీఆర్‌ఎస్‌కు ఉద్యమాల ద్వారా తట్టిలేపాల్సిన అవసరం ఉందని ఆదిశగా కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేయాలని తద్వారా అమరవీరుల కలలను సాకారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కె.రత్నకుమారి, ఎస్‌కె.ఫహీమ్, ప్రజాసంఘాల నాయకులు నూనావత్ గోవిందు, ఎస్‌కె.ఖయ్యూమ్, నాగయ్య, ఎల్.సుగుణ, భాగ్యలక్ష్మి, ధనలక్ష్మి, షాహీన్, బాజోజు రవి, ఇర్ఫాన్, లింగేష్, రజనీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారం కావాలి

(మొదటి పేజీ తరువాయి)



పరిష్కారంలో ఆశించిన పురోగతి లేదన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవం సందర్భంగా శుక్రవారం మగ్దూంభవన్‌లో సిపిఐ ఏర్పాటు చేసిన సభలో నారాయణ ప్రసంగించారు. అంతకుముందు ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. గోలకొండ కోటలో కేంద్రమంత్రి జికిషన్‌రెడ్డి జాతీయ జండాను ఎగురవేసిన విషయాన్ని నారాయణ ప్రస్తావించి నాడు ప్రత్యేక తెలంగాణకు అనుకూలంగా రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో ఒకే విధానంపై వున్న పార్టీ సిపిఐ అని, బిజెపితో సహా కాంగ్రెస్, టిడిపి, ఇక్కడొకమాట, అక్కడొకమాట చెప్పిన పార్టీలని ఎద్దేవా చేశారు. నూతన పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం, రాష్ట్రంలో నూతన సచివాలయ ప్రారంభోత్సవానికి గవర్నర్‌ను ఆహ్వానించకపోవడం రెండూ ఒకటి కాదని అన్నారు. రాష్ట్రపతి ప్రజాప్రతినిధులతో ఎన్నుకోబడిన దేశాధినేతని, గవర్నర్ కేంద్ర బిజెపి ప్రభుత్వం నామినేట్ చేసిన వ్యక్తి అని వివరించారు. దేశం క్లిష్ట రాజకీయ పరిస్థితులను ఎదుర్కొంటున్న తరుణంలో వామపక్షాలు బలోపేతం కావాలని, పార్టీని పటిష్టపర్చుకోవాలని నారాయణ కోరారు.

**చాడ వెంకట్ రెడ్డి ప్రసంగం**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఒకే మాటా వినిపించామని, తెలంగాణ ఉద్యమంలో మిలీయన్ మార్చ్, సాగరహారం, ఛలో అసెంబ్లీ లాంటి అనేక కీలకమైన ఘట్టాలలో సిపిఐ నిర్మాణాత్మకమైన పాత్ర పోషించిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కృష్ణ జలాల వాటా ఇంత వరకు తేల్చలేదన్నారు. ధరణి పోర్టల్ పూర్తిగా దరిద్రపు పోర్టల్ అని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. అమరుల త్యాగాలపై ఏర్పడిన తెలంగాణలో వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.టి. నరసింహ అధ్యక్షత వహించగా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, వి.ఎస్.బోస్, పశ్య పద్మ తదితర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# తెలంగాణ నా ప్రాణసమానం

(మొదటి పేజీ తరువాయి)

వరకు సాగిన జయ పరం పరల జనగాథ, నేడు నా రాష్ట్రం భారత వినీలాకాశంలో వెలుగు విరజిమ్ముతున్న ధృవతార' అని ప్రతి తెలంగాణ పౌరుని ఛాతీ ఉప్పొంగేలా ఖ్యాతి పొందే స్థాయికి తెలంగాణను తీసుకొచ్చినందుకు తన జీవితం ధన్యమైందన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలో ఏర్పాటు చేసిన జాతీయజెండాను కెసిఆర్ శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం కెసిఆర్ ప్రసంగిస్తూ స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి, తెలంగాణ పునర్నిర్మాణానికి రెండింటికీ సారథ్యం వహించే సువర్ణావకాశాన్ని, అదృష్టాన్ని, పాత్రను తనకు ప్రసాదించిన తెలంగాణ ప్రజానీకానికి తాను సర్వదా, శతధా, సహస్రధా కృతజ్ఞుడనన్నారు.దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సేకరించి ఉన్న ప్రభుత్వ భూముల్లో అర్హులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేపట్టాలని నిర్ణయించినట్టు కెసిఆర్ తెలిపారు. అర్హులైన నిరుపేదలను గుర్తించి, ఆయా గ్రామాల్లో మిగిలి ఉన్న నివాసయోగ్యమైన ప్రభుత్వ భూములను పేదల ఇండ్ల నిర్మాణాల కోసం కేటాయిస్తుందన్నారు.పేదలెవరైనా తమ స్వంత జాగాలో ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షలను మూడు దశల్లో అందిస్తుందన్నారు.

2014లో తెలంగాణ తలసరి ఆదాయం 1,24,104 మాత్రమే ఉండేదని, తెలంగాణ ప్రభుత్వం సాధించిన ప్రగతితో నేడు మన రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3. 17, 115లకు పెరిగిందని, పదేళ్ల చిరుప్రాయంలో ఉన్న తెలంగాణ తలసరి ఆదాయంలో దేశంలోని పెద్ద రాష్ట్రాల కన్నా మిన్నగా నిలిచిందని,2014లో రాష్ట్ర జీఎస్.డి.పి విలువ రూ.5,05,849 కోట్లు మాత్రమే ఉండగా, నేడు రాష్ట్ర జీ.ఎస్.డి.పి 12,93, 469 కోట్లకు పెరిగిందని, కరోనా, డీ మానిటైజేషన్ వంటి సంక్షోభాలు ఏర్పడినప్పటికీ తట్టుకొని 155 శాతం వృద్ధిరేటును నమోదు చేస్తూ, దశాబ్ది ముంగిట నిలిచిందని తెలిపారు. ప్రభు త్వం ప్రవేశపెట్టిన కెసిఆర్ కిట్స్, న్యూట్రిషన్ కిట్స్, ఆరోగ్యలక్ష్మి తదితర పథకాలతో వివిధ ఆరోగ్య సూచీల్లో తెలంగాణ రాష్ట్రం అద్భుత పురోగతిని సాధించిందన్నారు.

ఏడువేల ధాన్యం కొనుగోలు కేంద్రాలతో ప్రభుత్వమే రైతు ముంగిటికీ వెళ్ళి మద్దతు ధరతో ధాన్యం సేకరిస్తున్నదని, ఇప్పటి వరకు ఒక కోటి ఇరవై ఒక లక్షల కోట్ల రూపాయల విలువైన 6.76 కోట్ల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. కేంద్రం నిరాకరించినా, తెలంగాణ ప్రభుత్వమే పండిన పంటనంతా మద్దతు ధరతో కొని,సకాలంలో రైతుకు ధాన్యం అమ్మిన సొమ్మును అందజేయడంతో రైతు నిబ్బరంగా, నిశ్చింతగా ఉన్నారన్నారు.

**రాష్ట్రానికి రూ. 2,64,956 కోట్ల పెట్టుబడులు**

రాష్ట్రంలో ఇప్పటి వరకూ 2,64,956 కోట్ల రూపాయల పెట్టుబడులు తరలివచ్చాయని కెసిఆర్ తెలిపారు. 17 లక్షల 77 వేల మందికి ఉపాధి లభిస్తున్నదని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఐటీ వార్షిక ఎగుమతుల విలువ రూ.57,258 కోట్ల నుండి రూ1,83,569 కోట్లకు పెరిగిందని తెలిపారు. ఐటీ ఉద్యోగాల నియామకాలలో కూడా 156 శాతం వృద్ధి ఉండటం విశేషమని, 2014 నాటికి తెలంగాణలో కేవలం 3,23,396 మంది ఐటీ ఉద్యోగులు ఉంటే, ప్రస్తుతం వారి సంఖ్య 8,27,124కు పెరిగిందన్నారు.

**నాడు ఏ రంగం చూసినా విధ్వంసమే**

తెలంగాణ ఆవిర్భవించిన నాటి దృశ్యం గుర్తుచేసుకుంటే ఏ రంగంలో చూసినా విధ్వంసమేనని,అంతటా గాఢాంధకారమే అలుముకున్నదని, అస్పష్టతలను, అవరోధాలను అధిగమిస్తూ తెలంగాణ దేశంలోనే అత్యంత బలీయమైన ఆర్థిక శక్తిగా ఎదగడం ఒక చారిత్రాత్మక విజయమని సిఎం అన్నారు. తెలంగాణ ఏయే రంగాలలో ధ్వంసం చేయబడిందో ఆ రంగాలన్నింటినీ మళ్లీ చక్కదిద్ది సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యతను ప్రభుత్వం నిజాయితీగా చేపట్టిందన్నారు. సమైక్య పాలకులు అనుసరించిన వివక్షా పూరిత విధానాలను మార్చేయడానికి పూనుకున్నదని,''తెలంగాణను పునరన్వేషించు కోవాలి, తెలంగాణను పునర్నిర్మించుకోవాలి'' అనే నినాదంతో ముందడుగు వేసిందని,తెలంగాణ దృక్పథంతో నూతన విధానాలను రూపకల్పన చేసుకున్నదని తెలిపారు.

**నిన్నటి ఉద్యమ తెలంగాణ..నేడు ఉజ్వల తెలంగాణ :**

ఏ విషయంలో చూసినా, ఏ కోణంలో చూసినా అనేక రంగాల్లో తెలంగాణ నంబర్ వన్ గా నిలుస్తున్నదని, నిన్నటి ఉద్యమ తెలంగాణ నేడు ఉజ్వల తెలంగాణగా వాసికెక్కిందని కెసిఆర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల కానుకగా బి.సి కుల వృత్తుల కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థికసాయం అందిస్తున్నామని వెల్లడించారు. తొలి విడతలో రూ.6,100 కోట్లతో 3.93 లక్షల మంది లబ్ధిదారులకు 82.64 లక్షల గొర్రెలను పంపిణీ చేశామని, ప్రస్తుతం రెండో విడతలో భాగంగా రూ.5 వేల కోట్లతో 3.38 లక్షల మందికి గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని దశాబ్ది ఉత్సవాల్లోనే ప్రారంభమవుతుందన్నారు.

**ఈ నెల 24 నుండి 'పోడు పట్టాలు':**

పోడు సమస్యకు శాశ్వత పరిష్కారంగా గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం భూములపై హక్కులను కల్పిస్తున్నదని, జూన్ 24 నుండి పోడు పట్టాల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుడుతున్నదని కెసిఆర్ తెలిపారు. అటవీ భూములపై ఆధారపడిన ఒక లక్షా యాభైవేల మంది ఆదివాసీ, గిరిజనులకు నాలుగు లక్షల ఎకరాల పోడు భూములపై యాజమాన్య హక్కులు కల్పిస్తున్నామని, దీనికి రైతుబంధు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**జులైలో గృహలక్ష్మి పథకం ప్రారంభం**

మహిళల పేరుతో అమలు చేసే గృహలక్ష్మి పథకాన్ని జూలై నెలలో ప్రారంభిస్తున్నామని కెసిఆర్ తెలిపారు. ఈ పథకం కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి 3 లక్షల రూపాయలను మూడు దశల్లో అందిస్తామని, ఈపథకం నిమిత్తం రూ. 12 వేల కోట్లను ఖర్చు చేయబోతున్నామన్నారు. దళిత బంధు పథకం ద్వారా ఇప్పటి వరకూ 50 వేల మంది లబ్దిదారులకు రూ.5 వేల కోట్లను అందించామని, ఈ ఏడాది బడ్జెట్ లో ఈ పథకానికి 17,700 కోట్లు కేటాయించుకున్నామని, రెండవ విడత లక్షా 30 వేల మందికి దళిత బంధు పథకం అందించుకుంటున్నామని వివరించారు.

**ప్రతిజ్ఞను నిలబెట్టుకున్నా**

రాష్ట్రంలో ఇంటింటికీ నల్లాల ద్వారా శుద్ధిచేసిన నీరు ఇవ్వకపోతే, బిందెడు నీళ్ల కోసం మహిళలు పడే కడగండ్లను నివారించకుంటే, తాను ప్రజలను ఓట్లు అడగబోనని రాష్ట్రం వచ్చిన తొలినాళ్లలోనే తాను చేసిన ప్రతిజ్ఞను నిలబెట్టుకున్నానని కెసిఆర్ న్నారు. ప్రతీ ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోకెల్లా ప్రథమ స్థానంలో ఉన్నదని, పశ్చిమబెంగాల్ అట్టడుగు స్థానంలో ఉన్నదని, ప్రధాని నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ మూడోస్థానంలో ఉన్నదని తెలిపారు

**గుజరాత్‌లో పవర్ హాలీడే**

దేశ ప్రధాని ప్రాతినిధ్యం వహిస్తున్న గుజరాత్ రాష్ట్రంలో ఒక్కో జిల్లాలో ఒక్కో రోజు చొప్పున పవర్ హాలిడే ప్రకటిస్తుంటే, దశాబ్దిలో అడుగుపెడుతున్న పసికూన తెలంగాణ రాష్ట్రంలో క్రాప్ హాలిడేలు, పవర్ హాలిడేలు అనే మాటే లేదని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడే నాటికి స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యం 7,778 మెగావాట్లు కాగా, ప్రస్తుతం 18,453 మెగావాట్లకు పెంచుకున్నామని, రాష్ట్రం ఏర్పడిన నాడు సోలార్ పవర్ ఉత్పత్తి 74 మెగావాట్లు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 5,741 మెగావాట్లకు పెంచుకున్నామని, అలాగే సౌర విద్యుదుత్పత్తిలో తెలంగాణ దేశంలో అగ్రభాగాన నిలిచిందని తెలిపారు.2014 15లో తెలంగాణలో తలసరి విద్యుత్ వినియోగం 1,356 యూనిట్లు ఉండగా, 202122 నాటికి 2,126 యూనిట్లకు పెరిగిందని, ఇదే సమయంలో జాతీయ సగటు 1,255 యూనిట్లు మాత్రమే ఉన్నదని వివరించారు. జాతీయ తలసరి వినియోగం కంటే తెలంగాణలో తలసరి విద్యుత్ వినియోగం 69 శాతం ఎక్కువ అని అన్నారు.

**75 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి**

రాష్ట్రంలో దాదాపు 75 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి ఏర్పడిందని, రెండు, మూడేళ్లలో మరో 50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని కెసిఆర్ అన్నారు. భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణంతో సుజల, సుఫల, సస్యశ్యామల రాష్ట్రంగా తెలంగాణ విరాజిల్లుతోందన్నారు. రాష్ట్రంలో 1 కోటి 25లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్న స్వప్నం త్వరలోనే సాకారం కానుందన్నారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు 80 శాతానికి పైగా పూర్తయిందని, ఈ ప్రాజెక్టుతో ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలలో ప్రతి ఎకరానికీ సాగునీరు అందుతుందన్నారు. సీతారామ ప్రాజెక్టు పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల పంట పొలాలకు సాగునీరు అందించబోతున్నామని కెసిఆర్ తెలిపారు.

**త్వరలోనే 'సుంకిశాల ఇన్‌టేక్ వెల్' పనులు**

హైదరాబాద్ మహానగర ప్రజల అవసరాలను తీర్చేందుకు హెచ్‌ఎండిఎ పరిధిలో మురుగునీటి నిర్వహణకు సీవరేజ్ మాస్టర్ ప్లాన్‌ను అమలు చేస్తున్నామని, తాగునీటి సరఫరాకు రూ 2,214 కోట్లతో చేపట్టిన సుంకిశాల ఇన్ వెల్ పనులు త్వరలో పూర్తి కానున్నాయని సిఎం అన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న విమాన ప్రయాణీకుల రవాణా సౌకర్యం హైదరాబాద్ నలుమూలల నుంచి విమానాశ్రయానికి మెట్రోరైలు విస్తరణకు రూపకల్పన చేసుకున్నామని, ఇందుకు రూ.6,250 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టును రాష్ట్రప్రభుత్వం తన సొంత నిధులతోనే వచ్చే మూడేళ్ళలో పూర్తి చేయాలని సంకల్పించిందన్నారు.

# తెలంగాణకు రాష్ట్రపతి, ప్రధాని శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ:** తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రాష్ట్రప్రతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఆవిష్కరణకు తెలంగాణ కేంద్రంగా ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాష్ట్రంలో ఎందరో ప్రతిభావంతులు ఉన్నారన్నారు.

తెలంగాణ అభివృద్ధి ఇలాగే కొనసాగాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల నైపుణ్యాలు, సంస్కృతీ వైభవం ఎంతో గుర్తింపు పొందాయని ప్రధాని మోడీ అన్నారు. తెలంగాణ శ్రేయస్సు, సౌభాగ్యం కోసం ప్రార్థిస్తున్నానని తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జూన్ 2 నుంచి 22 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి గోల్కొండ కోటలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు,అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.

# తెలంగాణ ప్రజలకు బాబు శుభాకాంక్షలు

**అమరావతి:** తెలంగాణ ప్రజలకు టిడిపి అధినేత చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారు, తెలుగు జాతి ఎక్కడున్నా.. అగ్రస్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. తెలుగుజాతి కోసం టిడిపి నిరంతరం శ్రమించిందని గుర్తుచేశారు. తెలుగుజాతి కోసం పొట్టి శ్రీరాములు పోరాడారని కొనియాడారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి ఎన్టీఆర్ చాటారని తెలిపారు. దేశానికి దశ , దిశ చాటిన నాయకుడు పివి నరసింహారావు అని చంద్రబాబు పేర్కొన్నారు. 1991లో దేశ ఆర్థిక సంస్కరణలకు పీవీ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇప్పుడు తెలుగు జాతి పునర్‌నిర్మాణానికి కృషి చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

# తెలుగువారి కీర్తి అజరామరం : పవన్ కల్యాణ్

**అమరావతి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ వాసులందరికీ జనసేన అధినేత పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ కీర్తి అజరామరం అని కొనియాడారు. ఈరోజు నుంచి 22వ వరకు సాగే ఈ దశాబ్ది ఉత్సవాలు చరిత్రాత్మకమైనవన్నారు. ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని, అటువంటి త్యాగధనులందరికీ నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. పేదరికంలేని తెలంగాణ ఆవిష్కృతం కావాలని, రైతులు, కర్షకులు, కార్మికులతో పాటు ఈ నేలపై జీవిస్తున్న ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం సాగించాలని ఆకాంక్షించారు.








## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా
# తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలు

### జిల్లా కేంద్రాల వేడుకల్లో పాల్గొన్న మంత్రులు
### ఉత్సాహంగా పాల్గొన్న టిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు

**ప్రజాపక్షం న్యూస్ నెట్‌వర్క్ :** తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ గ్రామానా జరుగుతున్న ఈ వేడుకల్లో జనం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కలెక్టరేట్లతో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర మంత్రులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరవీరులను గుర్తుచేసుకున్నారు. శాసనసభ ఆవరణలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి వద్ద చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, సిరిసిల్ల కలెక్టరేట్‌లో మంత్రి కె.తారకరామారావు, సిద్దిపేట కలెక్టరేట్‌లో మంత్రి టి.హరీశ్‌రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కాగా సూర్యాపేటలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, కరీంనగర్‌లో జరిగిన వేడుకల్లో మంత్రి గంగుల కమలాకర్, ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్, నిజామాబాద్‌లో మంత్రి ప్రశాంత్‌రెడ్డి, జనగామలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వనపర్తిలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సంగారెడ్డిలో హోంమంత్రి మహ్మద్ మహమూద్ అలీ, నిర్మల్‌లో మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి, మహబూబాబాద్‌లో మంత్రి సత్యవతి రాథోడ్, మేడ్చల్‌లో సిహెచ్.మల్లారెడ్డి, మహబూబ్‌నగర్‌లో వి.శ్రీనివాస్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌లో మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, మెదక్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. నియోజకవర్గాల్లో ఎంఎల్‌ఎలు, గ్రామ స్థాయిలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు స్థానికులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ ప్రత్యేక ఉద్యమం నాటి సంగతులను గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణలో వచ్చిన మార్పులు, ఇక ముందు రావాల్సిన మార్పులపై నేతలు మాట్లాడారు.










## రాజ్‌భవన్‌లో ఘనంగా ఆవిర్భావ వేడుకలు
### అమరవీరులను స్మరించుకున్న గవర్నర్ తమిళిసై

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ ఆవిర్భావ వేడులను రాజ్‌భవన్‌లో ఘనంగగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులను స్మరిస్తూ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. వేడుకల్లో భాగంగా గవర్నర్ రాజ్‌భవన్‌లో కేక్ కట్ చేశారు. అక్కడ నృత్యకారులతో కలిసి గవర్నర్ ఉత్సాహంగా డ్యాన్స్ చేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. గవర్నర్ తొలిసారి తన ప్రసంగాన్ని మొత్తం తెలుగులో మాట్లాడారు. అనేక పోరాటాల వల్ల సాధించుకున్న తెలంగాణకు గవర్నర్‌గా రావడం తన అదృష్టమన్నారు. ఆధునిక ప్రపంచంలో తెలంగాణ ఉద్యమానికి ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. తెలంగాణ అమరవీరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో మూడు వందల మంది అమరులయ్యారన్నారు. దశాబ్ద కాలంలో తెలంగాణ ఎన్నో ప్రత్యేకతలు చవి చూసిందని చెప్పారు. తెలంగాణ అంటే స్లోగన్ కాదని.. అది ఆత్మగౌరవ నినాదమన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గవర్నర్ తమిళి సై ఆకాంక్షించారు.నీళ్లు, నిధులు,నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందని, కానీ ఇప్పటికి ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని గవర్నర్ తమిళిసై అన్నారు.

## అన్ని రంగాలలో తెలంగాణ ప్రగతి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లాలో అటహాసంగా ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమైనాయి. ఈ ఉత్సవాలను రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను సంగారెడ్డి జిల్లాలో నగరా మోగించి రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పతాకావిష్కరణ అనంతరం మాట్లాడుతూ జిల్లా అన్ని రంగాలలో ప్రగతి దిశగా పయనిస్తుందన్నారు. ఈ దశాబ్ది ఉత్సవాలకు కలెక్టరేట్ శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలకుహోం శాఖ మంత్రి మహమ్మద్ ముహమూద్ అలీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. తెలంగాణ తల్లి విగ్రమానికి పూల మాలంకరణ చేసి పిమ్మట అమర వీరుల స్థూపం వద్ద మంత్రి నివాళులర్పించారు. జాతీయ పతాకానికి ఆవిష్కరించారు. ఎంపి బీబీ పాటిల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి ,శాసన సభ్యు లు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి మాణిక్ రావు, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ జిల్లా ఎస్పీ రమణ కుమార్ పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిజెపి మద్దతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. ఇది ఏ ఒక్కరి వల్లా ఏర్పడలేదన్నారు. పార్లమెంటులో బిజెపి సంపూర్ణ మద్దతు పలకడంతోనే సాధ్యమయ్యిందని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా బిజెపి కార్యాలయంలో బండి సంజయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటులో బిజెపి ప్రధాన పాత్ర పోషించిందన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో మూర్ఖత్వపు పాలన కొనసాగుతోందన్నారు. నలుగురి కోసం మాత్రమే రాష్ట్రం ఏర్పడినటు కనిపిస్తున్నదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర సాధన ఆకాంక్షలు నెరవేరలేదని విమర్శించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే, ఉచిత విద్య, వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. నీడలేని పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలు చేపడతామని స్పష్టం చేశారు. పంట నష్టపరిహారం 10 వేల ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే ఫసల్ బీమాను రాష్ట్రంలో అమలు చేస్తామన్నారు. అమరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని అన్నారు. రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ నెంబర్ వన్ గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.

# ప్రగతిశీల తెలంగాణ ఆవిర్భావం

### కెసిఆర్ సారథ్యంలో అన్ని రంగాల్లో పురోగతి
### సిరిసిల్ల కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్



**ప్రజాపక్షం న్యూస్‌నెట్‌వర్క్ :** కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తొమ్మిదేళ్ల స్వల్ప కాలంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుద్దిద్దుకుందని మంత్రి కెటిఆర్ అన్నారు. సంక్షేమంలోనూ, అభివృద్ధిలోనూ యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఓ రకంగా చెప్పాలంటే అన్న రంగాల్లో అద్భుతంగా ప్రగతిలో దూసుకు పోతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్లా జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి కెటిఆర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందనే స్థాయికి చేరుకుంది. ఇది ముమ్మాటికి ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని అన్నారు. కెసిఆర్ మానవీయ దృక్పథం, నిర్మాణాత్మక ఆలోచన, దార్శనీక ప్రణాళిక రచన, పారదర్శకమైన పరిపాలన.. వీటన్నింటి కలయిక అయిన తెలంగాణ మాడల్ నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన్ననలు అందుకుంటుందని అన్నారు. ఆర్థిక మాంద్యం, కరోనా సంక్షోభం ఎదురైనప్పటికీ అన్నింటిని తట్టుకుని తెలంగాణ ఒక బలీయమైన ఆర్థిక శక్తిగా నిలబడగలగిందన్నారు. సంక్షోభ సమయంలోనూ సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను భారీ ఎత్తున నిరాటంకంగా అమలు చేయడం తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యమిస్తూ సమగ్ర అభివృద్ధిని సాధిస్తూ ముందుకుసాగుతున్నామని అన్నారు. అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధిస్తున్న దని మంత్రి కెటిఆర్ అన్నారు. ప్రాథమిక రంగమైన వ్యవసాయం అభివృద్ధియే ఇతర రంగాల అభివృద్ధికి ఆధారభూతంగా నిలుస్తుందన్నారు. సుసంపన్నమైన వ్యవసాయానికి తెలంగాణ నేడు దేశానికి దిశానిర్దేశర చేస్తుందని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న విధంగా రైతు సంక్షేమ విధానాలు తమ తమ రాష్ట్రాల్లో అమలు చేయాలని ఆయా రాష్ట్రాల్లో రైతాంగం తమ రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెస్తున్న పరిస్థితిని ఈ రోజు దేశంలోని అనేక రాష్ట్రాల్లో చూస్తున్నామని తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల కరెంట్, రైతు రుణ మాఫీ, చెరువుల పునరుద్ధరణ, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం, భారీ ప్రాజెక్టుల నిర్మాణం, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ, కల్తీ విత్తనాల నియంత్రణ, వ్యవసాయ విస్తరణ అధికారుల నియామకం, రైతు వేదికలు, పంట కల్లాల నిర్మాణం, రైతుబంధు సమితి.. ఇలా లెక్కకు మించిన అద్భుతమైన పథకాలు, సంస్కరణలు అమల్లోకి తీసుకొచ్చారని చెప్పారు.. దుక్కి దున్నింది మొదలు.. పండిన పంట కొనుగోలు చేసే దాకా అడుగడుగున రైతన్నకు కొండంత అండగా ప్రభుత్వాన్ని నిలిపి.. దండుగ అన్న వ్యవసాయాన్ని పండుగగా మార్చిన నాయకుడు కెసిఆరేనని గుర్తు చేశారు. సాగు జలాలు, భూగర్భ జలాలు అసాధారణంగా పెరగడం వల్ల రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2016లో ఉన్న 1,77,960 ఎకరాల నికర సాగుభూమి కాస్త 2,40,430 ఎకరాలకు పెరిగింది. రైతుబంధు పథకం ద్వారా సిరిసిల్ల జిల్లాలో పది విడతల్లో 1,33,658 మంది రైతులకు 1130 కోట్ల రూపాయలను రైతు ఖాతాల్లో నేరుగా జమచేశాం. రైతులకు సుస్థిరమైన ఆదాయం రావాలి, మెరుగ్గా బతకాలనే ఉద్దేశంతో తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నాం. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర బ్జడెట్‌లో వెయ్యి కోట్లు కేటాయించుకున్నాం.. రాజ న్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటివరకు దాదాపు వె య్యి ఎకరాల్లో 292 మంది రైతులు ఆయిల్ పామ్ సాగుచేస్తున్నారు. అని మంత్రి కెటిఆర్ అన్నారు.

## ప్రగతి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం
### రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రగతి శీల రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి సాధిస్తుందని,ప్రగతి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని,తెలంగాణ ఆచరిస్తుంది. దేశం అనుసరిస్తుందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, మత్స్య, పారిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ అన్నారు. తెలంగాణా దశాబ్ది వేడుకల సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం మెదక్ కలెక్టరేట్ వద్ద జాతీయ జెండా ను ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ రాష్ట్రం కోసం అవుసులు బాసిన అమరవీరుల కుటుంబాలను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత కేసీఆర్ సర్కారు తీసుకున్న నిర్ణయాలతో తెలంగాణా సస్యశ్యామలం అయ్యిందన్నారు. గతంలో జిల్లాలో సాగు విస్తీర్ణం 1.61 లక్షల ఎకరాలు ఉంటే, ఇపుడు 6.22 లక్షల ఎకరాలకు పెరిగిందన్నారు. రూ.119 కోట్లతో 15 చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టగా 12 పూర్తయ్యాయని తెలిపారు. రూ.50 కోట్లతో ఘనపూర్ ఆనకట్ట కాల్వల లైనింగ్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. కొండపోచమ్మ సాగర్ ద్వారా 19,452 ఎకరాలకు కాళేశ్వరం జలాలు అందించేందుకు రూ.186 కోట్లతో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. 152 ప్రైమరీ స్కూల్ లలో లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మొత్తం 4,965 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టగా, 2,245 పూర్తయ్యాయని, మిగితా 1,367 వివిధ దశల్లో ఉన్నాయన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ హేమలత, మెదక్, నర్సాపూర్ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, మదన్ రెడ్డి, కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అడిషనల్ కలెక్టర్‌లు ప్రతిమా సింగ్, రమేష్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్,మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడేందుకు
# న్యాయవాదులు ఐక్యంగా పాటుపడాలి

### తిరువనంతపురంలో ఐఎఎల్ 11వ జాతీయ మహాసభను ప్రారంభిస్తూ కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఉద్ఘాటన



**జస్టిస్ కృష్ణ అయ్యర్ నగర్ / తిరువనంతపురం :** న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పని చేయకుండా చూస్తున్నారని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడేందుకు న్యాయవాదులు ఐక్యంగా కృషి చేయాలని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ కోరారు. సమాజ సంక్షేమంతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు, ప్రజల ప్రయోజనాలు,దేశ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో మూడు రోజుల పాటు జరిగే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) 11వ జాతీయ మహాసభ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. వాలుక్కాడ్‌లోని మౌంట్ కార్మెల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న ఐఎఎల్ మహాసభ ప్రాంగణానికి ప్రముఖ న్యాయకోవిదుడు జస్టిస్ కృష్ణఅయ్యర్ నగర్‌గా నామకరణం చేశారు. వివిధ రాష్ట్రాల నుండి సుమారు 900 మంది న్యాయవాదులు ప్రతినిధులుగా హాజరయ్యారు. మహాసభను కేరళ వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ లాంఛనంగా ప్రారంభించారు. ఐఎఎల్ అధ్యక్షులు ఆర్.ఎస్.చీమా అధ్యక్షతన జరిగిన ప్రారంభసభలో అలహాబాద్ హైకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గోవింద్ మాథుర్, రాజ్యసభ సభ్యులు బినొయ్ విశ్వం, ఐఎఎల్ ప్రధాన కార్యదర్శులు బొమ్మగాని ప్రభాకర్, వై.ఎస్.లోహిత్, అజయ్‌కుమార్, మురళీధర, కార్యదర్శి అశ్వినిభక్ష్, ఉపాధ్యక్షులు పి.ఎ.అజీజ్, కోశాధికారి రీతూ పురి, సహాయ కోశాధికారి తరన్నుమ్ పురి, మంత్రి జి.ఆర్.అనిల్ తదితరులు వేదికపై ఆసీనులయ్యారు. సిఎం పినరయ్ విజయన్ ప్రసంగిస్తూ భారత రాజ్యాంగం విఫలమయ్యేందుకు ఫాసిస్టు శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న తరాల భవిష్యత్తు, అభివృద్ధి, దేశ అభ్యున్నతి గురించి న్యాయవాదులు ఆలోచించాలన్నారు. భారతదేశ రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ఎలాంటి భయం లేకుండా (విత్‌ఔట్ ఫియర్) స్వేచ్ఛగా అభిప్రాయాన్ని వెలిబుచ్చే హక్కును కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవం సందర్భంగా రాజ్యాంగంలో పొందుపరిచిన పార్లమెంటు నిర్వచనానికి వ్యతిరేకంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి నీళ్ళొదిలారని విమర్శించారు. అధిక సంఖ్యాకుల అనుకూల పద్ధతులను అనుసరిస్తూ రాజ్యాంగానికి నష్టం కలిగిస్తున్నారని అన్నారు.

**పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని న్యాయవాదులు కాపాడాలి : బినొయ్ విశ్వం**

భారత దేశ ప్రజలమైన మేము (వీ ద పీపుల్ ఆఫ్ ఇండియా) అనే వాక్యాలతో దేశ రాజ్యాంగం ప్రారంభమైందని, అంటే ప్రజలు కేంద్రంగా రాజ్యాంగం ఉన్నదని బినొయ్ విశ్వం తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమానత్వాన్ని నిలబెట్టాలనే నాటి రాజ్యాంగ లక్ష్యాలకు భిన్నంగా మనుస్మృతి నిర్దేశంలో భారతదేశాన్ని కులతత్వం, మతతత్వం, అసమానతల వైపు తీసుకెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో న్యాయవాదులు కృషి చేయాలని కోరారు.

**ప్రజాస్వామ్య పరిరక్షణకు కామన్ ప్రోగ్రామ్ : జస్టిస్ గోవింద్ మాథుర్**

జస్టిస్ గోవింద్ మాథుర్ కీలకోపన్యాసం చేస్తూ భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు న్యాయవాదులు ఉమ్మడి కార్యక్రమం(కామన్ ప్రోగ్రామ్)ను ఏర్పాటు చేసుకుని, దేశ ప్రజలను కాపాడడంలో కృషి చేయాలన్నారు. దేశంలో విభజనవాదులు విచ్ఛిన్నకర శక్తులు రూల్ ఆఫ్ లా, చట్టబద్ధ విధానాన్ని ధ్వంసం చేయడం ద్వారా రాజ్యాంగ మూల సూత్రాలకే ప్రమాదం తెచ్చిపెడుతున్నారన్నారు. మనది కేంద్రీకృత ప్రభుత్వం, యునియన్ ప్రభుత్వమని ఆనాటి రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్న విషయాన్ని ఊటంకించారు. కష్టభరితమైన కాలంలో మేధావి వర్గాన్ని, సమాజాన్ని చైతన్యపరిచే బాధ్యతను న్యాయవాదులు స్వీకరించి, కాపాడాలని కోరారు. ఆర్. ఎస్.చీమా మాట్లాడుతూ దేశ రాజ్యాంగం పీఠిక రాజకీయ పార్టీలకు సంబంధించినది కాదని, ఇది ప్రజలకు సంబంధించినదని రాజ్యాంగ సభ స్పష్టం చేసిందన్నారు. లౌకికవాదం, సమాఖ్యవాదాలను వ్యతిరేకిస్తున్న శక్తులు విజృంభించి పీఠికలో ఉన్న మౌలిక సూత్రాలకు ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ అనే ఇతివృత్తంతో మహాసభను ప్రజలలోకి తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు.

**తెలంగాణ నుండి 60 మంది ప్రతినిధులు**

ఐఎఎల్ జాతీయ మహాసభలకు తెలంగాణ నుండి 60 మంది ప్రతినిధులు హాజరయ్యారు.శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభమైన ప్రతినిధుల సభలో కార్యదర్శి వర్గం తరపున మురళీధర్ నివేదికను ప్రవేశపెట్టారు. దానిపై జరిగిన చర్చలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు కె.ఎస్.సురేశ్ (ఎపి), దుస్సా జనార్ధన్ (తెలంగాణ) , బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు దేశ్‌రాజ్ శర్మ (హిమాచల్ ప్రదేశ్ ),కునాలన్ (రాజస్థాన్), నాగభూషన్‌రావు(కర్నాటక), స్వామినాథన్ (గుజరాత్) , రషీద్ (ఝార్ఖండ్) , సుమన్ (ఉత్తర్ ప్రదేశ్), తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కేరళ న్యాయమంత్రి పి.రాజీవ్ సందేశమిచ్చారు.

ప్రజాపక్షం
శనివారం, జూన్ 03

## ఆధిపత్యమే జి–7, నాటో లక్ష్యం

అంతర్జాతీయ పరిస్థితులను చక్కదిద్దే దిశగా అడుగులువేసే అవకాశం ఉన్న జి–7, నాటో కూటముల రెండు సమావేశాలు ఈ వారంలో జరిగాయి. కానీ ఆధిపత్యం, స్వార్థం, ద్వేషం, పెత్తనం చెలాయించే భావజాలం మాత్రమే తొణికిసలాడిందితప్ప భూగోళంపై అభద్రతాభావంతో బిక్కుబిక్కుమంటూ ఎదురుచూస్తున్న మానవాళికి ఈ రెండు సమావేశాలవల్లా ఎలాంటి ప్రయోజన సంకేతాలు అందలేదు. సామూహిక మానవ విధ్వంసానికి గురైన జపాన్ నగరం హిరోషిమాలో మే 19–21 తేదీల్లో మూడురోజులు జరిగిన జి–7 దేశాల సదస్సు తనకు అనువైన పాతకాలపు నీతులను వల్లెవేసింది. ఏదో ఉద్ధరించి తవ్వి తలకెత్తుతుందని ఆశగా ఎదురుచూసిన ప్రపంచానికి ఈ సదస్సు నిరాశే మిగిల్చింది. ఇక నార్వే రాజధాని ఓస్లోలో మే 31, జూన్ 1 తేదీలలో జరిగిన నాటో (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) విదేశాంగమంత్రుల సమావేశం కూడా స్వీడన్, ఉక్రేన్ దేశాల సభ్యత్వ విషయాలను చర్చించి రష్యాను ఎలా ప్రతిఘటించాలనే వ్యూహాలు పన్నిందితప్ప చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సమస్య పరిష్కారానికి ఎలాంటి దారులూ వెతకలేదు.

అనేక రకాల సరికొత్త సంక్షోభాలు రోజు రోజుకూ ప్రపంచాన్ని చుట్టుముడుతున్న తరుణంలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, కెనడా, ఇటలీ సహా యూరోపియన్ యూనియన్‌లతో కూడిన జి–7 సదస్సు ఏదో ఒక కొత్త మార్గాన్ని చూపిస్తుందని ఆశావాదులు ఆశించారు. జపాన్ ఆహ్వానంతో జి–20 వేదికకు అధ్యక్ష బాధ్యతలు వహిస్తున్న భారత్ కూడా ఈ సదస్సుకు హాజరైంది. ఇటు చైనా, రష్యా సహా తటస్థ దేశాలు, పేద దేశాలు ఎదురు చూసిన విధంగా ఈ సదస్సు డిక్లరేషన్ వెలువడలేదు.

ప్రపంచదేశాలను అదలాయించి అదుపులో నడిపించవలసిన ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలి..కీలక అంతర్జాతీయ వేదికలు రెండూ స్వతంత్రతను, విశ్వసనీయతను కోల్పోయి నామమాత్రపు అస్తిత్వం కొనసాగిస్తున్న దశలో అందుకు కారణమైన జి–7 ప్రపంచదేశాలు ఎదుర్కొంటున్న కష్టాలు, కడగండ్ల పట్ల కంటి తుడుపు చర్యగా కూడా తాజా సదస్సులో కనీస బాధ్యత ప్రదర్శించలేదు. ఉక్రేన్‌లో 16 నెలలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని విరమింపజేయడం, ప్రాంతాలవారీగా పెరుగుతున్న అణ్వస్త్ర ఉద్రిక్తతలు, అంతరిక్షాన్ని దుర్వినియోగానికి జరుగుతున్న పోటీ, ఆర్థికసంక్షోభాల నివారణతోపాటు శాంతిసాధనకు భరోసా ఇచ్చే అనువైన అంశాలేవీ జి–7 డిక్లరేషన్‌లో లేవు. ప్రపంచానికి అవసరమైన ఇంధనం,అంతర్జాతీయ ఆర్థిక వాణిజ్య కార్యకలాపాలు, ప్రపంచశాంతి–సుస్థిరత వంటి అంశాలపై చర్చించేందుకు కాకతాళీయంగా ఆవిర్భవించిన ఈ కూటమి ఆరేళ్ళ క్రితంనాటి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఉద్ఘాటించిన శాంతి, అణ్వస్త్ర రహిత ప్రపంచం అనే మంత్రాలనే మరోసారి పరోక్షంగా జపించింది. సురక్షిత ప్రపంచ సాధనకు కట్టుబద్ధామని నోటిమాటగా చెప్పడంతప్ప సమకాలీన సమస్యలను విపులంగా చర్చించి ఆచరణాత్మక చర్యలకు అడుగులు వేయలేదు. అణ్వస్త్ర పోటీ నివారణకు సుస్థిర, సమైక్య చర్యలు చేపట్టడానికి, మానవాళి మౌలిక మనుగడకే ముప్పుగా మారిన వాతావరణ మార్పుల నేపథ్యంలో ఐక్యతారాగం వినిపించడానికి, పేద దేశాలకు భరోసా ఇచ్చి చేయూత ఇవ్వడానికి అవసరమైన పిలుపును, ప్రణాళికను జి–7 చెప్పలేకపోయింది. అణ్వాయుధాల నిర్మూలన ఒప్పందం (ఎన్‌పిటి) అమలుకు ఇదే సరైన తరుణమని, అందరం కలిసి చర్చల ద్వారా లక్ష్యం సాధిద్దామని జి–7 ప్రతిన పూనలేదు. ప్రాణం పోతున్న మనిషికి తిరిగి జీవం వచ్చిన విధంగా ఉక్రేన్ యుద్ధం నేపథ్యంలో జి–7, నాటో కూటమి రెండూ తన పెత్తనం చెలాయించేందుకు, సాయుధ సంఘర్షణలను రెచ్చగొట్టి, మానవాళిని బలిపెట్టి వేలకోట్ల రూపాయల ఆయుధ వ్యాపారం చేసుకోవడానికి సమాయత్తమయ్యాయి. ఉక్రేన్‌కు అత్యాధునిక ఆయుధాలు సరఫరా, ఆ దేశ సైన్యానికి సాయుధ, యుద్ధ సాంకేతిక శిక్షణ ఇవ్వడం, ఉత్తర కొరియా కవ్వింపు చర్యల పాపాన్ని చైనా–రష్యాలకు అంటగట్టి ఆ రెండు దేశాలనే లక్ష్యంగా చేసుకుని ప్రాంతీయ సుస్థిరతకు చిచ్చుపెట్టడమే జి–7, నాటో ప్రస్తుత లక్ష్యంగా మారాయితప్ప, ఆర్థిక అనిశ్చితి, ఆకలి సంక్షోభాలను ఎదుర్కొంటున్న మానవజాతి సమస్యల పరిష్కారంకోసం పెద్దరికం చెలాయించే ఆలోచనలు ఈ కూటములకు మొదటినుండీ కొరవడ్డాయి. ఒకప్పుడు నెహ్రూ, టిటో, నాసర్, సుకర్ణో వంటివారు అలీన కూటమిద్వారా పేద దేశాల వాణిని ప్రపంచానికి ఎలుగెత్తి చాటారు. ఇప్పుడు భారత్‌కు జి–20 అధ్యక్ష బాధ్యత లు ఉన్నప్పటికీ కేంద్రంలో ప్రభుత్వానికి దేశీయంగా ఎన్నికల లబ్ధిపొందే ఆలోచనలేతప్ప ప్రత్యామ్నాయ సాధనలో అంతర్జాతీయ కార్యాచరణకు తెగింపు లేదు. చైనా, రష్యాలపై వాణిజ్య ఆధిపత్యం, భౌగోళిక పెత్తనం కోసం ఉద్రిక్తతలు రెచ్చగొట్టి అవసరమైతే తమ ఉనికికి దూరంగా ప్రాంతాలవారీగా పరిమిత అణుయుద్ధాలకు బరిదెగించడం తప్ప ప్రపంచాన్ని ఉద్ధరించబోమని ఈ సమావేశాల ద్వారా మరోసారి అమెరికా, నాటో సమావేశాలు కుండ బద్దలుకొట్టి మరీ చెప్పాయి.

# భూగర్భంలో దాగిన రహస్యాలు ఏమిటో!

సైన్స్

అంతరిక్షాన్ని శోధించి, కొత్తకొత్త సౌర మండలాలు.. వాటి నిర్మాణ క్రమం.. అవి ఎప్పుడు, ఎలా ఏర్పడ్డాయి వంటి అనేకానేక అంశాలను పరిశోధిస్తున్న శాస్త్రవేత్తలు భూగోళాన్నీ నిశితంగా పరిశీలిస్తున్నారు. భూగర్భంలో దాగిన రహస్యా లను కనుగొనే ప్రయత్నం చేస్తున్నరు. చైనా శాస్త్ర వేత్తలు భూపొరల లోతుల్లో 33,000 అడుగుల లోతైన భారీ రంధ్రం తవ్వడం మొదలుపెట్టడంతో, మరోసారి భూమిలోపల ఏముందనే ప్రశ్న తెరపైకి వచ్చింది. చైనాలోని జిన్జియాంగ్ ప్రాంతంలో భూమి పొరల్లోకి 10,000మీటర్లు (32,808 అడుగులు) రంధ్రం చేయనున్నారు. భూగర్భ అన్వేషణలో భాగంగా చైనా శాస్త్రవేత్తలు ఈ ప్రక్రియను ప్రారంభించారు. గతంలో జరిగిన ప్రయోగాలను ప్రస్తావించుకుంటే, ముందుగా రష్యా సాధించిన రికార్డును గుర్తుచేసుకోవాలి. రష్యాలోని కోలా ద్వీపకల్పం లో ఉన్న కోలా సూపర్‌డీప్ బోర్‌హోల్ 12,262 మీటర్లు (40,230 అడుగులు) వరకూ చేరింది. ఇది భూమి యొక్క ఘన ఉపరితలంపై అత్యంత లోతైన చొచ్చుకు పోయిన రంధ్రం. 9.1 కిలోమీటర్ల (5.7 మైళ్ళు)వద్ద జర్మన్ కాంటినెంటల్ డీప్ డ్రిల్లింగ్ ప్రోగ్రామ్ భూమి క్రస్ట్ చాలావరకు పోరస్‌గా ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. భూమి కేంద్రం మన పాదాల క్రింద 6,400 కిలోమీటర్లు (4,000 మైళ్ళు)ఉంది. అయితే ఉష్ణోగ్రత( లేదా ఇతర భౌతిక పరిమాణాలు) ప్రత్యక్ష కొలతలు చేయడానికి డ్రిల్ చేయడం ఇప్పటివరకు సాధ్యమైన లోతైనది కేవలం 10కిలోమీటర్లు (ఆరు మైళ్ళు) మాత్రమే. రష్యా శాస్త్రవేత్తలు అత్యంత లోతైన రంధ్రాన్ని చేయ గలిగారు. ఆ ప్రక్రియలో ఎదురైన అనుభవాలు, బయటపడిన వివరాలను సమీక్షిస్తూ, ప్రయోగాలు కొనసాగిస్తున్నారు. ఇప్పుడు చైనా దాదాపు అలాం టి ప్రయత్నాన్నే మొదలు పెట్టింది. అత్యంత లోతైన బోర్‌హోల్ కోసం డ్రిల్లింగ్ మే 30వ తేదీన, దేశంలోని చమురు సంపన్న జిన్జియాంగ్ ప్రాంతంలో ప్రారంభ మైంది. ప్రస్తుతం మొదలైన తవ్వకాలు రాతి పొరల ను భూమి అడుగున ఉన్న 10 రాతి పొరల నుంచి చొచ్చుకుపోయి.. భూపటలంలోని క్రెటేషియస్ వ్యవస్థను చేరుకోనుంది. ఇది దాదాపు 145 మిలియన్ సంవత్సరాల నాటి శిలలను కలిగి ఉంటుందని అంచనా. నిజానిజాలు తెలియాలంటే, భూమి లోతులను అన్వేషించాలి. డ్రిల్లింగ్ ద్వారా వెలువడే వాయువులు, ఖనిజాలు, ఇతరత్రా పదార్థాలను పరిశోధించాలి. అయితే, ఈ డ్రిల్లింగ్ ప్రక్రియ అనుకున్నంత సులభం కాదు. ఖనిజం, శక్తి వనరుల ను గుర్తించడంతోపాటు, భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు వంటి పర్యావరణ విపత్తుల ప్రమాదా లను అంచనా వేయడంలో సహాయపడే ఈ డ్రిల్లింగ్ ను ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.భూమి లోపలి పొరలను 'క్రస్ట్'గా పేర్కొంటారు.

భూమి ఉపరితలాన్ని కొలమానంగా తీసుకుంటే, మహా సముద్రాలు అత్యంత లోతైనవి. వీటిక్రింద క్రస్ట్ మందంలో కొద్దిగా మారుతుంది, సాధారణంగా 5 కి.మీ వరకు మాత్రమే విస్తరించి ఉంటుంది. ఖండాల క్రింద ఉన్న క్రస్ట్ మందంలో చాలా తేడాలు ఉంటాయి. కానీ సగటున 30 కిలోమీటర్లుగా చెప్పుకోవచ్చు. ఆలప్స్ లేదా సియెర్రా నెవాడా వంటి పెద్ద పర్వత శ్రేణుల క్రింద క్రస్ట్ పునాది 100 కి.మీ లోతుగా ఉంటుందని అంచనా. భూమి పుట్టి సుమారు 4500000000 సంవత్సరాలు అవుతున్నది. ఆవిర్భావం నుంచి కూడా భూగర్భంలోనుండి నిరంతరం వేడి బయటకి వస్తూనే ఉంది. అగ్ని పర్వతాలు బద్దలైనప్పుడు భూగర్భం నుండి వేడి ఊటలు బయటకి ఉబికి రావడమే లోపల వేడి ఉందనడానికి నిదర్శనం. ఇలా లోపలి నుంచి నిరంతరం వేడి బయటకి వచ్చేస్తూ ఉంటే, భూమి కొంత కాకపోయినా కొంతైనా చల్లారాలి కదా? అనే అనుమానం రావడం సహజం. భూమి నుండి సతతం వేడి బయటకి ప్రసారమవుతూనే ఉంటుం దనే సత్యం విజ్ఞాన శాస్త్రాన్ని అధ్యయనం చేస్తున్న ప్రతి ఒక్కరికీ తెలిసిందే. మరి లోపల ఉన్న ఉష్ణం మిలియన్ల సంవత్సరాల పాటు బయటకు వస్తుంటే, భూమిలోపల ఎందుకు చల్లబడలేదు? ఎందుకు ఖాళీ ఏర్పడలేదు? నాలుగు వందల ఏభై కోట్ల సంవత్సరాల నుండి ఇలా చల్లారుతున్న భూమి ఈ పాటికి పూర్తిగా చల్లారిపోయి ఉండాలి కదా? ఇంకా లోపల ఎందుకు ఉడికిపోతున్నది? ఈ ప్రశ్న లు సామాన్యంగా కనిపించినా, సమాధానాల అన్వేషణ ఇంకా పూర్తి కానేలేదు. శాస్త్రవేత్తలు ఇంకా ఎలాంటి అవగాహనకు రాలేదు. అయితే, కొన్ని ప్రాథమిక అంశాలపై చూచాయిగా ఒక అభిప్రాయం ఏర్పడింది. ముందుగా, అగ్ని పర్వతా లు మనం అనుకున్నంత భారీగా పేలడం లేదు. ఒకవేళ పేలినా, అగ్ని పర్వతాలవల్ల భూమి చల్లారే అవకాశం చాలాచాలా తక్కువ. ఇక, రోదసిలోకి ప్రసారితమయే వేడి కన్న భూగర్భంలో రేడియో ధార్మిక మూలకాల విచ్ఛిత్తి వల్ల పుట్టే వేడి చాల ఎక్కువ. అందుకే, భూమి లోపల పొరలు చల్లారడం లేదు. మనకు భూగర్భంలో ఉన్న 1760 సెల్సియస్ డిగ్రీల వేడి యొక్క ధాటి ఏమాత్రం తెలియడం లేదంటే దానికి కారణం భూమి పైపొరే కారణం. ఇది ఎంతో సమర్ధవంతంగా లోపల వేడిని బయటకి రాకుండా ఆపుతోంది. నాలుగున్నర బిలియన్ సంవత్సరాల్లో భూమి లోపలి భాగం చాలా కొద్ది పరిమాణంలోనే చల్లబడింది. అందుకు భిన్నంగా భూమి పూర్తిగా చల్లారిపోయి ఉంటే... భూకంపాలు రావు.. అగ్ని పర్వతాలు పేలవు... సముద్ర గర్భంలో భూమి ఉపరితలం మీద ఉన్న ఫలకాలు విస్తరణ చెందవు... భూఫలకాల పయనాలు ఆగిపోతాయి... ఫలితంగా సరికొత్త పర్వతాలు పుట్టవు... ఉన్న పర్వతాలు ఎదగవు.. అంటే భూమిలో చైతన్యం పూర్తిగా స్తంభించిపోతుంది. ఒకవేళ అదే జరిగితే, భూమిపైన ఉన్న జీవజాలానికి ఏదైనా ప్రమాదం ఉంటుందా? అనే ప్రశ్న ఉదయించవచ్చు. భూమిలో చైతన్యం చచ్చిపోతే, పర్వతాలన్ని గాలి పోటుకీ.. వర్షపు ధాటికీ అరిగిపోతాయి. ఎత్తు పల్లాలన్నీ చదునుగా అయిపోతాయి. అప్పుడు సముద్రం నెమ్మదిగా భూభాగాన్ని కప్పేస్తుంది. ఆ పరిస్థితినే ప్రళయం అనవచ్చేమో!

భూమిపైకి సైంటిఫిక్ డ్రిల్లింగ్ అనేది భూమి యొక్క అవక్షేపాలు, క్రస్, ఎగువ మాంటిల్‌ను పరిశోధించడానికి శాస్త్రవేత్తలకు ఉపయోగపడే ఒక మార్గం. రాక్ శాంపిల్స్‌తో పాటు, డ్రిల్లింగ్ సాంకేతికత అనుసంధాన ద్రవాలు, భూగర్భ జీవగోళం యొక్క నమూనాలను వెలికితీయగలదు. ఎక్కువగా సూక్ష్మ జీవుల జీవితం, డ్రిల్ చేసిన నమూనాలలో భద్రంచేసి ఉంటుంది. ఇలాంటి ఎన్నో అంశాలపై పరిశోధనలకు భూమి లోపలికి డ్రిల్లింగ్ చేయాల్సిన అవసరం ఉంది. అయితే భూ విజ్ఞాన శాస్త్రవేత్తలు భూమి గరిమనాభి వరకూ డ్రిల్ చేయగలరా? అనే ప్రశ్న ఉదయిస్తుంది. దీనికి 'లేదు' అని సమాధానం చెప్పక తప్పదు. భూమి కేంద్రం దాదాపు 3,959 మైళ్లు(6,371కిమీ) దిగువన ఉంది. 7.6 మైళ్లు (12.26కిమీ) లోతులో ఉన్న కోలా సూపర్‌డీప్ బోర్‌హోల్ ఇప్పటివరకు వేసిన లోతైన రంధ్రం. దీనిని బట్టి, భూ కేంద్రానికి వెళ్లడం ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానానికి అందని విషయం. మనం ఇంకా పదు ల సంఖ్య మొదట్లోనే ఉన్నాం... వేలకు చేరుకోవడం ఊహకు అందని విషయం. ఇంతకీ డ్రిల్లింగ్ అంటే ఏమిటి? భూమి గుండా చొచ్చుకుపోయే ప్రక్రియను డ్రిల్లింగ్ అంటారు. బోరుబావులు వేసే ప్రక్రియ మనకు సుపరితమే. దానే కొన్ని వేల రెట్ల శక్తి వంతమైన యంత్రాలతో తవ్వడాన్నే డ్రిల్లింగ్ అంటారు. భూగర్భ శాస్త్రాన్ని నిర్ధారించడానికి, రసాయన విశ్లేషణ కోసం నమూనాలను అందించడానికి వీలు గా ఉపరితలం క్రింద ఉన్న వివిధ లోతుల నుండి రాళ్లను డ్రిల్లింగ్ ద్వారా వెలికితీయవచ్చు. మరి భూమి లోతుల్లోకి డ్రిల్లింగ్ చేసి, పరిశోధనలను ముమ్మరం చేయవచ్చుకదా? అనే ప్రశ్న తలెత్తడం సహజం. కానీ, అది అనుకున్నంత సులభం కాదు. భూమిలోకి లోతుల్లోకి వెళ్లే కొద్దీ ఉష్ణోగ్రత, పీడనం పెరుగుతాయి. క్రస్ట్‌లో ఉష్ణోగ్రతలు కిలోమీటరుకు 15డిగ్రీల సెల్సియస్ చొప్పున పెరుగుతాయి, విపరీతమైన ఒత్తిడి ఉంటాయి. భూమి ప్రధాన భాగంలోని పీడనం మన లోతైన సముద్రం దిగువన ఉన్న పీడనం కంటే కనీసం 3,000 రెట్లు ఎక్కువ. ఉష్ణోగ్రత 5,000డిగ్రీల సెల్సియస్ కంటే అధికం. అంటే భూమి లోపలికి డ్రిల్లింగ్ చేస్తూ కొంత లోతు కు వెళ్లిన తర్వాత, కేంద్రానికి కొన్ని వేల మైళ్ల దూరంలోనే భస్మమైపోతుంది లేదా ఆ యంత్రం లావాలో కరిగిపోతుంది. భూమి లోపలి కోర్ వేడి, చాలా దట్టంగానూ, ఎక్కువగా ఇనుముతో కూడిన బంతి మాదిరి ఉంటుంది. దీని వ్యాసార్థం దాదాపు 1,220 కిలోమీటర్లు (758 మైళ్ళు). లోపలి కోర్‌లో ఉష్ణోగ్రత దాదాపు 5,200 డిగ్రీల సెల్సియస్ (9,392 డిగ్రీల ఫారెన్‌హీట్).

పీడనం దాదాపు 3.6 మిలియన్ ఎటిఎం. ఒక ఎటిఎం అంటే 15 డిగ్రీల సెల్సియస్ లేదా 59డిగ్రీల ఫారెన్‌హీట్ ఉష్ణోగ్రత. దీనిని బట్టి పీడన శక్తిని అంచనా వేయడానికి కూడా భయపడాల్సిన పరిస్థితి. భూమిలోపల ఉష్ణోగ్రతల ను, పీడనల శక్తిని ఏ విధం గా కొలుస్తారనేది అంతు చిక్కని ప్రశ్నగా కనిపిస్తుంది. అయితే, భూకంప తరంగాలను కొలవడం ద్వారా, శాస్త్రవేత్తలు భూమి ఉపరితల పొరల కూర్పు గురించి అంచనా వేస్తారు. పొరలు మందంతో విభిన్నమైన పదార్థాలతో తయారైనందువల్ల, వివిధ పొరల మధ్య సరిహద్దుల నుండి భూకంప తరంగాలు ప్రతిధ్వనించే మార్గాలను పరిశోధకులు విశ్లేషించగలరు. ఇలాంటి ప్రయోగాల ద్వారా, రేడియోధార్మిక క్షయ శక్తి భూగోళ కోర్ నుండి బయటికి లీక్ అవుతున్నందున భూమి లోతులకు వెళ్లే కొద్దీ మరింత వేడిగా ఉంటుంది. ఈ భూ ఉష్ణ శక్తి సముద్రపు ఒడ్డున ఉన్న సముద్రపు నీటికి బదిలీ చేయబడినప్పుడు, ప్రభావం చాలా తక్కువ. అయితే, ఈ మార్పును ప్రత్యక్ష మార్గాల లెక్కించడం అసాధ్యం. ది సైన్స్ పత్రికను అనుసరించి ఉపరితలం నుండి 400 మైళ్ల కంటే ఎక్కువ దిగువన భూమి యొక్క మాంటిల్‌లో నీటి రిజర్వాయర్ దాగి ఉంది. ఆ నీరంతా, ఉపరితలంపై ఉన్న నీటి పరిమాణం కంటే మూడు రెట్లు, రాళ్లలో చిక్కుకుంది. ఒకవైపవు అంతులేని వేడి... మరోవైపు నీరు..సహజ వాయువులు.. ఖనిజాలు.. ఇలా భూమి లోపల కనిపించే విభిన్నమైన పరిస్థితులను అధ్యయనం చేయడం ఒక సవాలే. చైనా చేస్తున్న ప్రయోగాలు ఎలాంటి ఫలితాలనిస్తాయో చూడాలి.





✻ భూమి లోపలి భాగాన్ని మూడు ప్రధాన పొరలుగా విభజించవచ్చు. దట్టమైన, వేడిగల లోపలి కోర్ (పసుపు), కరిగిన బాహ్య కోర్ (నారింజ), మాంటిల్ (ఎరుపు), సన్నని క్రస్ట్ (గోధుమ). ఇది తెలిసిన విశ్వంలోని అన్ని జీవులకు మద్దతు ఇస్తుంది. భూమి పొరలు చాలా వేడిని, పీడనాన్ని కలిగివుంటాయి. భూమి అంతర్గత నిర్మాణాన్ని తెలుసుకోవడానికి శాస్త్రవేత్తలు సహజంగా పేలుళ్ల ద్వారా ఉత్పన్నమయ్యే భూకంప తరంగాలపై ఆధారపడతారు. ప్రతి సంవత్సరం వేలాది భూకంపాలు సంభవిస్తాయి. ప్రతి భూకంపం భూమి యొక్క అంతర్భాగాన్ని, నశ్వరమైన సంగ్రహావలోకనాన్ని మనకు తెలియజేస్తుంది.

✻ సూర్యుడికి సమీపంలో ఉన్న నాలుగు అగ్రహాల్లో భూమి అతి పెద్దది. మనకు సమీపంలోని శుక్రగ్రహం (వీనస్) కంటే కొంచెం పెద్దది. రాయి, వివిధ రకాల లోహాలతో భూమి తయారైంది. లోపలి పొరల్లో అత్యంత వేడిమి కారణంగా ఖనిజాలు, రాళ్లు కరిగిపోతాయి. ఒక్కోసారి అగ్నిపర్వతాలు పేలినప్పుడు బయటపడే లావా ఇలాంటి మిశ్రమమే. అయితే, భూమి లోపల అత్యంత వేడి కారణంగా, ప్రతిదీ కరిగిపోయే పరిస్థితి ఉన్నప్పటికీ, అపురూపమైన పీడనం వాటిని ఘన స్థితికి మారుస్తుంది. అందుకే, ఇనుము, నికెల్ వంటి ఖనిజాలు మనకు లభిస్తున్నాయి.

✻ భూమి యొక్క లోపలి పొర కోర్, ఇది ఒక ద్రవ బాహ్య కోర్, ఘన అంతర్గత కోర్గా విభజించబడింది. బయటి కోర్ 2,300 కిలోమీటర్లు (1,429 మైళ్లు) మందంగా ఉంటుంది, అయితే లోపలి కోర్ 1,200 కిలోమీటర్లు (746 మైళ్లు) మందంగా ఉంటుంది.



✻ భూమి లేదా ఎర్త్... మనకు తెలిసిన పేర్లు. కొన్ని సందర్భాల్లో గ్లోబ్ అని కూడా పేర్కొంటారు. కానీ, భూమికి అంతర్జాతీయంగా గుర్తింపు, ఆమోదం పొందిన శాస్త్రీయ నామం ఏమిటో తెలుసా. 'టెర్రా'.. అవును. భూమిని టెర్రా అనే పిలవాలి. ఎందుకంటే, భూమికి అధికారిక అంతర్జాతీయ పేరు లేదు. అయితే, ఆంగ్ల భాష విపరీతమైన ప్రచారంలో ఉండడం, ప్రపంచ దేశాల్లో అత్యధిక భాగాన్ని ఒకప్పుడు బ్రిటన్ పాలించడం వల్ల భూమికి 'ఎర్త్' అనే పేరు స్థిరపడింది. 'టెర్రా' అనేది ఇప్పుడు శాస్త్రవేత్తలు, మేధావులకు మాత్రమే తెలిసిన పదంగా మారింది.

## లేఖ: విశ్రాంత బొగ్గుగని ఉద్యోగుల బాధలు తీర్చాలి

గత 22 నెలలుగా ఎదురుచుస్తున్నా బొగ్గు గని కార్మికులకు మే నెల 18,19 తేదీలలో కోల్‌కత్తాలో జరిగిన కోల్ ఇండియా యాజమాన్యంతో 11వ జాతీయ బొగ్గు వేతన ఒప్పందం జరిగింది. ఇట్టి వేతన ఒప్పంద సమావేశంలో ఐదు జాతీయ సంఘాలైన ఎఐటియుసి, సిఐటియు, బిఎమ్ఎస్, ఎచ్ఎంఎస్,ఐఎన్‌టియుసి నాయకులు పాల్గొని కోల్ ఇండియా, సింగరేణి కార్మికులకు మినిమం గ్యారంటీ బెనిఫిట్ బేసిక్ పై 19%, అలవెన్సులపై 25% పెరుగుదలకై ఒప్పందం చేసుకోవడం జరిగింది. భారత దేశంలో ఏ ప్రభుత్వరంగ సంస్థలో జరగని ఒప్పందం కేవలం బొగ్గురంగ సంస్థలో జరిగిందని ప్రతి గనిపై గజ్జెకట్టుకొని ప్రతి జాతీయ కార్మిక సంఘ నాయకులు చెబుతున్నారు. ఈ వేతన ఒప్పందం వలన చిన్న స్థాయి కార్మికునికి 6,000 రూపాయలు, సీనియర్ కార్మికునికి 20,000 రూపాయల వేతనం పెరుగుతుందని. 1.7.2021 నుంచి రావలసిన వేతన బకాయిల పట్టిక తయారు చేసి ఒక్కొరికి కనీసం లక్ష రూపాయలు తగ్గకుండా బకాయిలు వస్తాయని ఢంకా బజాయించి చెబుతున్నారు. ఇంతటి మహత్తర ఒప్పందాన్ని కార్మికులు స్వాగతిస్తున్నారు.

కోల్ ఇండియా యాజమాన్యంతో జరిగే చర్చల్లో విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పెన్షన్ పెంపుదల, మెడికల్ కార్డులపై వైద్య పరిమితి పెంచుతామని, పెన్షన్ ఫండ్ బలోపేతం కొరకు బొగ్గు సంస్థల యాజమాన్యాల నుంచి పెన్షన్ ఫండ్ వృద్ధి కొరకు కృషి చేస్తామని చెప్పిన కార్మిక సంఘ నాయకులు చర్చించక పోవడంతో బొగ్గు విశ్రాంత ఉద్యోగులు నిరాశ, నిస్పృహ చెందుతున్నారు. పదవి విరమణ చెందిన కార్మికునికి రోజురోజుకు ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కోనే పరిస్థితులు ఉన్నందువలన కాలానుగుణంగా పెరిగిన వైద్య ఖర్చుల స్థాయిలో మెడికల్ కార్డ్ పరిమితి పెరగలేదు. పనిచేసే కార్మికులతో పాటు, విశ్రాంత ఉద్యోగుల సాధక బాధలు కార్మిక సంఘ నాయకులకు తెలిసినను మాట్లాడక పోవడంతో కార్మిక సంఘ నాయకులపై విశ్వాసం సన్నగిల్లుతుంది. విశ్రాంత ఉద్యోగులు గత 25 సంవత్సరాల నుంచి కరువు భత్యంతో కూడిన పెన్షన్ పెంచాలని ఆందోళనలు, నిరసనలు, నిరహారదీక్షలు చేసి, కేంద్ర ప్రభుత్వ మంత్రులకు దాదాపు 100 మంది పార్లమెంట్ సభ్యులకు వినతి పత్రాలు సమర్పించినను ఫలితం శూన్యం. చాలని పెన్షన్ తో బతుకు బండి లాగిస్తున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు, ప్రత్యేక పెన్షన్, ఉచితంగా అన్ని రకాల అపరిమిత వైద్య సౌకర్యాలు, స్వంత ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు ఇస్తే సూర్య చంద్రులు ఉన్నంతకాలం గౌరవ ముఖ్యమంత్రి కలువ కుంట్ల చంద్ర శేఖర్‌రావు గారిని తెలుగు జాతి మరువదు.

ఎవివిఎం

## దేశ ఆర్థికాభివృద్ధిలో యువత నైపుణ్యం కీలకం

ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం భారత్. భారత్ జనాభాలో సుమారు 65% శాతం జనాభా 28 సంవత్సరాల లోపు వారే అనగా 'వర్క్ ఫోర్స్'అని గణాంకాలు చెబుతున్నాయి. ఆ మాటకు వస్తే, 45% శాతం జనాభా 25 సంవత్సరాల లోపు వారే. వీరందరూ భారత్ భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా మారనున్నారు. అయితే, వీరి చదివిన చదువుకు, చేసే ఉద్యోగానికి సంబంధం లేకుండా ఉండుట గమనార్హం. మనదేశంలో చదువులకు అకడమిక్ రికార్డు పరంగా మంచి మార్కులు, గ్రేడ్లు వస్తున్నా, తదుపరి వారి జీవన ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొనుటలో నైపుణ్యాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కొరవడి నిరుద్యోగంతో బాధపడుతున్నారు.

సింగపూర్, సౌత్ కొరియా వంటి అభివృద్ధి చెందిన దేశాలు తమ దేశాల యువతకు భవిష్యత్తు అవసరాలను తీర్చే నైపుణ్యాలు, నాలెడ్జ్ అందిస్తూ ప్రపంచ మార్కెట్లను అందిపుచ్చుకుని, అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉండే విధంగా తర్ఫీదు ఇస్తున్నారు. అదే విధంగా, ఫిన్లాండ్ దేశం కూడా ఆ దేశ యువతకు వివిధ పరిశ్రమలకు అవసరమైన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కలిగిన చదువును, నైపుణ్యాలు అందిస్తూ 'టి.వి.ఈ.టి' ద్వారా ప్రపంచ మార్కెట్లో నిలబడే విధంగా తర్ఫీదు ఇస్తున్నారు. ఇటువంటి దేశాల పద్ధతినే మనదేశ యువతకు నేటి పాలకులు, ప్రభుత్వాలు అందించాలి. విద్యా వ్యవస్థలో ఒకేషనల్ శిక్షణ అభివృద్ధి పరచాలి. ముఖ్యంగా ఆటోమిషన్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, జీపాట్ వంటి నూతన చదువులు, విధానాలకి, సాంకేతిక పరిజ్ఞానానికి, నైపుణ్యాల అభివృద్ధికి పెద్ద పీట వేయాలి. సైంటిఫిక్ టెంపర్ ప్రోత్సహించే చదువులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా నర్సింగ్, బ్యూటీ, వెల్నెస్, ఇంటర్ నెట్ సేవలు, ఆన్ లైన్ వ్యాపారాలు, మార్కెట్లు సాఫ్ట్‌వేర్ రంగాలు, ఏనిమేషన్, గిగ్, మూన్ లైట్నింగ్, అంతరిక్ష పర్యాటకం, టూరిజం, పర్యావరణం, రెనెవబుల్ ఎనర్జీ ఇలా అనేక నూతన ఉద్యోగ ఉపాధి అవకాశాలు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయి. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ఇటీవల ప్రకటించిన నివేదిక ప్రకారం 2030నాటికి భారత్‌లో సుమారు 29 మిలియన్ల యువత నైపుణ్యలేమితో ఇబ్బంది పడతారు అని తెలిపారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కిల్ డెవలప్మెంట్ సంస్థలను ఏర్పాటుచేసి, శిక్షణ అవగాహన కల్పిస్తున్నారు. ఇంకా ప్రభుత్వాలు విద్యారంగంలో మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీ సదుపాయాలు ఏర్పాటు చేయాలి. అప్పుడు మాత్రమే మనదేశానికి వరంగా ఉన్న యువ జనాభా, భవిష్యత్తులో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరవేయగలరు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి బడ్జెట్లో నిధులు కేటాయింపులు పెంచాలి. రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కు ప్రాధాన్యత ఇవ్వాలి. గ్రంథాలయాలు, లేబరేటరీలు అభివృద్ధి పరచాలి. అన్ని రంగాల్లో పేటెంట్ హక్కులు చేజిక్కించుకునే విధంగా మన విద్యావ్యవస్థ నిర్మించాలి. భవిష్యత్తులో ప్రపంచ మార్కెట్లను మన ఆధీనంలో ఉండే విధంగా మన యువత నైపుణ్యాలు అందిపుచ్చుకొని, ఉద్యోగ ఉపాధి అవకాశాలతోపాటు, వ్యాపార రంగాల్లో సత్తా చాటాలి.

ఐ.పి.రావు

## తెలంగాణ లైఫ్‌లైన్ కాళేశ్వరం ప్రాజెక్ట్

దేశవ్యాప్తంగా అనేక ఇంజనీరింగ్ అద్భుతాలు భారత మానవాళికి అమూల్య సేవలను అందిస్తూనే ఉన్నాయి. వీటిలో దేశం గర్వించగల లాంగెస్ట్, లార్జెస్ట్, బిగ్గెస్ట్ ఇంజనీరింగ్ మార్వెల్‌గా నిలిచిన 'కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కెయల్ఐపి)' తెలంగాణకే లైఫ్‌లైన్‌గా నిలబడింది. యువ తెలంగాణ రాష్ట్రంలో గోదావరి నది వరద నీటిని 180 టియంసి వరకు ఎత్తి పోసే ప్రపంచ అతి పెద్ద మల్టీస్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌తో తెలంగాణ నుంచి 45 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే లక్ష్యంతో నిర్మితమై, 'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా'గా నిలుస్తూ, 'బంగారు తెలంగాణ' నిర్మాణంలో ప్రధాన భూమికను నిర్వహిస్తూ, 'తెలంగాణ లైఫ్ లైన్'గా కాళేశ్వరం ఎత్తి పోతల పథకం సగర్వంగా నిలుస్తున్నది. రూ.80,500 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం నుంచి మొదలై కొండపోచమ్మ సాగర్ వరకు సాగిన గోదారి నీటి పరుగుల పథకం నేటి ఆధునిక డిజిటల్ యుగంలో 'ఇంజనీరింగ్ మార్వెల్'గా నిలుస్తున్నది. అత్యంత పొడవు, అతి పెద్ద ఇరిగేషన్ వ్యవస్థగా 1,832 కిమీ దూరం 1,531 కిమీ గ్రావి టీ కెనాల్, 203 కిమీ టనెల్స్‌తో 20 లిఫ్టులు, 22 పంప్ హౌజులు, 120 భారీ పంపులతో అసాధ్యా న్ని సుసాధ్యం చేసిన అద్భుత సివిల్ ఇంజనీరింగ్ కట్టడంగా నిలుస్తున్నది. ప్రతి 3 టియంసిలకు 7,700 ఎండబ్ల్యూ (7.7గిగావాట్) పవర్ వినియోగించుకునే లిఫ్ట్ పంపులు, 20 కొత్త రిజర్వాయర్లు, 5 పాత రిజర్వాయర్లు కలుపుకొని 147. 71టియంసిల నీటి నిల్వ సామర్థ్యంతో 37.08 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే నిర్మాణా లు దాదాపు పూర్తి కావస్తున్నాయి. సాగు నీటికి తోడుగా పరిశ్రమలకు నీటి సరఫరా, హైదరాబాద్‌కు తాగు నీరు అందించుట జరుగుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టుతో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు కూడా ముడిపడి ఉన్నాయి. ఈ ప్రాజెక్టు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌ల గుండా ఎల్లంపల్లి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులను దాటుతూ వందల కిమీ పొడవున జలసిరులు అందించుటకు ఎల్లంపల్లి నుంచి మేడారం, రామడుగు, మిడ్‌మానేరు, అనంతగిరి, ఇమామాబాద్, మల్లన్నసాగర్‌లను దాటుతూ కొండపోచమ్మ వరకు గోదారి జలాలు గలగల పారుతూ, తెలంగాణ తల్లికి అందమైన హరిత వస్త్రాలను కప్పుతూ రైతుల పాలిట కల్పవృక్షంగా, ప్రజలందరికీ అక్షయపాత్రగా నిలుస్తున్నది. అతి తక్కువ సమయం తీసుకొని మెఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ (యంఈఐయల్) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో ప్రపంచంలోనే అతి పెద్ద బాహుబలి పంప్ హైజ్ లక్ష్మీ పూర్ వద్ద స్థాపించబడింది. దిగువన ఉన్న కాళేశ్వరం నుంచి ఎగువన ఉన్న కొండపోచమ్మ సాగర్ వరకు 618 మీటర్ల ఎత్తుకు నీటిని లిఫ్ట్ చేయడమనే అసాధ్యకలను సుసాధ్యంగా చూపించడం మన కళ్ళముందే జరిగిపోయింది.

## పోటీ కోసం జికె (గ్రూప్స్‌కు సిద్ధమవుతున్న వారికోసం)

☞ ఇటీవల మహాత్మాగాంధీ కాంస్య విగ్రహాన్ని లండన్‌లోని బ్రిటన్ పార్లమెంట్ స్క్వేర్ వద్ద ఆవిష్కరించారు. గాంధీ విగ్రహ స్మారక ట్రస్టు వ్యవస్థాపకుడు ఎవరు?
లార్డ్ మేఘనాథ్ దేశాయ్

☞ శ్రీలంక తన పేరును సిలోన్ నుంచి ఏ సంవత్సరంలో మార్చుకుంది?
1972

☞ యునెస్కో ((UNESCO) కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
ప్యారిస్

☞ విష్ణుకుండినుల కులదైవం ఎవరు?
శ్రీపర్వతస్వామి

☞ 'మంచి నేలబొగ్గు'కు కింది ఏ గుణం ఎక్కువగా ఉండాలి?
స్థిరమైన కార్బన్

☞ ఇండియన్ రీజినల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టంలో ఎన్ని ఉపగ్రహాలు ఉంటాయి?
7

☞ ప్రాథమిక హక్కులను రద్దుచేసే అధికారం ఎవరికి ఉంది?
రాష్ట్రపతి

☞ 1962లో పర్యావరణం కోసం 'నిశబ్ద వసంతం' రాసిన గ్రంథకర్త ఎవరు?
రేచెల్ కార్సన్

☞ కిందివాటిలో దేని గురించి భారత రాజ్యాంగం పేర్కొనలేదు?
ఆపద్ధర్మ, సంకీర్ణ, స్థిర ప్రభుత్వం

☞ 'సిక్' అనే పదానికి అర్థం ఏమిటి?
శిష్యుడు

☞ భారత రాష్ట్రపతి ఏ ఆర్టికల్ ప్రకారం సుప్రీంకోర్టును సలహా కోరవచ్చు?
143

☞ 'ప్లాసీ యుద్ధం' వీరిరువురి మధ్య జరిగింది?
ఆంగ్లేయులకు, సిరాజుదౌలాకు

☞ నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (NATO) ఏర్పడినది?
1949

☞ బిస్మార్క్ ఈ దేశ ప్రధానమంత్రి?
ప్రష్యా

☞ 'బక్సార్ యుద్ధం' జరిగిన సంవత్సరం?
క్రీ.శ. 1764

## సైకిల్ కంట్రీ నెదర్లాండ్స్

ఇప్పుడంటే కార్లు, బైక్‌లు వచ్చేసి మనిషిని మరింత బద్ధకస్తులను చేసాయి. చిన్న వస్తువు కూడా తెచ్చుకోవాలంటే.. ఈ రెండు సాధనాలను రయ్యిమని రోడ్డు మీదకు తెస్తున్నాం. కానీ ఒకప్పుడు మధ్యతరగతి కుటుంబానికి కారైనా, బైక్ అయినా సైకిలే. సైకిల్ అనేది సరళమైన, సరసమైన, పర్యావరణ అనుకూల రవాణా మార్గంగా చెప్పవచ్చు. 2018 ఏప్రిల్‌లో ఐక్య రాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రతి సంవత్సరం జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవంగా ప్రకటించింది. ఈ దినోత్సవం కోసం లెస్జెక్ బైస్కిల్స్ అనే ఓ సామాజికవేత్త ప్రచారం, 56 ఇతర దేశాల మద్దతు ఫలితంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంటారు. సైకిల్ అనేది శారీరక శ్రమను బలోపేతం చేయడానికి, వ్యాధులను నివారించేందుకు, అంతేకాకుండా సహనాన్ని ప్రోత్సహించడానికి, సామాజిక దూరాలను సులభతరం చేయడానికి సాధారణంగా సైకిల్ వాడకం గురించి చెప్పడమే సైకిల్ ముఖ్య ఉద్దేశం. పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో సైకిళ్లు కొనేందుకు, సైకిళ్లపై వెళ్లేందుకు ఇప్పటికి కొందరు ఆసక్తి చూపిస్తున్నారు. గాలి టైర్ల సౌలభ్యం ఏర్పడిన తరువాత సామాన్య ప్రజలు సైకిలుని విస్తృతంగా వాడటం మొదలు పెట్టారు. సాధారణంగా కార్లు, బస్సులు, లారీల్లాంటి పెద్ద వాహనాల వల్ల మనం ట్రాఫిక్ జామ్ చూస్తుంటాం. కొన్ని దేశాల్లో సైకిళ్ల వల్ల ట్రాఫిక్ జామ్ జరుగుతుంది. బెల్జియం ప్రజలు 48శాతం సైకిళ్లను వాడతారు. ఏకంగా సైకిళ్లతో జాతీయ ఆటే ఉందక్కడ. ఖరీదైన సైకిళ్లను వాడతారు. స్విట్జర్లాండ్‌లో అయితే 48.8 శాతంమంది సైకిళ్లను వాడతారు. బైక్ టు వర్క్ అనే క్యాంపెయిన్ నడుస్తుందక్కడ. అంటే ఆఫీసులకు సైకిళ్లమీద వెళ్తారు. విహారాలకూ సైకిళ్లమీద వెళ్తారు. మంచుమీద సైకిళ్ల పోటీలు జరుగుతాయక్కడ. జపాన్‌లో 56.9 శాతం సైకిళ్లను వాడతారు. ఇక్కడ ఏడాదికి పది మిలియన్ల సైకిళ్లు అమ్ముడవుతా యి. మెట్రోల్లో, ట్రాఫిక్‌లో ఇరుక్కోకుండా సరదాగా ఉంటుందనీ, దీంతో పాటు ఆరోగ్యంకోసం సైకిళ్లను ఎంచుకుంటారు జపనీయులు. వాతావరణ కాలుష్యం తగ్గించడానికి డెన్మార్క్ ప్రజలు సైకిళ్లను ఆశ్రయిస్తారు. ఈ దేశంలో 80.1 శాతం మంది సైకిళ్లమీద బయటకి వెళ్తారు. ప్రపంచంలోనే అత్యధిక సైకిళ్ల దేశం నెదర్లాండ్స్. 'సైకిల్ కంట్రీ' అని ఈ దేశాన్ని పిలుస్తారు.




సుధాకర్ ఎవి, 9000674747

## సకల జనుల సమగ్రాభివృద్ధే లక్ష్యం

ఎంఎల్ఎ భాస్కర్‌రావు



ప్రజాపక్షం/మిర్యాలగూడః సకల జనుల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు నల్లమోతు భాస్కరరావు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు అమలు జరుపుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పేద వర్గాల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, ఎంపిపి నూకల సరళ హనుమంతరెడ్డి, నాయకులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, కుర్ర విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు వెంకటయ్య ఆశయ సాధనకు కృషి



ప్రజాపక్షం/ రామన్నపేట: సిపిఐ పార్టీ నాయకుడు బడుగు వెంకటయ్య సేవలు మరువరానివని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరు నరసింహ అన్నారు. శుక్రవారం వెంకటయ్య వర్ధంతిని పురస్కరించుకోని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో ఆయన స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశారని, చివరి శ్వాస వరకు పార్టీ బలోపేతానికి కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సీనియర్ నాయకులు మల్లయ్య, వెంకటయ్య, ఉట్కూరి భగవంతం, వీరమళ్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, రచ్చ యాదగిరి, కృష్ణ, కూనూరు లక్ష్మ ణ్, సుదర్శన్, జగన్నాధం, మల్లేశం, రఘు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శం చింతలపూడి జీవితం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: అందరికి ఆదర్శం కామ్రేడ్ చింతలపూడి రాములు జీవితమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ప్రముఖ సిపిఐ నాయకులు, కామ్రేడ్ చింతలపూడి రాములు 38వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపానికి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిజం సిద్ధాంతం నిజ జీవితంలో అనుసరించిన మహానుబావుడు ఒకరు చింతలపపూడి రాములు అన్నారు.ఆయన సిపిఐ నాయకుడిగా, హుజూర్‌నగర్ సర్పంచ్‌గా పనిచేసిన కాలంలోనే అభివృద్ధికి పునాదులు పడినాయని తెలిపారు.పేద ప్రజల సమస్యల పోరాడంలో వారికి ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో, సమస్యల పరిష్కారంలో కామ్రేడ్ చింతలపూడి రాములు పాత్ర మరువలేనిదన్నారు. ఆయన జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శమని, ఆనాటి ఈ ప్రాంత ముఖ్య కమ్యూనిస్టు నాయకుల జీవితాలను డిజిటల్ చరిత్ర రూపంలో తీసుకవచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్,చింతలపూడి విద్యాకర్, యల్లావుల రమేష్, యల్లావుల సీత, చింతకుంట్ల విజయ,గుండా రమేష్, పశ్య వెంకటరెడ్డి, ఇందిరాల వెంకటేశ్వర్లు,కొట్టు మోహన్‌రావు, జడ వెంకన్న,కుడితొట్టి స్వామి,చక్రాల స్టాలిన్,కుక్కడపు బక్కయ్య, మీసాల గాంధీ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో వైభవంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి వందనం సమర్పించారు. ఈ సంధర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 2, 2014న ఆవిర్భవించిన తెలంగాణ దినదినాన శరవేగంగా అభివృద్ధి చెందుతూ ఇతర రాష్ట్రాలకు అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రపంచానికే తలమానికంగా నిలిచిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా రికార్డు స్థాయిలో వివిధ పంటలను పండించి దేశానికే ఆహార ధాన్య కేంద్రంగా మారిందన్నారు. అనతి కాలంలోనే ఎన్నో ప్రతిష్టాత్మక విదేశీ సంస్థలు వారి కార్యకలాపాలను తెలంగాణలో కొనసాగిస్తున్నారని, ఉపాధి అవకాశాలను అధిక సంఖ్యలో కల్పిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆవిర్భావం నుంచి కనీస అవసరాలను కల్పిస్తూ ప్రత్యేకంగా రైతులకు ముఖ్య వనరులైన విద్యుత్, ఎరువులను ఎటువంటి ఆలస్యం లేకుండా ఉచితంగా సకాలంలో అందించడం ద్వారా రైతులు ఎక్కువ దిగుబడిని సాధిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన తెలంగాణ హరితహారం, మిషన్ కాకతీయ ,మిషన్ భగీరథ, రైతుబంధు తదితర పథకాలు యావత్తు దేశానికే దిశానిర్దేశం చేస్తున్నదన్నారు. వేడుకల సంధర్భంగా విధ్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ఆకట్టుకున్నాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కళాశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విధ్యార్థులున్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించేందుకు యువత ముందుకు రావాలి



ప్రజాపక్షం / అలంపూర్ : కాంగ్రెస్ గెలిపించేందుకు యువత ముందుకు రావాలని అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జోగుల రవి పేర్కొన్నారు.శుక్రవారం ఆయన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ అమరవీరులను వారి బలిదానాలను ఆలోచించి తెలంగాణ ఇచ్చినందుకే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు జరుపుకుంటున్నామని అన్నారు.కానీ టిఆర్ఎస్ మేమే తెచ్చామని సంకలు గుద్దుకుంటుందని అన్నారు. ఇవన్ని యువత గుర్తు పెట్టుకోవాలని ఇచ్చింది ఎవరో ప్రజలు ఆలోచించాలని ఆనాడు కాంగ్రెస్ ఇవ్వకపోతే ఈ నాడు ఉత్సవాలు జరుపుకునేవారమా అని అన్నారు.రైతులకు ఋణమాఫీ చేయలేదని,నిరుద్యోగ భృతి ఇవ్వలేదని,దళితున్ని ముఖ్య మంత్రి చేయలేదని ,మంత్రి వర్గంలో అసలే మంత్రులు లేరని ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని ఇచ్చిన హామీలు ఎక్కడా నెరవేర్చలేదని ఎద్దేవ చేశారు ఈ రోజు ఏ ముఖం పెట్టుకొని ఉత్సవాలు జరుపుతారని అన్నారు.కాంగ్రెస్ పాలన వస్తేనే ఎస్సీ, బిసి,ఎస్టీలకు సంక్షేమ పథకారు సంవృద్ధిగా అందుతాయని అందుకే రాబోయే ఎన్నికల్లో కాంగ్రేను గెలిపించాలని యుతకు,ప్రజలకు పిలుపునిచ్చారు.

# అభివృద్ధిలో అగ్రగామి తెలంగాణ

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు




ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: అభివృద్ధిలో జనగామ జిల్లా అగ్రగామిగా నిలుస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గత పదేండ్లలో ఊహించని ప్రగతి సాధించడం జరిగిందన్నారు. ప్రజలు, అధికారుల సహకారంలో మరింత ప్రగతి సాధిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. జనగామ కలెక్టరేట్‌లో మంత్రి దయాకర్‌రావు జెండావిష్కరణ చేశారు. అమరులను నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఎదిగిందన్నారు. గ్రామ పంచాయతీల భవనాలు, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా జాబ్ కార్డులు, పనిదినాలు కల్పించడం, రైతుల వేదికలు, కళ్యాణలక్ష్మి, షాదిముభారక్, వైకుంఠ ధామాల ఏర్పాటు, క్రీడా ప్రాంగణాలు, హరితహారం ద్వారా మొక్కల పెంపకం, బ్యాంక్ లింకేజీ రుణాలు, స్త్రీనిధి రునాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఇలా మహిళల్ని ప్రోత్సహిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యుత్ శాఖలో 63 సబ్ స్టేషన్లను 77కు పెంచామని, నారాయణపూర్, హన్మంతాపూర్‌లో విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగందన్నారు. దళితబంధు ద్వారా 185 మందికి ఆర్థిక సహాయం అందించగా ప్రతి నియోజకవర్గంలో మరో 1100 మందికి అందజేయనున్నామన్నారు. గృహలక్ష్మి ద్వారా త్వరలోనే ఇంటి నిర్మాణం చేసుకునే వారికి మూడు లక్షలు అందజేస్తామన్నారు. ఇలా అనేక రంగాల్లో ప్రగతి సాధించామని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఎంఎల్ఎలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య, జిల్లా పరిషత్ ఛైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోకల జమున, డిసిపి సీతారామ్, ఎసిపి దేవేందర్‌రెడ్డి, ఆర్‌డిఓ మధుమోహన్‌తో పాటు జిల్లాలోని జడ్‌పిటిసి, ఎంపిపిలు హాజరయ్యారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## సిఎం ఎన్నికల హామీలు నెరవేర్చాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/భానుపురి : సిఎం కేసిఆర్ ఎన్నికల హామీలను నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అవరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సిపిఐ పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియమకాలతో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అనేక మంది ప్రాణ త్యాగాలు చేశారని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసిఆర్ చేతిలో బందీగా ఉన్నందుకు ప్రజలు బాదపడుతున్నారని అన్నారు. సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీలు దళితులకు మూడు ఎకరాల సాగు భూమి, కేజీ నుండి పిజి ఉచిత విద్య, నిరుద్యోగ భృతి, యువతకు ఉద్యోగ అవకాశాలు వంటి హామీలను విస్మరించారని ఆరోపించారు. అనంతరం 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సిపిఐ సీనియర్ నాయకులు మూరగుండ్ల లక్ష్మయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఎఐటియుసి ప్రాంతీయ అధ్యక్షులు దంతాల రాంబాబు, నాయకులు రేగటి లింగయ్య, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి, ఎఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి నరేష్‌రెడ్డి, ఎడెల్లి శ్రీకాంత్, సైదులు, గోపి, కామేష్, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ



ప్రజాపక్షం/ సూర్యాపేటటౌన్ : ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణ అభివృద్ధి దిశగా సాగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో సూర్యాపేట పట్టణాన్ని సుందరీకరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య హక్కులకై మరో పోరాటానికి సిద్ధం

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు



ప్రజాపక్షం/తొర్రూరు : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తమ ప్రజాస్వామ్య హక్కులకై మరో పోరాటానికి సిద్ధం కావాలని సీపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబాదు జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సీపిఐ పార్టీ కార్యాలయంలో సీపిఐ తొర్రూరు మండల పార్టీ కార్యదర్శి గట్టు శ్రీమన్నారాయణ జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అథిధిగా విశ్వేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి మద్దతు పలికిన తొలి జాతీయ పార్టీ సీపిఐ పార్టీ అని, ప్రజలకు ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణకు మద్దతు పలికామ ని ఆయన చెప్పారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్నా ఇంకా ప్రజలకు ప్రజాస్వామ్య హక్కులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కంటె హీనంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో వాక్ స్వాతంత్ర్యం లేకుండా ప్రశ్నించే వ్యక్తులను గృహనిర్బంధాల పేరిట పోలీసు దుశ్చర్యలకు పాల్పడుతున్నదన్నారు. ఇప్పటికైన ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమర వీరులకు ఆశయాలను కొనసాగించినట్లు అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీపిఐ, సీపిఐ అనుబంధ సంఘాల నాయకులు మంగలపల్లి మల్లయ్య, సంతోష్, లక్ష్మ ణ్, మంగలపల్లి ఎల్లయ్య, ముద్రబోయిన వెంకన్న, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నిధులు, నియామకాలు కెసిఆర్ కుటుంబానికేనా?

సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి




ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకోవాలనే ఆకాంక్షతో నీళ్లు, నిధులు, నియామకాల ప్రధాన ఎజెండాతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిధులు, నియామకాలు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుటుంబానికే దక్కాయని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ ముందు ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నలువాల సదానందం, సిపిఐ నాయకులు న్యాలపట్ల రాజు, రాయమల్లు, కసిబోజుల సంతోష్ చారి, నునవాత్ శ్రీనివాస్, రాజు, నర్సింహులు, మామిడిపెల్లి హేమంత్ కుమార్, కంది రవీందర్ రెడ్డి, రామ్మూర్తి తదితరులున్నారు.

## దశాబ్ది ఉత్సవాలు జరిపే నైతిక హక్కు కెసిఆర్‌కు లేదు

తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వర్‌రావు

ప్రజాపక్షం/భానుపురి : దశాబ్ది ఉత్సవాలను సిఎం కేసిఆర్, బిఆర్ఎస్ పార్టీకి నిర్వహించే నైతిక హక్కు లేదని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తొలి, మలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ వాదులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాజకీయ అవసరాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ఇచ్చిందని అన్నారు.

# వాడవాడలో ప్రారంభమైన ఆవిర్భావ వేడుకలు



ప్రజాపక్షం/ భానుపురి : సిఎం కేసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట బిసి సెల్ అధ్యక్షులు కుంభం వెంకన్నయాదవ్, 13వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు షేక్ రఫీ, నాయకులు దేవరకొండ జనార్ధన్, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### జయ స్కూల్‌లో ఆధ్వర్యంలో...

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ స్కూల్‌లో శుక్రవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి, విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ అభివృద్ధిపై పోటీ పరీక్షలు పెట్టారు.



పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జ్యోతి, జెల్లా పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.
నోట్ : సార్ నమస్కారం ఈ వార్తకు యాడ్ ప్రాధాన్యత ఇచ్చి విధిగా ఫోటోతో సహా వార్తను ప్రచురించగలరు.

### సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహాదేవ్

ప్రత్యేక రాష్ట్ర సాధనతోనే అన్ని రంగాలు అభివృద్ధి జరిగాయని సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహాదేవ్ అన్నారు. తెలంగాణ అవరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని బ్యాంక్ ఆవరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, బోనగిరి భాస్కర్, కమలేకర్ శంకర్‌లాల్, ఏపూరి శ్రవణ్‌కుమార్, మేనేజర్ రవీందర్‌రెడ్డి, సైదులు, విజయలక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.



గమనికః సార్ ఈ ఇద్దరు పేపర్‌కు యాడ్ ఇచ్చియున్నారు. రెండు ఫోటోలతో వార్తను కవర్ చేయగలరు.

### ఘనంగా ఆవిర్భావం..

ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి,సర్పంచ్ అన్నెం శిరీషకొండా రెడ్డి, గుండెపంగుసౌజన్యనరేష్,పత్తిపాటి రమ్యానాగరాజు, గుజ్జుల సుజాతఅంజిరెడ్డి,కొప్పుల రామనర్సమ్మ, కర్నాటి అంజిరెడ్డి,అద్దంకి సైదేశ్వరరావు,షేక్ సలీమరంజాన్,గల్లా సైదులు,కీత జయమ్మధనమూర్తి,పిఏసిఎస్ చైర్మన్లు,పంచాయతీ కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





**ఎంపిడివో కార్యాలయంలో...** మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్,ఎంపిడివో శాంతకుమారి,సామల శివారెడ్డి,దొంగరి వెంకటేశ్వర్లు, రెక్కల శంభిరెడ్డి, పిచ్చయ్య,భాస్కర్‌రెడ్డి,సైదిరెడ్డి, రాజమోహన్‌రెడ్డి,బ్రహ్మరెడ్డి,మచ్చ వెంకటేశ్వర్లు,కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

### తొమ్మిదేళ్లలో తెలంగాణ అభివృద్ధి ..

ప్రజాపక్షం/కోదాడః ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జెండా ఆవిష్కరించారు.అనంతరం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో ఎంపిపి చింత కవిత రాధారెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషలక్ష్మీ నారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మమధుసూదన్,పైడిమర్రి సత్యబాబు,అల్తాఫ్ హుస్సేన్, నయీమ్, కోట మధుసూదన్,కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్,అపర్ణవెంకట్,చందర్‌రావు,మామిడి రామారావు, మదర్, డాక్టర్ బ్రహ్మం,షఫీ,రామారావు,ఖాజా, వంటిపులి శ్రీనివాస్, గుండెల సూర్యనారాయణ, ఖదీర్‌పాషా,మేదరలలిత,గంధం పాండు,బత్తుల ఉపేందర్,సంపెట ఉపేందర్, కోదాటి కృష్ణయ్య, కనగాల శ్రీధర్, ప్రభుత్వ అధికారులు,పాల్గొన్నారు.



**గ్రంథాలయంలో..** పట్టణంలోని బాపూజీశాఖ గ్రంథాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రంథాలయ చైర్మన్ షేక్ రహీం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి,గ్రంథాలయ కమిటీ సభ్యులు,మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, రీడర్స్ ఫోరం కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### తహసిల్దార్ కార్యాలయంలో ఉత్సవాలు



ప్రజాపక్షం / అయిజ : మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ డి.లక్ష్మీ అమరవీరులను స్మరించుకొని జాతీయ జెండావిష్కరణ గావించారు.ఈ కార్యక్రమానికి అలంపూర్ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సువర్ణమ్మ తిరుమల్ రెడ్డి పాల్గొన్నారు.అలాగే పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నరేష్‌కుమార్,రైతు సం ఘం కార్యాలయంలో అధ్యక్షులు నాగిరెడ్డి,ఎంపిడిఓ కార్యాయంలో ఎంపిడిఓ సాయి ప్రకాష్,ఎగరవేయగా ప్రతి గ్రామంలో శతాబ్ది ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నాగేశ్వర్ రెడ్డి, డిప్యూటి తహసిల్దార్ వెంకట్రావ్,ఆర్.ఐ మధు. తదితరులు పాల్గొన్నారు.

### పదేళ్లలో వందేళ్ల అభివృద్ధి..



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వందేళ్ల అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.శుక్రవారం ఆర్డీవో, మున్సిపల్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆ విష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.
**ఎఎంసి కార్యాలయంలో...** వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దొంతగాని లక్ష్మ మ్మగౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముడెం రామలింగారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి క్యారం, సంగయ్య, సభ్యులు మాలోతు భక్షానాయక్, షేక్ దస్తగిరి,బుస్సా వెంకటయ్య, వీరయ్య, కె.చెన్నారెడ్డి పాల్గొన్నారు.

### ఉద్యమకారుల పోరాటాలు వృథాకాలేదు



ప్రజాపక్షం/కోదాడః ఆంధ్రాపాలకుల పెత్తనంతో దగాపడ్డ తెలంగాణను విముక్తి కల్పించడానికి కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ సాధనలో పోరాడిన ఉద్యమకారుల పోరాటాలు వృథాకాలేదని బిఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు,బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నంబాబులు అన్నారు.శుక్రవారం పట్టణంలోని యెర్నేని బాబు షాపింగ్ కాంప్లెక్స్‌లో తెలంగాణ రాష్ట్రఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వంద మంది నాటి తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ అధ్యక్షులు ముత్తవరపు పాండురంగారావు,మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషలక్ష్మీ నారాయణ,జడ్‌పిటిసిలుబొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు,కొణతం ఉమాశ్రీనివాసరెడ్డి, ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి సుశీల,గుండపనేని పద్మనాగేశ్వరరావు, ఓయూ జేఏసీ చైర్మన్ కందుల మధు, విద్యార్థి నాయకులు పెరెల్లి కోటి, గరిణె కోటేశ్వరరావు, ఎంపిటిసి మద్ది పద్మవెంకటరెడ్డి,రామ్‌రెడ్డి, నూకల యుగంధర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



### ప్రజల ఆకాంక్షను గౌరవించిన సోనియాగాంధీ

ప్రజాపక్షం/భాపుపురి : తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించింది శ్రీమతి సోనియాగాంధీ అని డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్‌అలీ, నాయకులు కుందమల్ల శేఖర్,స్వామినాయుడు, సాయినేత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అమరుల ఆశయాల మేరకే పాలన

### కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** విప్లవాత్మక పాలకుడు సిఎం కెసిఆర్ అని, తెలంగాణను సాకారం చేసిన యోధుడని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం కుడా కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఆయన జెండాను ఎగర వేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రొఫసర్ జయశంకర్ సర్, కాళోజి నారాయణరావు, అమరుల ఆశయాల మేరకే తెలంగాణలో పాలన కొనసాగుతోందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్రావు, సెక్రెటరీ మురళీధర్ రావు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత సిఎం కెసిఆర్

### మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త



**ప్రజాపక్షం/గజ్వేల్ :** రాష్ట్ర అభివృద్ధిని అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తున్న సీఎం కేసీఆర్ దేశానికి దిక్సూచిగా మారినట్లు గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేయడంతో పాటు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య గుప్త, గోపాల్ రెడ్డి, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, రజిత గౌడ్, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, చందన రవి, శ్యామల మల్లేష్ యాదవ్, వరలక్ష్మి కనకయ్య, బొగ్గుల చందు, అర్చన శివ కుమార్, గంగిశెట్టి రాజు, ఇస్మాయిల్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.



**హసన్‌పర్తి:** తెలంగాణ రాష్ట్ర అవరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్‌పర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పతాకాన్ని వర్ధన్నపేట ఎంఎల్ఏ అరూరి రమేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి కేతపాక సునీతరాజు, జడ్పిటిసి రేణుకుంట్ల సునీతప్రసాద్, వైస్ ఎంపిపి బండా రత్నాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజినీ కుమార్, అంచూరి విజయ్‌కుమార్, ఎంపిటిసి బండారి రజితచేరాలు, సర్పంచ్ జనగాం శరత్‌కుమార్, సమ్మయ్య, జనార్ధన్, భగవాన్‌రెడ్డి, బాష బోయిన రవి, రాజయ్య, శ్యామ్, రమేష్, సమ్మయ్య పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన ఎంఎల్ఎ గండ్ర



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను భూపాలపల్లిలో ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి ఎంఎల్ఓ గండ్ర వెంకట రమణారెడ్డి క్యాంప్ కార్యాలయం లో జాతీయ జెండా ఎగురవేశారు. ఎంఎల్సి, రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, జెడ్పి చైర్‌పర్సన్ శ్రీమతి జక్కు శ్రీహర్షిణి, కలెక్టర్ భావేశ్ మిశ్రా, ఎస్పి సురేందర్‌రెడ్డి లతో కలిసి తెలంగాణ అమవీరులకు భూపాలపల్లి సెంటర్‌లో అమవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు.

## ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణలు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్:** హనుమకొండలో శుక్రవారం ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బైక్ ర్యాలీగా వెళ్లి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీమేయర్ ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు. హనుమకొండ కాలేజ్ జంక్షన్ సమీపంలో ఉన్న జిల్లా సహకార సంఘ బ్యాంకు ముందు జాతీయ జెండాను సహకార సంఘ బ్యాంకు చైర్మన్ రవీందర్ రావు ఆవిష్కరించి మాట్లాడారు. సుబేదారి రెడ్‌క్రాస్‌లో జాతీయ జెండా ను రెడ్ క్రాస్ కమిటీ చైర్మన్ విజయ్ చందర్ రెడ్డి ఆవిష్కరించగా పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు. హన్మకొండ జిల్లా గ్రంథాలయంలో జాతీయ జండా గ్రంథాలయ డైరెక్టర్ సముద్రాల మధు ఆవిష్కరించారు. హనుమకొండ కుమార్ పల్లి మార్కెట్ సమీపంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి అమరులకు జిల్లా జేఏసీ కన్వీనర్ తాడిశెట్టి కాంత్‌కుమార్, జేఏసీ నాయకులు నివాళులర్పించారు. హనుమకొండ కుమార్‌పల్లిలోని న్యూలయోలా హైస్కూల్లో తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను స్కూల్ కరస్పాండెంట్ తాడిచెట్టి క్రాంతికుమార్ ఆవిష్కరించారు.



## రాష్ట్ర సాధనలో సోనియా కీలకం



**ప్రజాపక్షం/నెక్కొండ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశంపై బిల్లు ఆమోదంలో నాటి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ కీలక పాత్ర పోషించారని టిపిసిసి సభ్యుడు, డోర్నకల్ కాంగ్రెస్ ఇంచార్జి సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని తహశీల్దార్ సెంటర్‌లో సోనియా గాంధీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో బక్కి అశోక్, రావుల హరీష్ రెడ్డి, పెండ్యాల హరిప్రసాద్, సాయికృష్ణ, రాచకొండ రఘు, గంధం సుధాకర్, కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, తిరుమల్ చౌహాన్ నాయక్ పాల్గొన్నారు.



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సోనియా గాంధీ వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో, అంబేద్కర్ సెంటర్‌లో వేడుకలునిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో చల్లూరి మధు,సమ్మిరెడ్డి, గంట దేవేందర్ రెడ్డి, విన్నపురెడ్డి మహేష్ రెడ్డి, వెంపటి భువన సుందర్, బుర్ర కొమురయ్య, బట్టు కరుణాకర్, అంబాల శ్రీనివాస్, పోనకంటి శ్రీనివాస్, భౌతు రాజేష్, పిప్పాల రాజేందర్, నగునూరి రజినీకాంత్ గౌడ్, సుభాష్, ఉస్మాన్, బుర్ర రజనీకాంత్ గౌడ్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

# నెరవేరని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు

### మాజీ ఎంఎల్ఎ పోతరాజు సారయ్య

### సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/హనుమకొండ :** ఎన్నో ఆకాంక్షలతో పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నప్పటికీ నేటికి తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి, మాజీ ఎంఎల్ఎ పోతరాజు సారయ్య అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సారయ్య మాట్లాడుతూ విద్య, వైద్యం రాష్ట్రంలో వ్యాపారంగా మారిపోయాయని, చదువుకున్న యువతకు ఉద్యోగాలు రాలేదన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందలేదన్నారు. తెలంగాణ కోసం పోరాడిన పార్టీలకు, వ్యక్తులకు స్వరాష్ట్రంలో తగిన గౌరవం లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఆదరి శ్రీనివాస్, మునిగాల బిక్షపతి, రాసమల్ల దీనా, మాలోతు శంకర్, కొట్టెపాక రవి, బొట్టు బిక్షపతి, మనోహర్, దేవా, కుమార్ పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికీ అందాలి

### సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి

**వరంగల్ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతిఒక్కరికీ అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ శివనగర్‌లోని సిపిఐ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి షేక్ భాషుమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, సంగీ ఎలేందర్, గుండె



బద్రి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శరత్, నాయకులు జన్ను రవి, తాళ్లపల్లి రాహేలా, జన్ను రాజు, రాజేందర్, ఎండి యాకూబ్, లలిత, ఆరోగ్యం, శంకరయ్య, కేయాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పాలన

### సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షకు అనుకూలంగా పాలన కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక ఎఐటియుసి కొమురయ్య భవన్లో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి కార్యకర్తలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సత్తుకు ప్రవీణ్ కుమార్, నాయకులు క్యాత్రాజ్ సతీష్, కొరిమి సుగుణ, కుదుదుల వెంకటేష్, నేరెళ్ల జోసఫ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### అమరుల త్యాగాల ఫలితం తెలంగాణ

**జనగామ ప్రతినిధి :** అమరుల త్యాగాల ఫలితం తెలంగాణ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవాల్లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించారు.



### ఎన్నికల హామీలు అమలు చేయాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్

**హుస్నాబాద్ :** బిఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ వైస్ ఎంపిపీ గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద జెండాను మల్లేశ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు జాగీరు సత్యనారాయణ, అయిలేని సంజీవరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు యాద పద్మ, పొన్నాల స్వప్న, పెద్ది నిర్మల తదితరులు పాల్గొన్నారు.

**నర్సంపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు . శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా సిపిఐ నర్సంపేట మండల పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేసిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, సిపిఐ జిల్లా నాయకులు మియాపురం గోవర్థన్, మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి పాలక కవిత, నాయకులు గడ్డం నాగరాజ్ ,వడ్లకొండ స్వామి ,చెట్టే మమత తదితరులు పాల్గొన్నారు.

**మరిపెడ :** బలిదానాలతో సాధించుకున్న రాష్ట్రాన్ని సామాజిక, ప్రజాస్వామ్య తెలంగాణగా నిర్మించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. సిపిఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు నల్లు సుధాకర్‌రెడ్డి, గుగులోతు రవి, గుంటి సురేష్, అల్వాల కార్తీక్‌లను సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్‌గౌడ్, నెల్లూరు నాగేశ్వర రావు, మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, కన్న వెంకన్న, తురక రమేష్, బసవ కొమరయ్య, బుదమ వెంకన్న, కొనతం సత్యం పాల్గొన్నారు.







**సదాశివపేట :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న తెలంగాణ ప్రజలు ఆశలు, ఆకాంక్షలు నెరవేరలేదని సిపిఐ పట్టణ కార్యదర్శి పి.వినోద అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం జాతీయ జెండా ఎగర వేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు షఫీ అహ్మ ఎండి సాధిక్అలీ ముస్తాఫా పాండు దత్తు, స్వామి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.











## సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

### ఎంఎల్సి, రైతు బంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పోరాట ఫలితంగా సాధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తొమ్మిది ఏళ్లలో సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎంఎల్సి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని భూపాలపల్లి సెంటర్‌లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేడుకలలో గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాలకే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన పోరాటం జరిగిందని, దశాబ్దాల పాటు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా సిఎం కెసిఆర్ నాయకత్వంలో జరిగిన పోరాట ఫలితంగా రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ఉద్యమ నాయకుడే పాలన చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా, దేశానికి ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిని, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణా రెడ్డి, అదనపు కలెక్టర్ దివాకర అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్‌ప్రసాద్ మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట్రాణి సిద్ధు, గ్రంథాలయ సంస్థ బుర్ర రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, జెడ్పిటిసిలు గొర్రె సాగర్, పులి తిరుపతి రెడ్డి, జోరుకె సాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

### ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యం, ఉద్యోగ సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఎంతో ప్రగతి సాధించిందని, ఇందుకు ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు నిరంతరం పాటుపడుతున్నాడని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ పరేడ్ గ్రౌండ్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతోమంది అమరులైనారని వారి ఆశయ సాధనకు ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ప్రతిబింబమై



నటువంటి నృత్యాలతో విద్యార్థులు ముఖ్య అతిథులను ఎంతగానో అలరించాయి. అనంతరం 14 మంది అమరవీరుల కుటుంబాలను సత్కరించారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, నగర మేయర్ గుండు సుధారాణి, జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిఇంటికీ సంక్షేమ పథకాలు

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రజాపక్షం/రాయపర్తి/వరంగల్ :** ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఉచిత కుట్టు శిక్షణ, ఉపాధి, ఉద్యోగ కార్యక్రమంలో భాగంగా రాయపర్తి మండలం, సన్నూరు గ్రామంలో నిర్వహిస్తున్న రెండవ విడత ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని మంత్రి దయాకర్‌రావు తనిఖీ చేశారు. అనంతరం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మొరిపిరాల గ్రామంలో శనివారం నిర్వహించే రైతు దినోత్సవం సందర్భంగా రైతు వేదిక వద్ద చేస్తున్న ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యమని మంత్రి అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చేతిలో తెలంగాణ రాష్ట్రం సురక్షితం

### మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్రం సిఎం కెసిఆర్ చేతుల్లో సురక్షితంగా ఉందని మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గజ్వేల్‌లో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వివిధ కులసంఘాలు, యూనియన్లు, అసోసియేషన్లకు స్థలం పట్టా సర్టిఫికెట్లు అందజేసిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటును జీర్ణించుకోలేని చంద్రబాబు గతంలో సిఎం కెసిఆర్ ను తిట్టిపోయగా, అదే నోటితో నేడు



రాష్ట్ర అభివృద్ధిని పొగుడుతుండడం చూస్తున్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల కష్టసుఖాలు తెలిసిన కెసిఆర్ ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించగా, నీరు, నిధులు, ఉద్యోగాల కోసం ఉద్యమించిన ప్రజల ఆకాంక్ష నేడు సాకారమైనట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నట్లు చెప్పారు. ఉద్యోగ కల్పన, పేద ప్రజల సంక్షేమంలో సైతం ముందున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి దాసరి అమరావతి, జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, దేవి రవీందర్, బెండ మధు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జిల్లా కీలక పాత్ర



శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో వరంగల్ జిల్లా కీలక పాత్ర పోషించిందని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. వరంగల్‌లోని ఐడిఓసిలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవిర్భవ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అన్నిరంగాల్లో అగ్రభాగాన నిల్చిన తెలంగాణ నేడు దేశానికి ఆదర్శమైందని, ప్రొఫసర్ జయశంకర్ సార్, కాళోజీ, అమరవీరుల ఆశయాల మేరకే తెలంగాణ పాలన సాగుతున్నదన్నారు. స్వపరిపాలనలో అభివృద్ధి పథంలో ఓరుగల్లు జిల్లా ముందున్నదని చెప్పారు. తెలంగాణ ఆవిర్భవించి 9 సంవత్సరాలు గడిచిన సందర్భంలో ప్రగతి, అభివృద్ధి, సంక్షేమం, విద్య, ఉద్యోగాలు వంటి సంక్షేమ కార్యక్రమాలలో వరంగల్ ఒక మైలురాయిగా నిలిచిందని, మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రూపొందించుకొని ఆచరణ యోగ్యమైన ప్రణాళికతో తెలంగాణ ఆకాంక్షకు అనుగుణంగా సహకారం చేసే దిశగా ఈ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతుందని తెలిపారు. దీనిలో భాగంగానే జూన్ ఒకటవ తేదీ నుండి 21 రోజులపాటు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సంద్భంగా ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్, పలువురు ప్రజాప్రతినిధులు ప్రశంసాపత్రాలు అందించారు. అమర వీరుల కుటుంబాలను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, వరంగల్ ఎంపి దయాకర్, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, అదనపు జిల్లా కలెక్టర్లు అశ్వని తానాజి వాకాడే, శ్రీవత్స, ఆర్డీఓ మహేందర్‌జీ తదితరులు పాల్గొన్నారు.

### బల్దియాలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వరంగల్ టౌన్ :** బల్దియాలో తెలంగాణ రాష్ట్ర అవిర్భవ దశాబ్ది దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండా ఎగురవేసి, వందనం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమర వీరులకు మేయర్ నివాళులు అర్పిస్తూ ఆనాటి ఉద్యమ కారులకు,ప్రముఖులకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 16న నిర్వహించనున్న పట్టణ ప్రగతి కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మేయర్ కోరారు. కార్యక్రమంలో కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, ఉపమేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పొరేటర్లు దేవరకొండ విజయ లక్ష్మి, మరుపల్ల రవి, సురేష్ జోషి, పల్లం పద్మ, బస్వరాజు శిరీష, ఈదురు అరుణ విక్టర్, గుండు చందన, ఇమ్మడి లోహిత, జన్ను శిభా రాణి, దివ్య రాణి, ఆవాల రాధికరెడ్డి, అదనపు కమీషనర్లు అనిసుర్ రషీద్, రవీందర్ యాదవ్‌లతో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సంక్షేమంలో తెలంగాణ ముందంజ



మండలి ప్రభుత్వ విఫ్ ఎంఎస్ ప్రభాకర్‌రావు

**ప్రజాపక్షం/ములుగుప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాల అమలులో ముందంజలో ఉందని శాసన మండలి ప్రభుత్వ విఫ్ ఎం.ఎస్. ప్రభాకర్ రావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాల సందర్భంగాజాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ రాంష్ట్ర ఆవిర్భవించి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకొని 10వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు విప్ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి కెసిఆర్ తనదైన శైలిలో చెరగని ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. అంతకుముందు అమరవీరుల స్తూపం వద్ద, ప్రభుత్వ విప్, జడ్పీ చైర్మన్, కలెక్టర్, ఎస్‌పి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్, జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య, ఎస్‌పి గౌస్ ఆలం, ఐటిడిఏ పీవో అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్, ఒస్డి అశోక్ కుమార్, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, ములుగు జడ్పిటిసి సకినాల భవాని , వెంకటాపూర్ జెడ్పిటిసి గై రుద్రమదేవి,డిఆర్ఓ కే రమాదేవి జెడ్పి సీఈవో ప్రసన్న రాణి కలెక్టరేట్ ఏఓ విజయభాస్కర్ వైద్యాధికారి అప్పయ్య డి సి ఓ సర్దార్ సింగ్ జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి ఉద్యానవన శాఖ అధికారి రమ డి ఏ ఓ గౌస్ హైదర్, డిపిఆర్ఓ రఫిక్, సి పి ఓ ప్రకాష్ డీఈవో పానిని బీసీ వెల్ఫేర్ అధికారుల లక్ష్మణ్ డి డబ్లూ ఓ ప్రేమలత సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి, సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ, అంబేద్కర్, జయశంకర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో ఆర్టీసి, సింగరేణి కార్మికులతో పాటు అందరూ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించారని అన్నారు. ఎంతో మంది ఆత్మహత్య చేసుకోని, అక్రమ కేసులపాలై జైలు కెళ్లారని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఆర్టీసి, సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో ఆర్టీసి, సింగరేణి కార్మికుల అత్యంత కీలక పాత్ర పోషించారని అన్నారు. నేడు కార్మికుల పరిస్థితి బాగా లేదని, అనేక మంది విద్యార్థులు, ఉద్యమ కారుల పోరాట, ప్రాణ త్యాగల ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో సెక్రటరీ దివాకర్ పాల్గొన్నారు.

## కాయకల్ప అవార్డులు సాధించడంపై కలెక్టర్ సంతృప్తి

**ప్రజాపక్షం / పెద్దపల్లి ప్రతినిధి :** కాయకల్ప అవార్డులు సాధించిన నేపథ్యంలో వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ డా.సంగీతసత్యనారాయణ అభినందించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో తన చాంబర్‌లో కలిసిన వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ కాయకల్ప అవార్డులు సాధించడం పట్ల సంతృప్తివ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో ఉన్న 150పడకల జిల్లా ఆసుపత్రి, సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని 30పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు కాయకల్ప అవార్డుకు ఎంపికయ్యాయని తెలిపారు. కాయకల్ప అవార్డుల సాధనలో కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలుపుతూ ఇదే స్ఫూర్తి కొనసాగించాలని, జిల్లాలోని ఇతర ఆసుపత్రులలో సైతం మంచి విధానాలను అమలు దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, డిసిహెచ్‌ఎస్ డా. శ్రీధర్, జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ శౌరయ్య, సుల్తానాబాద్ కమిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డా.రమాదేవి, క్వాలిటీ మేనేజర్ అనిల్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై వివక్ష ఎందుకు?

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ జిల్లాలోని జర్నలిస్టులపై ఇంత వివక్ష ఎందుకని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ అన్నారు. తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. నల్ల బ్యాడ్జిలు ధరించి జర్నలిస్టులు నిరసన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కాకపోవడం చాలా బాధకరమైన విషయమన్నారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన ఇండ్ల స్థలాలు, ఇండ్ల మంజూరు రాష్ట్రంలోని కొన్ని జిల్లాలకే ప్రభుత్వం మంజూరు చేసిందని, అన్ని జిల్లాల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అమరవీరుల స్ఫూర్తితో హక్కుల సాధనకై పోరాడుతామని స్పష్టం చేశారు.

## నేటి నుండి రేషన్ డీలర్ల సమ్మె

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల జిల్లా రేషన్ డీలర్లు రాష్ట్ర జెఎసి నాయకుల పిలుపు మేరకు ఈ నెల 3వ తేదీ శనివారం నుండి సమ్మె నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వి.రవీందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. జెఎసి నాయకులు నాయికోటి రాజు, బత్తుల రమేష్‌బాబు, దొమ్మాటి రవీందర్, గడ్డం మల్లిఖార్జున్‌గౌడ్ ఇచ్చిన పిలుపులో భాగంగా రేషన్ డీలర్ల డిమాండ్లపైన ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి స్పందన లేకపోవడం వల్ల రాష్ట్ర వ్యాపితంగా డీలర్లందరు సమ్మె చేస్తున్నట్లు వివరించారు. కావున తమ సమస్యలను ప్రభుత్వ పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న ఈ నెల మూడవ తేదీ శనివారం నుండి జిల్లాలోని రేషన్ డీలర్లు తమ షాపులు బంద్ చేసి సమ్మె విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అప్రోచ్ రోడ్డుపై తేలిన కంకర

### వాహనదారులకు తప్పని తిప్పలు

**ప్రజాపక్షం / వేమనపల్లి :** నీల్వాయి నుండి మండల కేంద్రానికి అప్రోచ్ రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయని స్థానిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీల్వాయి నుండి మండల కేంద్రానికి నిత్యం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పయనిస్తుంటారు. గొర్లపల్లి వాగు వంతెన నిర్మానం పూర్తయి ఏండ్లు గడుస్తున్నా అధికారుల నిర్లక్ష్యమో, ప్రజా ప్రతినిధులు అలసత్వమో కానీ అప్రోచ్ రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. రోడ్డు అసంపూర్తిగా ఉండటం వలన కంకర పైకి తేలి వాహనాలకు ఇబ్బందిగా మారిందని, దుమ్ము లేచి అవతలి వాహనాలపై వచ్చే ప్రయాణీకులకు రోడ్డు కనపడటం లేదని, రాత్రి వేళ ప్రయాణం మరింత ఇబ్బందికరంగా ఉందని, స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

## ఆకట్టుకున్న వినూత్న ఆవిష్కరణలు

**ప్రజాపక్షం / పెద్దపల్లి ప్రతినిధి :** రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలలో ఏర్పాటు చేసిన విద్యాశాఖ వినూత్న ఆవిష్కరణలు అందరిని ఆకట్టుకుందని జిల్లా విద్యాధికారి డి.మాధవి తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా వినూత్న ఆవిష్కరణల స్టాల్ చూపరులను విశేషంగా ఆకట్టుకుందని తెలిపారు. ఇందులో పలు ఉన్నత పాఠశాలల విద్యార్థుల ఎగ్జిబిట్స్‌తో పాటుగా యువ ఆవిష్కర్తలు పాల్గొని తాము రూపొందించిన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. అనంతరం ఆవిష్కరణ స్టాల్‌లో పాల్గొన్న ఆవిష్కర్తలను డీఈవో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, విద్యార్థులు దాసరి హర్షిత, ముస్త్యాల పూజశ్రీ, శివాని, కృష్ణవేణి, పి.అంజని సిద్ధార్థ్, బి.భగత్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్ పనుల్లో వేగం పెంచాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఈనెల 4వ తేదిన నూతన కలెక్టరేట్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్న సందర్భంగా శుక్రవారం నూతన కలెక్టర్ భవనంను జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి నిర్మాణం పనులను పరిశీలించారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ సముదాయ నూతన కలెక్టరేట కాంప్లెక్స్‌లో జిల్లా పాలనాధికారి కలియతిరుగుతూ నిర్మాణ పనులను పరిశీలించారు. భవనం ఆవరనలో జరుగుతున్న సుందరీకరణ, గార్డెనింగ్, తదితర పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తుది మెరుగులు దిద్దే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ప్రాంగణంలో గార్డెనింగ్, మొక్కలు నాటడం సుందరీకరణ పనులు పెండింగ్ లేకుండా ముఖ్యంగా అన్నిచోట్ల మొక్కలు నాటాలని పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం తలపించేలా మొక్కలు నాటాలని అన్నారు. ప్రారంభోత్సవం అనంతరం సభ నిర్వహించే స్థలాన్ని పరిశీలించారు. మరీ ముఖ్యంగా అంతరాయం కలగకుండా చూడాలని, ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వీటీపైన మరింత ప్రత్యేక శ్రద్ధ కనబర్చి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చూడాలని అన్నారు.

# తెలంగాణకు విముక్తి కలిగించింది కమ్యూనిస్టులే

**ప్రజాపక్షం / పెద్దపల్లి ప్రతినిధి :** నిజాం నవాబు చేతిలో అనేక అకృత్యాలకు అవమానాలకు బలవుతున్న ప్రజలన నిజాం నవాబు నుండి విముక్తి కలిగించింది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర నాయకులు కె.స్వామి, రాష్ట్ర సభ్యులు గోషిక మోహన్, గౌతం గోవర్ధన్, ఏటిఐయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్‌లు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక బాస్కర్‌రావు భవన్‌లో సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ ఒక్కడి వల్లనే రాలేదని సబ్బండ వర్గాల ఉద్యమం చేస్తేనే వచ్చిందని అన్నారు. బంగారు తెలంగాణ అంటూనే ప్రజలను భ్రమల్లో ఉంచుతున్నాడని ఆరోపించారు. తెలంగాణ కోసం మొదట నుండి పోరాడింది, త్యాగాలు చేసింది కమ్యూనిస్టులేనని అన్నారు. సిపిఐ ప్రజల పక్షాన ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేస్తుందని అన్నారు. ఇల్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్ ఏ ఒక్కరికి ఇంతవరకు ఇల్లు ఇవ్వలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు మడికొండ ఓదెమ్మ, టి.రమేష్‌కుమార్, బి.కనుకయ్య, మార్కాపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, రాజయ్య, తాని రాజబాబు, జనగామ జగదీశ్వర్, బూడిద మల్లేష్, అకునూరి శంకరయ్య పాల్గొన్నారు.

**అమరుల త్యాగం మరువలేనిది : లక్ష్మణ్**

**మంచిర్యాల టౌన్ :** తెలంగాణ రాష్ట్రం సాధించుకుని దశాబ్దకాలం గడిచిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర



వ్యాపితంగా వేడుకలు ఘనంగా జరుపుకుంటున్న నేపథ్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో సిపిఐ కార్యాలయం ముందు జాతీయ జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఆత్మబలిదానాలు చేసుకున్న అమరుల త్యాగం మరువలేనిదని అన్నారు. వారికి తెలంగాణ అభివృద్ధి సూచికే ఘనమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఖలీందర్ ఆలీఖాన్, మేకల దాసు, జోగుల మల్లయ్య, లింగం రవి, మిర్యాల రాజేశ్వర్‌రావు, దేవి పోచన్న, మొగిలి లక్ష్మణ్, మొతె రాయలింగు, ఏగుడ మొండి, సారంగపాణి పాల్గొన్నారు

**నిర్మల్ టౌన్ :** సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కా.యస్. విలాస్ మాట్లాడుతూ సిపిఐ కృషి వల్లే తెలంగాణ సాధన జరిగిందన్నారు. సిపిఐ రాష్ట్రంలో బలమైన శక్తి అని, వామపక్షాలు ఐక్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల వద్దకు వెళ్తారని, నిర్మల్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ పోటీలో ఉంటుందని అన్నారు. సిపిఐని బలోపేతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కా.యస్.ఎన్ రెడ్డి, జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు కా.పి.పద్మకుమారి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కా.యస్.సాయి, సిపిఐ పట్టణ కార్యదర్శి కా.భుక్య రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ కా.అనంతరావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కా.గంగాదర్ పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్‌లోని సి.పి.ఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి



జెండా అవిష్కరించారు. తెలంగాణ సాయుధ పోరాటం స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం జరిగిందని, ఎందరో మంది విద్యార్థుల బలిదానాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు ,నియామకాల కోసం పోరాటం చేయాల్సి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటాల రాములు,నాయకులు ఎస్.కుమార్, గెడం పొచ్చిరాం, కొడప సురేష్, కట్ట కిష్టయ్య, నర్సింగ్ రావు, గణపతి తదితరులు పాల్గొన్నారు.

### ఎంఎల్ఏ దుర్గం చిన్నయ్య లైంగికంగా వేధిస్తున్నాడని

## ఆరిజన్ ప్రతినిధి శైజల్ ఆత్మహత్యాయత్నం

### ఢిల్లీ తెలంగాణ భవన్ పార్కింగ్ స్థలంలో శైజల్ విషం తాగడంతో ఆసుపత్రికి తరలింపు

### నాలుగు రోజులుగా ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న బాధితురాలు

**ప్రజాపక్షం / మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి ఎంఎల్ఏ దుర్గం లైంగికంగా చిన్నయ్య వేధిస్తున్నాడని ఢిల్లీలో నాలుగు రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న ఆరిజన్ కంపెనీ ప్రతినిధి శైజల్ శుక్రవారం ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు. ఢిల్లిలోని తెలంగాణ భవన్ పార్కింగ్ స్థలంలో ఆమె విషయం తాగడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఎంఎల్ఏతో పాటు ఆయన అనుచరుల పేర్లను ప్రస్తావిస్తూ ఆమె ఓ సూసైడ్ లేఖ సైతం రాశారు. ఈ సంఘటన ఢిల్లీతో పాటు మంచిర్యాల జిల్లాలోనూ తీవ్ర కలకలం రేపింది. ఎంఎల్ఏ చిన్నయ్య ఆర్థికంగా, లైగింక వేధింపులకు పాల్పడ్డారని ఢిల్లీలో జాతీయ మహిళా కమిషన్‌ను ఆమె ఆశ్రయిస్తూ న్యాయం చేయాలని నాలుగు రోజులుగా ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న శైజల్ శుక్రవారం విషం తాగడంతో ఈ ఘటన సంచలనానికి దారి తీసింది.

పలువురు పేర్లు ప్రస్తావిస్తూ సూసైడ్ నోట్

న్యాయమూర్తులు, పోలీసు ఉన్నతాధికారులు, తెలంగాణ ప్రభుత్వానికి తనగోడు వెళ్ళబోసుకుంటూ శైజల్ సూసైడ్ లేఖ ఒకటి రాశారు. ఎంఎల్ఏ చిన్నయ్య అనుచరులైన భీమాగౌడ్, చిల్లారపు సంతోష్, కుమ్మరి పోచన్న, కోసంకి కార్తీక్, అను ఈ నలుగురు సమాజిక మాధ్యమాల్లో తన ఫోటోలను మార్ఫింగ్ చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని, ఇందుకు మానసికంగా కుమిలిపోతున్న తాను న్యాయం జరగడం లేదని, ఆత్మహత్య యత్నానికి పాల్పడుతున్నట్లు లేఖలో స్పష్టం చేశారు. తాను చనిపోయాకనైనా తనకు న్యాయం జరగాలని న్యాయమూర్తులను ఆ లేఖ ద్వారా వేడుకున్నారు.

ఐదారు నెలల నుండి సమసిపోని వివాదం

బెల్లంపల్లి ఎంఎల్ఏ దుర్గం చిన్నయ్యకు ఆరిజన్ కంపెనీ ప్రతినిధులకు మధ్య ఐదారు నెలల నుండి వివాదం కొనసాగుతున్నది. భూమి విషయంతో పాటు ఆర్థికంగాను చిన్నయ్య తమను మోసం చేశారని కంపెనీ ప్రతినిధుల ఆరోపించారు. లైంగిక వాంఛ తీర్చడానికి అంగీకరించకపోవడంతో కక్ష్య సాధింపు చర్యల్లో భాగంగా తప్పుడు కేసులు బానాయించి జైలు పాలు చేశారని కూడా వారు విమర్శిస్తున్నారు. ఈ వివాదం కాస్త చిలికి చిలికి గాలివాన అయినట్లు రాష్ట్ర ప్రభుత్వం వరకు వెళ్ళింది. తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ వాట్సాప్ చాటింగ్, వీడియో క్లిప్పింగ్‌లను సైతం శైజల్ మంచిర్యాల పాత్రికేయులకు సోషల్ మీడియా ద్వారా పంపించింది. మంత్రి కెటిఆర్‌కు సైతం ట్విట్టర్ ద్వారా తను గోడు వెళ్ళబొసుకుందని ఆరిజన్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

## ఎరుకుల కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** ఎరుకుల కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని తెలంగాణ ఎరుకుల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కేంసారం తిరుపతి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సిసిసిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎరుకుల ప్రజల ఆర్థిక సంక్షేమాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని పేర్కొన్నారు. పందులను చంపి వేసిన కుటుంబాలను గురించి పందులపై ఆధారపడి జీవనాధారం కొనసాగిస్తున్న కుటుంబాలకు మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిపై వివిధ శాఖలలో ఎరుకుల కుటుంబాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని అన్నారు. జిల్లాలోని మున్సిపల్ పరిధిలో ఏదైతే ప్రభుత్వం డబుల్‌బెడ్ రూం ఇండ్లు కట్టించి ఇస్తుందో అందులో ఎరుకుల కులస్తులకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కోన్నారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రత్యేక స్వయం ఉపాధి పథకాలను అమలు చేయాలని అన్నాడు. గిరిజన బంధు పథకంలో ముందుగా ఎరుకల కులస్తుల పేరు నమోదు చేసి, ప్రతి ఎరుకల కుటుంబానాకి రూపాయాలు 10 లక్షలు అందజేయాలన్నారు. రాజకీయంగా, సామాజికంగా ఎరుకుల కులస్తులకు ప్రత్యేక ఎరుకల ఫేడరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలన్నారు. ఏకలవ్యుని స్ఫూర్తితో ఎరుకుల హక్కుల సాధన కోసం యువతి, యువకులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉండాడి ఎల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్యాల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రజిత, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఉండాడి రవి, జిల్లా నాయకులు ఉండాడి అశోక్, ఉండాడి రాకేస్, ఉండాడి నగేష్, కేంసారం సమ్మయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు పల్లె పల్లెన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ ఏడాది దశాబ్ది ఉత్సవాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం 21 రోజుల పాటు ఈ వేడుకలు జరపాలని నిర్ణయించింది. దశాబ్ది వేడుకలలో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పతాకావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్ధన్,ఎస్పీ డి. ఉదయ్ కుమార్, ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం పని చేస్తున ప్రజాప్రతినిధులకు, వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఖానాపూర్ మండలం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా ఉత్సవాలు జరిగాయి. ఈమేరకు శుక్రవారం ఖానాపూర్ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యాంనాయక్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగురవేసి, ఉత్సవాలను ప్రారంభించారు. తెలంగాణ చౌక్‌లో మున్సిపాలిటి కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయం, మండల విద్యా వనరులు, మార్కెట్ కమిటి, తహసిల్దార్ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. ఆమెవెంట మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ ఖలీల్, మార్కెట్ కమిటి చైర్మెన్, వైస్ చైర్మెన్ పుప్పాల శంకర్, గొర్రె గంగాధర్, ఎంపిపి మోహిత్, కౌన్సిలర్ సంతోష్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

**బోథ్ :** బోథ్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని



జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ రుక్మన్ సింగ్ పాల్గొన్నారు.

**పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి పట్టణంలో గాంధీ విగ్రహం వద్ద జెండా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మాజీ ఎంఎల్ఏ చింతకుంట విజయరమణారావు హాజరై గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితో నిరుద్యోగ సమస్య తీరుందని అనుకుంటే పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలోకి కూరుకపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భూషణవేని సురేష్‌గౌడ్, మండల అధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య, కౌన్సిలర్స్ భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



**నస్పూర్ :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత సింగరేణి సంస్థ అనేక రకాలుగా అభివృద్ధి చెందిందని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నస్పూర్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి, జీఎం కార్యాయలం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జీఎం కార్యాలయం అవరణలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత అనేక విధాలుగా అభివృద్ధి చెందిందని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధాకుమారి సంజీవరెడ్డి, ఇంచార్జీ ఎస్‌వోటూ జీఎం గోపాల్ సింగ్, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు అబ్దుల్ ఖాదీర్, ఏరియా ఇంజనీర్ పి.రమేష్ బాబు, ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.



**వేమనపల్లి :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం అవరణలో ఎంపిపి కోలి స్వర్ణలత ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించి జాతీయ జెండా ఆవిష్కరించారు. వైస్ ఎంపిపి ఆత్రం గణపతి, పిఎసిఎస్ చైర్మన్ కిసాన్‌రావు, స్థానిక సర్పంచ్ మధుకర్, ఎంపిడివో అల్లూరి లక్ష్మయ్య, తాహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపిఓ శ్రీపతి బాపురావు, ఎపివో సత్యప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.



**సుల్తానాబాద్ :** రైతు సంక్షేమం ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ బుర్ర మౌనిక శ్రీనివాస్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ అన్నేడి మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వలస నీలయ్య, పొన్నం చంద్రయ్యగౌడ్, ఎండి.సర్వర్, ఒజ్జ సంపత్, కుమార్, ముత్యాలు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.



**సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని హాలో గవర్నమెంట్ శాఖలకు చెందిన ఆఫీసుల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవం సందర్భంగా ఎంపిడివో ఆఫీసులో జెండాను ఎగురవేశారు. స్థానిక తాహసీల్దార్ కార్యాలయంలో పోలీసుల చేత గౌరవ వందనం స్వీకరించిన అనంతరం తాహసీల్దార్ రియాజ్ అలీ జాతీయ పతాకం ఎగురవేశారు. స్థానిక కోర్టు అవరణలో న్యాయమూర్తి రవికుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. పలు ఆఫీసులలో జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి నీరటి రేఖ, మండల్ కోఆప్షన్ సభ్యుడు కిజార్ హుస్సేన్, నాయకులు అఖిల్, నీరటి సత్యనారాయణ, వార్డు సభ్యులు ఇఫ్తాత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



**శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఆర్కే7 గనిపై శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గని ఆవరణలో మేనేజర్ సాయి ప్రసాద్, ఆర్కే7 ఏజెంట్ కార్యాలయం నందు గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు ఘనంగా నిర్వహించారు. గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు, మేనేజర్ సాయిప్రసాద్ వారి కార్యాలయం ఆవరణ యందు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి రవిశంకర్, గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి మేండే వెంకటి, కార్యదర్శి అశోక్, అండర్ మేనేజర్ లు రవీందర్, వెంకట్ రామ్, రవితేజ, లక్ష్మన్, ఫిట్ ఇంజనీర్ ప్రవీణ్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీర్‌లు సుధీర్ రెడ్డి, తోట రమేస్, టిబిజికెఎస్ అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్, ఏఐటియుసి డిప్యూటి కార్యదర్శి కె.వీరభద్రయ్య పాల్గొన్నారు.

**సిరిసిల్ల :** తంగాళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్ట్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కృషి

## మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి దిక్సూచిగా నిలిచాయని రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవ వేడుకలను పురస్కరించుకొని రంగధాంపల్లి చౌరస్తాలో అమరవీరుల స్థూపానికి , ముస్తాబాద్ చౌరస్తాలో జయశంకర్ విగ్రహానికి మంత్రి హరీష్‌రావు పూల మాల వేసి ని వాళ్లు అర్పించారు. ఆనంతరం సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మంత్రి హరీష్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సారధ్యంలో పద్నాలగేళ్ల పోరాటం, తొమ్మిదేళ్ల సంకల్పంతో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించిందన్నారు. సిద్దిపేట జిల్లా ఏర్పాటుతో పాలనపరమైన సంస్కరణలతో ప్రజాప్రయోజనాలకు మ రింత ఊతమిచ్చినట్లుయిందన్నారు. గజ్వేల్, హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్లు కొత్త మండలాలు. కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకోవటం జరిగిందన్నారు. ప్రపంచంలో అతి పెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టు కాళేశ్వరంలో భాగంగా జిల్లాలో రంగనాయక్ సాగర్, కొమురవెల్లి మల్లన్నసాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ గోదావరి జలాలను తీసుకొచ్చి గ్రామాల్లో దుర్భిక్షాన్ని పారదోలినట్లు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా 2లక్షల 18వేల కనెక్షన్లు ఇచ్చి ఇంటింటీకి స్వచ్ఛమైన మంచినీటి సరఫరా చేయటం జరిగిందన్నారు. గొల్లకుర్మల రెండో విడుతలో 17వేల మందికి గొర్రెల పంపిణీ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. స్వంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం త్వరలో గృహలక్ష్మి పథకం ద్వారా 3లక్షల సహాయాన్ని ప్రభుత్వం తరుపున అందచేస్తామన్నారు. స్వరాష్ట్రంలో పల్లెలు సర్వాతోముఖాభివృద్ధి సాధించాయని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ర్యాంకుల్లో 499 గ్రామాలు అగ్రస్థానం దక్కించుకోవటం ఇందుకు నిదర్శనమన్నారు. సిద్దిపేట, గజ్వేల్ మున్సిపాల్టీలో భూగర్భ డ్రైనేజీ పనులు తుదిదశకు చేరుకోగా చేర్యాల, దుబ్బాక. హుస్నాబాద్ మున్సిపాల్టీల్లో పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. హరితహారంలో జిల్లాలో 13.7 శావతం పచ్చదనం విస్తరించిందన్నారు. పేదలకు కార్పోరేట్ వైద్యం అందించటమే ధ్యేయంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో తీసుకొచ్చినట్లు తెలిపారు. విద్య, విద్యుత్, పర్యాటక శాంతిభద్రతల రంగాల్లో జిల్లా ఘననీయమైన అభివృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు. అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో జిల్లా సర్వతోముఖాభివృద్ధి సాధ్యమైందని మంత్రి హరీష్‌రావు తెలిపారు.

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. ఆనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులకు మంత్రి హరీష్‌రావు సన్మానించారు. ఈకార్యక్రమంలో జడ్పి చైర్మన్ రోజా శర్మ, కలెక్టర్ ప్రశాంత్. జీవన్ పాటిల్, పోలీస్ కమిషనర్ శ్వేత, ఎంఎల్‌సి ఫారుఖ్‌హుస్సేన్, ఎంఎల్ఎ సతీష్‌బాబు, మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/చింతపల్లి :** పాలకులు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలవల్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని భారతకమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) జాతీయసమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మోదుగుల మల్లేపల్లి గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు చేపూరిబాలయ్య స్మారక స్థూపాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సంతాప సభలో ఆయన ప్రసంగించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలను ఏర్పాటు చేసేందుకు సరైన సంఖ్యాబలం లేకున్నా ఎంఎల్ఎలను సంతలో పశువులలాగా కొని దొడ్డిదారిన ప్రభుత్వాలను ఏర్పాటు చేయటం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. మోడీ పాలనలో రాజ్యాంగ ధ్వంసానికి కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ్మారెడ్డి, అందోజు రవీంద్రచారి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మాజీ ఎంఎల్ఎ ఉజ్జిని యాదగిరిరావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఆర్ అంజయ్యనాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహ్మా, సర్పంచ్ మర్ల ప్రేమలత వెంకటయ్య, సిపిఐ సీనియర్ నాయకులు వి యుగెంధర్‌రావు, సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, పాండు రంగారావు, చేపూరి వెంకటేశ్వర్లు, శేఖరాచారి, శంషుద్దిన్, శ్రీకాంత్, బుచ్చయ్య, దశరథ, వీరయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షల మేరకు పాలన తప్పనిసరి: నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/నల్లగొండ :** నీళ్లు నిధులు నియామకాలు తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడి సాధించుకున్న త్యాగాల తెలంగాణలో ప్రజల ఆకాంక్షల మేరకు పాలన సాగాలని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతుందని ఆరోపించారు. విభజన చట్టంలో ఉన్న ఏ ఒక్కటి అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది కాలం అవుతున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏ ఒక్క ప్రాజెక్టు కూడా జాతీయ ఇవ్వకపోగా కృష్ణానది జలాలుపై గెజిట్ తీసుకురావడం సిగ్గు చేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్, నరసింహ, గిరి రామ , పట్టణ కార్యదర్శి గాదపాక రమేష్, సిపిఐ నాయకులు లెనిన్, యూసూఫ్ మదార్, పద్మ పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు



## మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

**ప్రజాపక్షం/ సూర్యాపేట ప్రతి నిధి :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరించిన తొమ్మిదేళ్ళల్లో రూ. 34వేల కోట్లతో సూర్యాపేట జిల్లా సమగ్రాభివృద్ధి జరిగిందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సిఎం కేసిఆర్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వే యడం జరిగిందన్నారు. విద్య, వైద్య రం గాల్లో విప్లవాత్మక మార్పులతో పాటు విద్యుత్ రం గంలో సంచనల విజయాలు సా ధించామని చెప్పారు. శుక్రవారం తె లంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించి న వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సి ఎం కేసిఆర్ తీసుకున్న స ంచనాత్మకమైన నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్రం యావత్ భారతదేశానికే రో ల్ మోడల్‌గా నిలిచిందన్నారు. 13.2 శాతానికి రాష్ట్ర వృద్ధి రేటు పె రిగిందన్నా రు. దేశ జిడిపి వృద్ధి రేటు 10.02 శాతానికి తగ్గిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్ర పంచ ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలోకి నె ట్టిన ఆ కుదుపు నుండి తెలంగాణ అనతి కాలంలోనే బయటపడి సుస్థిరంగా ము ందుకు సాగుతుందన్నారు. జిల్లాలో 19 గురుకులాలు, 2 డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను పూలమాలలు వేసి శాలువాతో సత్కారించారు. 382 స్వయం సహాయ సంఘాలకు రూ. 18కోట్ల 54 లక్షలు, స్త్రీ నిధి కింద 659 సంఘాలకు రూ. 13 కోట్ల 14లక్షలు, మెప్మా ఆధ్వర్యంలో మహిళ సంఘాలకు రూ. 12 కోట్ల 23లక్షల చెక్కు లను అందజేశారు. దీనికి ముందు ఆయన వివిధ శాఖల శకటాలను ప్రదర్శనను తిలకించి అనంతరం బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగంధర్‌రావు, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, ఎస్‌పి రాజేంద్రప్రసాద్ అధికారులు పాల్గొన్నారు.

# ఒడిశాలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

పక్కనున్న పట్టాలపై పడటంతో ఎదురుగా వస్తున్న యశ్వంత్ పూర్ నుండి హావ్ దా కు వెళుతున్న ఎక్స్‌ప్రెస్ ఆ బోగీలను ఢీ కొట్టడంతో మరో నాలుగు బోగీలు పట్టాలు తప్పాయి. కోల్‌కతా సమీపంలో షాలిమార్ స్టేషన్‌లో బయలు దేరిన తరువాత కోరమాండల్‌కు ఈ ప్రమాదం జరిగింది. పెద్ద సంఖ్యలో అంబులెన్స్‌ను ఆ ప్రదేశానికి చేరుకున్నాయని, గాయపడినవారిని సోరో కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారని అధికారులు చెప్పారు. ప్రమాదం దృష్ట్యా ఆ మార్గంలో వస్తున్న రైళ్ళను దారిమళ్ళిస్తున్నారు. ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలించేదుకు పెద్ద సంఖ్యలో బస్సులు కూడా అక్కడికి చేరుకున్నారు. రైల్వే ఉన్నతాధికారులలు సహాయ చర్యలు పర్యవేక్షిస్తున్నారు. తక్షణం సహాయ కార్యక్రమాల్లో పాల్గొనవలసిందిగా ఒడిశా వైపరీత్యాల సత్వర నివారణా బృందాలు (ఒడిఎఎఫ్)కు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రమాదం గురించి తెలియడంతో ఒడిశా ముఖ్యమంత్రి పట్నాయక్ విచారం వ్యక్తం చేశారు. తక్షణ సహాయ చర్యలకు ఆదేశించారు. శనివారం ఉదయం ఘటనాస్థలికి వెళ్ళి ప్రత్యక్షంగా పరిస్థితిని సమీక్షిస్తానని ఆయన అన్నారు. అవసరమైనవారు బంగాల్‌లోని హెల్ప్‌లైన్ నెంబర్లు 033–2214 3526, 033–2253 5185 నెంబర్లకు ఫోన్ చేయవచ్చు.
























Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : K Sreenivas Reddy,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com



ఎప్పుడు పిలిచినా
తెలంగాణకు వస్తా



కార్మిక హక్కులు
హరించబడుతున్నాయి


ప్రజాపక్షం
మహానగరి
హైదరాబాద్ | శనివారం | 03 జూన్, 2023 | 9


## సివిల్స్ కోచింగ్‌కు త్వరలో నోటిఫికేషన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన(ఎస్‌సి) తెలంగాణ రాష్ట్ర స్టడీ సర్కిల్‌లో 2023–2024 సంవత్సరానికి సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ కోచింగ్‌కు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. శుక్రవారం ఆయన సివిల్స్ ఆశావహులను ఉద్దేశించి మాట్లాడారు. హైదరాబాద్‌లో ఉన్న తెలంగాణ స్టడీ సర్కిల్‌లో ఈ సంవత్సరం కోచింగ్‌కు 100మందిని రాతపరీక్షకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతితో పది నెలల కోచింగ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. 75 శాతం సీట్లు షెడ్యూల్డ్ కులాల వారికి కేటాయించగా, 15శాతం వెనకబడిన తరగతుల వారికి, 10శాతం షెడ్యూల్ తెగల వారికి కేటాయించడం జరిగిందని వివరించారు. ఆశావహులైన పట్టభద్రులు రాష్ట్ర స్టడీ సర్కిల్‌లో ప్రవేశం పొందేందుకు సిద్ధంగా ఉండాలని, ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయకార్యదర్శి స్టాలిన్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అమరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయకార్యదర్శి స్టాలిన్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సికింద్రాబాద్ అడ్డగుట్టలోని పార్టీ ఆఫీస్ ఎదుట జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి స్టాలిన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి కాంపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ సికింద్రాబాద్ నియోజకవర్గం సహాయ కార్యదర్శి కొమరెల్లి బాబు, అడ్డగుట్ట పార్టీ కార్యదర్శి పాకాల యాదగిరి, తార్నాక పార్టీ కార్యదర్శి షేక్ లతీఫ్, నాయకులు ఎస్‌కె.ఖాజామియా, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గౌరీనాగరాజు, కార్యదర్శి శంకర్, ఖాసీమ్, అజీముద్దీన్, రామస్వామి పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలు నేరవేర్చాలి




సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జంగయ్య

**ప్రజాపక్షం/రాజేంద్ర నగర్ :** తెలంగాణలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికి తెలంగాణలో మరో ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శుక్రవారం రాజేంద్ర నగర్ బుద్వేల్‌లోని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం వద్ద తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో భూస్వాముల, దొరల పాలన కోనసాగుతుందని,( పభుత్వ భూములను దోచుకోవటం తప్ప ఏఒక్క పేదవాడికి భూమి ఇచ్చిన దాఖాలాలు లేవని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ కంట్రోల్ కమిషన్ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్‌రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, సయ్యద్ అఫ్సర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.కిషోర్,నీలమ్మ, వనంపల్లి జైపాల్‌రెడ్డి, నర్రగిరి, బాబురావు, రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ సిబ్బందికి పతకాలు



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు సిబ్బందికి సైబరాబాద్ సిపి ఆఫీసులో శుక్రవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. స్టీఫన్ రవీంద్ర పోలీస్ సేవా పతకాలను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విశిష్ట సేవలందించిన పోలీసులకు ప్రభుత్వం పతకాలను ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రజా రక్షణ, విధి నిర్వహణలో అసామాన్యమైన ప్రతిభను కనబర్చిన పోలీస్ సిబ్బందికి గుర్తింపునిచ్చేందుకు ప్రభుత్వం సేవా పతకాలను ఇస్తుందన్నారు. కార్యక్రమం జాయింట్ సిపి ట్రాఫిక్ నారాయణ్ నాయక్, డిసిపి అడ్మిన్ యోగేష్ గౌతమ్, సైబర్ క్రైమ్స్ డిసిపి రితి రాజ్,షీ టీమ్స్ డిసిపి నితికా పంత్, రాజేంద్రనగర్ అడిషనల్ డిసిపి రష్మీ పెరుమల్, ఈఓడబ్ల్యు డిసిపి కవిత, మాదాపూర్ ఇన్ చార్జ్ డిసిపి శ్రీనివాస రావు రావు , శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి,రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి, బాలనగర్ డిసిపి శ్రీనివాసరావు,మేడ్చల్ డిసిపి శ్ సందీప్, ఏడిసిపిలు,ఏసిపి లు,సిఏఓ అడ్మిన్ గీత, ఇన్స్పెక్టర్లు,పాల్గొన్నారు.

## వీరుల పోరాట ఫలితమే రాష్ట్రం



**ప్రజాపక్షం /హైదరాబాద్ :** ఎందరో వీరుల పోరాటం, ప్రాణత్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరూ రాష్ట్ర అభివృద్ధికి పునరంకితులై అన్ని రంగాలలో హైదరాబాద్ జిల్లాను అగ్రభాగాన నిలిపేందుకు తమ వంతు సహకారాన్ని అందజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ సూర్యలత, డిప్యూటీ కలెక్టర్లు సంగీత, సంతోషి,కుమారి, సిపిఓ సురేందర్, జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి.కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

అకస్మాత్తుగా కారు డోరు తెరిచిన డ్రైవర్

## బైక్‌పై వస్తున్న చిన్నారి మృతి

**ప్రజాపక్షం/న్యూస్ నెట్‌వర్క్ :** కారు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఓ రెండేళ్ల చిన్నారి మృతి చెందింది. ఈ ఘటన ఎల్‌బినగర్ ప్రాంతంలో చోటుచేసుకుంది. నడిరోడ్డుపై సడన్ గా డ్రైవర్ కారు డోర్ ఓపెన్ చేయడంతో బైక్ పై వెనుక నుండి వస్తున్న శశిరేఖ, సయ్యద్ దంపతులతో పాటుగా చిన్నారి ధనలక్ష్మి ఆ కారు డోర్ తాకి కింద పడిపోయారు. ఈ ఘటనలో చిన్నారి ధనలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా శశిరేఖ పరిస్థితి మాత్రం విషమంగా ఉంది. ఈ ఘటన జరగడంతో డ్రైవర్ కారును అక్కడే వదిలేసి పరారయ్యాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల సూర్యపేట జిల్లాలో కూడా ఓ చిన్నారి డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా చనిపోయింది. బొజ్జగూడెం గ్రామంలో పెళ్లి జరుగుతుండగా పెళ్లి వేడుకల్లో జరుగుతున్న బరాత్ ను చూసేందుకు బాణోతు ఇంద్రజ (9) అనే చిన్నారి కారు కిటికీలో నుంచి తల బయటకు పెట్టింది. అయితే డ్రైవర్ శేఖర్ దీనిని గమనించకుండా కారు విండో గ్లాస్ ను పైకి ఎత్తాడు. దీంతో అందులో చిన్నారి మెడ ఇరుకోవడంతో ఊపిరాడక అక్కడికక్కడే చనిపోయింది

# దశాబ్ది ఉత్సవాల్లో సబ్బండవర్గాల భాగస్వామ్యం

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలల్లో సబ్బండవర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సబితా ఇంద్రారెడ్డికి రాచకొండ పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మంత్రి ప్రసంగిస్తూ స్వరాష్ట్రంలో తొమ్మిదేళ్ల సూపరిపాలనను దిగ్విజయంగా పూర్తి చేసుకుని, పదవ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న "దశాబ్ది" ఉత్సవా



ల్లో సబ్బండవర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే కెసిఆర్ ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర అభివృద్దే అమరులకు అసలైన నివాళి అని తెలిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని మంత్రి వివరించారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను పలుకరిస్తూ,అమరవీరుల కుటుంబాలను మంత్రి సత్కరించారు. ప్రభుత్వం




అన్నివిధాలుగా అండగా నిలుస్తుందని మంత్రి భరోసా కల్పించారు.జిల్లా జీవన జ్యోతి మహిళ సమాఖ్యకు రూ.59 కోట్ల 22 లక్షల, 17 కోట్ల చెక్కులను మంత్రి అందజేశారు.ఆర్థిక పునరావాస పథకంలో భాగంగా ఒక్కొక్కరికి యాభై వేల రూపాయల చొప్పున ఏడుగురు ట్రాన్స్ జెండర్ల అందజేశారు. గిరిజన సంక్షేమ శాఖ తరపున పాండుకు వాహనం అందించారు. కులాంతర వివాహం చేసుకున్న రెండు జంటలకు సోషల్ వెల్ఫేర్ శాఖ తరపున చెక్కులను మంత్రి అందజేశారు.

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆమనగల్, తలకొండపల్లి, కడ్తాల్, శివరాంపల్లి, ప్రభుత్వ పాఠశాలల నుండి, స్టేట్ హోమ్ నుండి వచ్చిన చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరింపజేశాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులకు మంత్రి మెమోంటోలను అందజేశారు. వేడుకల్లో ఇబ్రహింపట్నం ఎంఎల్‌ఏ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్లు తిరుపతిరావు, ప్రతిక్ జైన్, ట్రైనీ కలెక్టర్ కధీరవన్ ఫళని డిఆర్‌ఓ హరిప్రియ, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ వెంకటచారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణరెడ్డి, కలెక్టరేట్ ఏఓ ప్రమీల రాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే సిఎం కెసిఆర్ లక్ష్యం

ఎంఎల్‌ఏ అంజయ్య యాదవ్

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** బంగారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని, ఆ దిశగా వడి వడిగా అడుగులు వేస్తున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వివరించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోకి టిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంతోపాటు మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి ఖాజా ఇద్రీస్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతం అలపించారు. షాద్‌నగర్ వ్యవసాయ శాఖ ఎడి కార్యాలయం వద్ద ఎడి రాజారత్నం, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నాగమణి, ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ఆర్‌డిఓ రాజేశ్వరీ, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ నవీన్‌కుమార్, ఏసిపి కార్యాలయం వద్ద ఏసిపి కుషాల్కర్, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మెన్ కొందూటి నరేందర్, గ్రంథాలయం వద్ద చైర్మెర్ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, వార్డుల్లో కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయం వద్ద చైర్ పర్సన్ మన్నె కవిత నారాయణ






యాదవ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద సతీష్‌కుమార్, సురేందర్‌లు జాతీయ జెండా ఎగురవేశారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి జాతీయ జెండాను ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఎగురవేశారు. తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.

**కొత్తూరు:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం కొత్తూరు మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో, కొత్తూరు మున్సిపాలిటిల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపిపి శోభ లింగం నాయక్, కొత్తూరు మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ జాతీయ



జెండాను ఎగురవేశారు. అదే విధంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను అధికారులు ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శరత్‌చంద్రబాబు, జడ్పిటిసి సభ్యురాలు ఎమ్మెల శ్రీలత సత్యనారాయణ, తహశీల్దార్ రాములు, వ్యవసాయ శాఖ ఎఓ గోపాల్ పాల్గొన్నారు. కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రాలతోపాటు వివిధ గ్రామ పంచాయతీల వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. మండల కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిపిలు సన్‌వల్లి యాదమ్మ, జంగయ్య, జడ్పిటిసిలు ఎదిరరాగమ్మ, బంగారు స్వరూప రాములు, వైస్ ఎంపిపి రాజేష్ పటేష్, మండల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, సయ్యద్ హాఫీజ్ పాల్గొన్నారు.

**హయత్ నగర్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భ దినోత్సవం సందర్భంగా శుక వారం మన్సూరాబాద్ చౌరస్తాలో ఆడివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి అధ్వర్యంలో జరిగిన కార్యక్రములో జాతీయ జెండను మాజీ కార్పొరేటర్ కొప్పుల విట్టల్ రెడ్డి,పార్టీ జెండను జక్కిడి మల్లారెడ్డి లు ఆవిష్కరించారు. అనంతరం ఎల్ బి నగర్ చౌరస్తాలో అమరవీరుడు శ్రీకాంతచారి, తెలంగాణ సిదంతకర్త జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాలవెసి ఘనంగా నివాళులు అర్పించారు. హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి నూతన వార్డు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఇందిరా, బండారి భాస్కర్ పారంద మహేష్, సంఘీ అశోక్ , గోవింద చారి, ఎర్ర ప్రేమ్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నార్సింగి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలను రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని నార్సింగి, మణికొండ, శంషాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్లు రేఖ యాదగిరి, కస్తూరి నరేందర్ ,సుష్మా మహేందర్‌రెడ్డిలు అధికారులతో కలిసి జాతీయ





జెండానుజాతీయ జండాను ఆవిష్కరించారు. కోకాపేట్ 5వ వార్డు కౌన్సిలర్ శివారెడ్డి ఐదో వార్డులో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ గౌడ్ ,నార్సింగి వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, మణికొండ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ నార్సింగి మున్సిపల్ కమిషనర్ సత్య బాబు, మణికొండ మున్సిపల్ కమిషనర్ పాల్గుణ కుమార్ పాల్గొన్నారు.

**ఎల్బీనగర్ :** ఎంతో మంది ప్రాణత్యాగాలు చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారని మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి అన్నారు. అనంతరం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విఠల్ రెడ్డి, మల్లారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చౌరస్తాలోని శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జక్కిడి రఘువీర్ రెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్ యాదవ్, నర్రి వెంకన్న, రుద్ర యాదగిరి, సిద్ధగొని జగదీష్ ప్రసాద్ గౌడ్, బాలరాజ్ గౌడ్, రామ్ కోటి, ఇరిగి రమేష్, ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**మహేశ్వరం :** తెలంగాణ అవతరణ దినోత్సవం శుక్రవారం మహేశ్వరం మండలంతో పాటు తుక్కుగూడ మున్సిపాలిటిలో ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు గ్రామపంచాయతీలు బ్యాంకులు పోలీస్‌స్టేషన్ కోర్టు ఆర్టిసి డిపో గురుకుల వసతిగృహాలు వివిద పార్టి కార్యాలయాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి కె.రఘుమారెడ్డి,వైస్ఎంపిపి ఆర్.సునితాఅంద్యానాయక్, పార్టి అధ్యక్షులు ఎ.రాజునాయక్ జె.లక్ష్మ య్య తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కమీషనర్ బి.వెంకట్‌రాంనాయక్,కౌన్సిలర్లు బి.రవి నాయక్. ,వివిద గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసి వార్డు



సభ్యులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

### దేశ చరిత్రలోనే తెలంగాణకు ఘన చరిత్ర

**వనస్థలిపురం:** దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రంకు ఘనమైన చరిత్ర ఉందని బిఎన్‌రెడ్డి నగర్ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని సామ నగర్ చౌరస్తాలో సిబిఐ కాలనీలో కాలనీ అధ్యక్షులు మువ్వ సతీష్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్నాటి అనిల్ చౌదరి, చేనేత విభాగం అధ్యక్షులు రాపోలు తిరుమలేశ నేత, రాఘవేందర్ రావు, సువర్ణరెడ్డి, శ్రీనివాస్, నరేందర్ గౌడ్, శివశంకర్, పోడుల రాంబాబు, రాజు యాదవ్, దుర్గ ప్రసాద్, జగన్మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శివకుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





**యాచారం:** యాచారం మండలంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి కొప్పు సుకన్యభాష, తహశీల్దారు కార్యాలయంపై డిప్యూటి తహశీల్దారు ప్రవీణ్,వ్యవసాయ శాఖ కార్యాలయంపై సందీఫ్, సహకార సంఘం కార్యాలయంపై చైర్మెన్ రాజేంధర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌పై సిఐ లింగయ్య, విద్యుత్ శాఖ కార్యాలయంపై ఎఈ సందీప్.ప్రభుత్వ అసుపత్రిపై డాక్టర్ రాజ్యలక్ష్మి , వివిధ గ్రామాల్లో సర్పంచ్‌లు, జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ విజయలక్ష్మి , వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**యాచారం :** యాచారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అసుపత్రిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యసిబ్బంది బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని అలపించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మౌనిక, డాక్టర్ లలిత, వైద్య శాఖ సూపరు వైజర్లు , ఎన్ఎన్ఎంలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం కుటుంబపాలనలో బందీ అయింది

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చింది సోనియమ్మ

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

చల్లా నరసింహారెడ్డి

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** ఎంతోమంది పోరాడి, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ పాలనలో బంది అయిందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మందమల్లమ్మ చౌరస్తాలోని డిసిసి కార్యాలయం ముందు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇచ్చిన తల్లిగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐఎన్‌టియుసి కార్యదర్శి జితేందర్‌రెడ్డి, పిసిసి మెంబర్ దేప భాస్కర్‌రెడ్డి, దండెం రాంరెడ్డి, సామిడి గోపాల్‌రెడ్డి, మీర్పేట్ కార్పొరేటర్లు చల్లా బాల్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, దేవగొని కృష్ణ, ఎరుకల వెంకటేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.






సోనియమ్మకు రుణపడి ఉంటుంది

ఎల్‌బి నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాంరెడ్డి

**ఎల్‌బినగర్ :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మల్రెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎల్బీనగర్‌లోని ప్రతి డివిజన్ పరిధిలో జెండా ఎగురవేసి, దిల్‌సుఖ్‌నగర్‌లోని రాజీవ్ చౌక్ వద్ద సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

### శ్రీకాంతచారి విగ్రహానికి నివాళి

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎల్బీనగర్ చౌరస్తాలో మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో టిపిసిసి నాయకులు గజ్జి భాస్కర్ యాదవ్, డిసిసి కార్యదర్శి ఎర్రబెల్లి సతీష రెడ్డి, భరత్ యాదవ్, కళ్లెం నర్సింహారెడ్డి, గాంధీ



నాయక్, చందు నాయక్, స్వామి గౌడ్, తందు శ్రీనివాస్ యాదవ్, గుంటి సైదులు, బుద్ద సత్యనారాయణ, శశిధర్, మల్లారపు శ్రీనివాస్, పెంటయ్య, బుంగ్గ రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**మహేశ్వరం :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, కాకి ఈశ్వర్ ముదిరాజ్, అల్లెకుమార్, ధశరత్‌నాయక్, పాండునాయక్, డి.రవి, తిరుపతయ్య, రాఘవేందర్‌రెడ్డి రవినాయక్, ఘంసీరాంనాయక్, సేవ్యనాయక్ పాల్గొన్నారు.

### పదేళ్ల పాలనలో చేసిందేమి లేదు

**కొత్తూరు:** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమి లేదని, అందినకాడికి దొచుకోవడమే పనిగా పెట్టుకున్నారని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేవేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, రాంరెడ్డి, సత్తయ్య, సిద్ధు గౌడ్, పాశం కృష్ణ, మల్లేష్, రాజేష్, మిథున్, అవినాష్, ఇమ్రాన్, అజీత్, అభిషేక్‌లు పాల్గొన్నారు.

**షాద్‌నగర్:** తెలంగాణ ఆవిర్భాభ దినోత్సవం సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడంతోపాటు జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనం సోనియా గాంధీదేనని, ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు ఒక్కసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వై.యాదయ్య యాదవ్, బాబర్‌ఖాన్, బాల్‌రాజ్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, చలివేంద్రంపల్లి రాజు, సింగిల్ విండో డైరెక్టర్ అంజి యాదవ్, సుదర్శన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ లక్ష్మణ్, లింగారెడ్డి గూడ అశోక్, అందె శ్రీకాంత్, బచ్చలి చిన్న నర్సింహ్మాలు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు అండగా ఉంటా



ప్రజాపక్షం/జడ్చర్ల : జడ్చర్ల నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడూ సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర మాజీ మంత్రి జడ్చర్ల ఎమ్మెల్యే డా.సి.లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సుమారు 40 మంది జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఒక్క జర్నలిస్టుకు ప్రతి నిరుపేదలకు అండగా ఉండడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ప్రతి ఒక్క జర్నలిస్టు నిజాన్ని నిర్భయంగా రాయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని గుర్తించి ప్రజలకు చెరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు జేఏసి కన్వీనర్ రవి శంకర్, జడ్పీవైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, కృష్ణ, శ్రీనివాసు, శశిధర్ రెడ్డి, అమృత్, మోహిస్, శేఖర్, శ్రీధర్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీకి ఏర్పాట్లు పూర్తి

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : 11న నిర్వహించే గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షకు నాగర్‌కర్నూల్ జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్‌సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో 19పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశామని ఈపరీక్ష కేంద్రాల్లో 5130మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షకేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనల మేర కు విద్యుత్, తాగునీరు, సిసికెమెరాలు తదితర సౌకర్యాలు పూర్తిచేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అ చ్చంపేట, కల్వకుర్తి పట్టణకేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చే య డం జరిగిందన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా భ ద్రత చర్యల మధ్యపరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప రీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు నిబంధనలను అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎ లాంటి పోటిపరీక్షలు రాయకుండా డిబార్ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## కొల్లాపూర్ అభివృద్ధే లక్ష్యం

ఎంఎల్‌ఎ బీరం హర్షవర్ధన్‌రెడ్డి



ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : రెండు సంవత్సాలు కరోన వచ్చిన సిఎం కెసిఆర్ నాయకత్వంలో కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టామని, కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యమని ఎంఎల్‌ఎ బీరంహర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో నూతన తహసీల్దార్ భవనాన్ని కోటి75లక్షల నిధులతో మరికల్ నుంచి నిధుల వ్యయంతో నిర్మాణ పనులకు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సహకారంతో నేషనల్‌హైవే 167 సోమశిల సిద్దేశ్వరం బ్రిజ్జిమంజూరు చేసుకున్నామని, పెద్దకొత్తపల్లి మండలం ఆర్థికంగాచాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గణేష్‌రావు, జడ్పిటిసి మేకలగౌరమ్మచంద్రయ్య, మండల సమన్వయ సమితి అధ్యక్షులు పి.నాగరాజు పాల్గొన్నారు.

**దశాబ్ది ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దాం**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను కొల్లాపూర్ నియోజకవర్గంలో అంగరంగవైభవంగా నిర్వహిద్దామని ఎంఎల్‌ఎ బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. కొల్లాపూర్ ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

## విద్యుదాఘాతంతో ఒకరు మృతి

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : మండలపరిధిలోని దేవునితిర్మలాపూర్ గ్రామంలో విద్యుదాఘాతంతో గ్రామపంచాయతీ కార్మికులు ఒకరు మృతి చెందగా, ఇద్దరు గాయాలపాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేవునితిర్మలాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర తెలంగాణ రాష్ట్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. సాయంత్రం గ్రామపంచాయతీ కార్మికులు జాతీయ జెండా ఉన్న ఇనుప గొట్టమును తీస్తుండగా ప్రమాదవశాత్తూ ఒరిగి 11కెవి విద్యుత్‌వైర్‌మీద పడటంతో కేశంపేట రేణుక అక్కడికక్కడే మృతిచెందిందని, బొల్లెచిట్టెమ్మ, బిజినేపల్లి చిట్టెమ్మలు తీవ్రంగా గాయపడటంతో నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. మరింత సమాచారం తెలియాల్సి ఉన్నది.

## వృత్తే దైవంగా పనిచేయాలి



ప్రజాపక్షం/నారాయణపేట ప్రతినిధి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకుని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు ,సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీలు కె.సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సిఐ రవి బాబు, ఎస్‌బి సిఐ రామ్‌లాల్, ఆర్‌ఐలు డేవిడ్ విజయ్‌కుమార్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలి

ప్రజాపక్షం/నారాయణపేట ప్రతినిధి: కొటకోండ మండల కేంద్రంగా ప్రకటించాలని 2న 11 గంటలకు కొటకోండ భగత్ సింగ్ విగ్రహం నుండి బైక్ ర్యాలీని గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రారంభించారు. అంతకుముందు కొటకోండ గ్రామపంచాయితీ దగ్గర కొటకోండ మండల కేంద్రంగా ప్రకటించాని, రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. 24వ రోజు అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం నాయకులు కార్యకర్తలు దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ దీక్షలను గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. దాదాపు 500 బైక్‌లతో కొటకోండ నుంచి నారాయణపేట జిల్లా కేంద్రం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. అంబేద్కర్ చౌరస్తా బస్టాండు మీదుగా సెంటర్ చౌక్, బంగారు బజార్, పాత బస్టాండ్ అనంతరం తెలంగాణ చౌరస్తాకు చేరుకుని తెలంగాణ చౌరస్తాలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ జిల్లా కార్యదర్శి ఇంచార్జి సత్య యాదవ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిపిఎం జిల్లా నాయకులు బలరాం పాల్గొని ప్రసంగిస్తూ నారాయణపేట మండలంలో పెద్ద గ్రామమైన కొటకోండను తక్షణమే ప్రభుత్వం మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండు చేశారు. అన్ని రకాల అర్హతలు ఉన్న అనాధికారికంగా మండలంలో కొనసాగుతున్న కొటకోండను మండల కేంద్రంగా ఎందుకు ప్రకటిస్తాలేరని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. దీనికి ఎమ్మెల్యే సూటిగా సమాధానం ఇవ్వాలని డిమాండు చేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు కెంచీ శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ డివిజన్ కార్యదర్శి కే.కాశీనాథ్, మండల సాధన సమితి కో కన్వీనర్స్ యాదగిరి, ప్రవీణ్, చెన్నప్ప, ఎడ్ల రాజు, ప్రభంజన్ రావు, బాలకృష్ణ, బాలప్ప, బీఎస్పీ నాయకులు రాజు, కొటకోండ సర్పంచు జయలక్ష్మి, కొటకోండ ఎంపీటీసీ కె.సునీత, మాజీ ఎంపీటీసీ సరళ పాల్గొన్నారు.

# అన్ని విభాగాల్లో తెలంగాణ అభివృద్ధి

మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



ప్రజాపక్షం/వనపర్తి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఐడిఒసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు శాఖ వారి గౌరవ వందనం స్వీకరించి, అమరవీరులకు నివాళులర్పించి , జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ , జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి , జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... 9 సం.లలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించాని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభతరం అవుతున్నట్లు మంత్రి వివరించారు. జిల్లాలో వరి విస్తీర్ణం నీటిపారుదల విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ఆయిల్‌ఫామ్ సాగు చేస్తు 1027 మంది రైతులు 1823.3 హెక్టార్లలో 8 కోట్ల 11 లక్షల 11వేల వ్యయంతో మొక్కలు నాటడం , పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పంట రాయితీ కింద మొత్తం రూ.168 లక్షల 58 వేలు రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా 40వేల ఎకరాల ఆయకట్టుకు స్థిరీకరణ చేయడం జరిగిందని మంత్రి అన్నారు. జీవో నంబర్ 40 కింద 26 కోట్ల 32 లక్షల పరిపాలన అనుమతితో పది చెక్ డ్యాములలో ఎనిమిది చెక్ డ్యాముల నిర్మాణం పూర్తి చేసినట్లు మిగిలిన రెండు పురోగతిలో ఉన్నట్లు మంత్రి వివరించారు. అనంతరం పాఠశాల కళాశాల విద్యార్థులు బాల భవనం చిన్నారులచే ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన 15 స్టాల్స్‌ను ప్రదర్శనలను ముఖ్య అతిథులతో కలిసి మంత్రి ప్రారంభించి, తిలకించారు. స్టాల్స్ ప్రదర్శన వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

## రాష్ట్ర సంక్షేమమే ధ్యేయం

మహిళా కమిషన్ రాష్ట్ర చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి



ప్రజాపక్షం/నారాయణపేట ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో రైతు బీమా రైతు బంధు ఏర్పాటు చేసి రైతులలో నూతన ఉత్సాహం కలిగించినట్లు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా సబ్సిడీ కింద రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో రైతు వేదికలు నిర్మించినట్ల తెలిపారు. ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకం సూక్ష్మ సేద్య పథకం ఉద్యానవన అభివృద్ధి పట్టు పరిశ్రమ చేపట్టినట్లు తెలిపారు. ఇంకా నీటి పారుదల శాఖ ద్వారా మిషన్ కాకతీయ తో చెరువులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ రైతులకు 24 గంటల పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని పరిశ్రమలు పనిచేయడానికి విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వనజమ్మ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అనసూయపాల్గొన్నారు. అంతకుముందు అమరవీరుల స్థూపం వద్ద చైర్‌పర్సన్, ఎమ్మెల్యే, కలెక్టర్‌లు, ఎస్‌పి నివాళులు అర్పించారు.

# ప్రగతిశీల రాష్ట్రంగా తెలంగాణ



ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : తెలంగాణలో ప్రజలకు మెరుగైన పాలనకోసం పరిపాలన సంస్కరణలతో ఏర్పాటైన కొత్త జిల్లాలు, మండలాలతో పరిపాలన సౌలభ్యంప్రజల చెంతకు చేరిందని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఎ గువ్వలబాల్‌రాజు అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని పోలీస్‌పరేడ్ మైదానంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో ప్రభుత్వవిప్, అచ్చంపేట ఎంఎల్‌ఎ గువ్వలబాల్‌రాజు పాల్గొన్నారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం అమరుల స్తూపం వద్ద నివాళులర్పించి అమరవీరులకు పుష్పాంజలి ఘటించి జాతీయజెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వవిప్ గువ్వలబాల్‌రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, జిల్లాపరిషత్ చైర్మన్ శాంతకుమారి, ఎంఎల్‌ఎ మర్రిజనార్ధన్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు మనుచౌదరి, మోతిలాల్, అదనపు ఎస్‌పిలు భరత్, రామేశ్వర్, ఆర్‌డిఓ నాగలక్ష్మి , డిఎస్‌పి మోహన్‌కుమార్ పాల్గొన్నారు.





కల్వకుర్తి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను రాజకీయాలకు అతీతంగా నిర్వహించుకుందామని ఎంఎల్‌ఎ జైపాల్‌యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా ముందుగా పురపాలక సంఘం కార్యాలయంలో మండలపరిషత్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, ప్రభుత్వ ఆస్పత్రి వద్ద రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లోభాగంగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో చివరగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్‌చైర్మన్ ఎడ్మసత్యం, ఎంపిపి సామమనోహర, మార్కెట్‌చైర్మన్ విజయ్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కృష్ణయ్య, జడ్పిటిసి మేకలగౌరమ్మచంద్రయ్య, ఎంపిటిసిలు రవికుమార్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా ప్రధాన



న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు, ఇతర న్యాయమూర్తులు, హైకోర్టుబార్ కౌన్సిల్‌సభ్యుడు పి.హన్మంత్‌రెడ్డి, నాగర్‌కర్నూల్‌బార్ అసోసియేషన్ న్యాయవాదులు ,కోర్టుసిబ్బంది ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తి పి.మాధవి సైనికవందనం స్వీకరించి జాతీయ పతాకంను ఎగురవేశారు.

మహబూబ్‌నగర్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ జాతీయ జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు , సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ రాములు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేశ్ కుమార్, డీఎస్పీలు రమణారెడ్డి, లక్ష్మ ణ్, ఏఆర్‌డిఎస్‌పి శ్రీనివాసులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం



హర్షించదగ్గ విషయమని, ఎంతో మంది వీరుల త్యాగధనుల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నామని ఎంపీపీ కమలేశ్వర్‌రావు అన్నారు. మండలంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలను రైతు వేదికలను గ్రామ పంచాయతీలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఎగరవేసి తెలంగాణ సంబరాలను ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 21వరకు అన్ని రంగాల్లో అభివృద్ధిపై రోజుకో కార్యక్రమం చేపడుతున్నట్లు ఎంపీపీ కమలేశ్వర్‌రావు , తహసీల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో కథాలప్ప తెలిపారు.

వనపర్తి టౌన్ : అమరుల కుటుంబాలను ఆదుకోవాలని, ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలుపుకోవాలని ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగభృతి వెంటనే కల్పించాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు బొలెమోని రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి తెలుగుదేం పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య యాదవ్, నందిమల్ల శారద, అశోక్, దస్తగిరి, ఎండి గౌస్, నందిమల్ల రమేష్, వహీద్, ఆవుల శ్రీను, చిన్నయ్య యాదవ్, బాలు నాయుడు, ఖాధర్, కొత్త గొల్ల శంకర్, ఫరూక్ పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల ఫలితమే...

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్: అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ నర్వ రాష్ట్రంగా అవతరించిందని, గత తొమ్మిది ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రం వివిధ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని బిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్ కొనియాడారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం మహబూబ్‌నగర్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నాడు సబ్బండ వర్గాలు ఏకతాటిపై నిలిచాయని గుర్తు చేశారు. ఎందరో అమరుల త్యాగాలతో, సీఎం కేసీఆర్ దీక్షా దక్షతలతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో దేశానికే రోల్ మాడల్‌గా నిలిచిందని, అప్రతిహతంగా తన విజయాలను నమోదు చేస్తుందని తెలియజేశారు. తెలంగాణ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎంతో ప్రగతిని సాధించిందని ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.

### సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాపక్షం/మాగనూరు: జూన్ 2 తెలంగాణ 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు వాకిటి శ్రీహరి డిసిసి అధ్యక్షులు మక్తల్ నియోజకవర్గం నాయకులు సమన్వయంతో 2న ఉదయం 9 గంటలకు చౌరస్తాలో 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ చక్రపాణి రెడ్డి, ఉజ్జిల్లి కృష్ణయ్య పాల్గొన్నారు.



# రెండుకోట్ల ఎకరాల మాగాణ... తెలంగాణ

దండుగ అన్న ఎవుసం ఇప్పుడు పండుగైంది

ఎడేండ్లలో కోటి ఎకరాలకు పెరిగిన సాగు

రూ.లక్ష కోట్లకు వ్యవసాయ సంపద



ప్రజాపక్షం/ హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవసాయానికి పెద్దపీట వేసింది. కోటి ఎకరాలకు పైగా సాగునీరిచ్చింది. తెలంగాణ సా గు విస్తీర్ణాన్ని 2.16కోట్ల ఎకరాలకు పెంచగలిగింది. ఆధునిక సేద్య పద్ధతు లు, నాణ్యమైన విత్తనాలు, సకాలంలో ఎరువులను అందుబాటులోకి తీసుకురావడంతో పంట ఉత్పత్తి, ఉత్పదకతను అనేక రెట్లు పెంచింది. రైతు సంక్షేమంలో భాగంగా 27 లక్షల వ్యవసాయ మోటార్లకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నది. ఇందుకు ఏటా రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నది. విద్యుత్ సరఫరా వ్యవస్థను పటిష్టపరిచేందుకు ప్రభుత్వం రూ. 36,179 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది.

**రైతుల ఖాతాలోకి రూ.65 వేల కోట్ల రైతుబంధు**

ఉమ్మడి రాష్ట్రంలో కరువు, పేదరికంతో అల్లాడిన తెలంగాణ రైతు సాగుకు పెట్టుబడి కూడా పెట్టలేని దుస్థితికి చేరాడు. పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి, అధిక వడ్డీల బారిన పడి ప్రాణాలు తీసుకున్నాడు. ఈ పరిస్థితిని తరిమికొట్టేందుకు సిఎం రైతు బంధు పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి రైతుకు ఎంత భూమి ఉంటే అంత భూమికి ఏటా ఎకరాకు రూ.10 వేలు చొప్పున 65 లక్షల మందికి పెట్టుబడి సాయం అందిస్తున్నారు. 2018 వానకాలం సీజన్ నుంచి ఇప్పటికి వరకు 10 సీజన్లలో ఏకంగా రూ. 65,192 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. ఇంత భారీ మొత్తం రైతుల ఖాతాల్లో జమ చేసిన ఏకైక ప్రభుత్వం దేశంలో తెలంగాణ మాత్రమే.

**2,600 రైతు వేదికలు** : దేశంలో ఏ ప్రభుత్వమూ రైతులు చర్చించుకోవడానికి ఒక వేదిక అవసరమని ఆలోచించలేదు. రైతుల ఆత్మగౌరవాన్ని చాటే విధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 5 వేల ఎకరాల క్లస్టర్‌కు ఒకటి చొప్పున మొత్తం 2,601 రైతువేదికలను నిర్మించింది.

**రైతుకు వరం.. కాళేశ్వరం** : దాదాపు 20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుతోపాటు, మరో 20 లక్షల ఎకరాలకు సాగునీరును స్థిరీకరించడానికి ఉద్దేశించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం దేశ చరిత్రలో ఓ అపూర్వ ఘట్టం. సముద్ర మట్టానికి 80 మీటర్ల ఎత్తున ప్రవహించే గోదావరి నదిని భారీ పంపుల ద్వారా గరిష్టంగా 618 మీటర్లకు ఎత్తిపోస్తున్నారు. నేడు కాళేశ్వరం ప్రాజెక్టు గోదావరిని 250 కిలోమీటర్ల మేర జీవధారగా మార్చింది. రెండు, మూడేళ్లలో మరో 50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణంతో సుజల, సుఫల, సస్యశ్యామల రాష్ట్రంగా తెలంగాణ విరాజిల్లుతోంది. రాష్ట్రంలో 1.25 కోట్ల ఎకరాలకు సాగునీరు అందించాలన్న సిఎం కెసిఆర్ స్వప్నం త్వరలోనే సాకారం కానుంది.

**అన్నపూర్ణగా మారిన తెలంగాణ** : రాష్ట్రంలో వ్యవసాయానికి ప్రాజెక్టుల ద్వారా ఉచితంగా నీరు సరఫరా



చేయబడుతున్నది. 2.18 కోట్ల టన్నుల వరిధాన్యం ఉత్పత్తితో దేశానికి అన్నంపెట్టే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. గత తొమ్మిదేళ్లలో వ్యవసాయ ఉత్పత్తి తొమ్మిది రెట్లు పెరిగింది. నేడు వరి ఉత్పత్తిలో పంజాబ్ రాష్ట్రంలో తెలంగాణ పోటీపడుతున్నది. రాష్ట్రంలో గోడౌన్ల సామర్థ్యం 9.9 లక్షల టన్నుల నుండి 31.9 లక్షల టన్నులకు పెంచింది. వ్యవసాయంలో అధిక దిగుబడి పొందేందుకు గాను రైతులకు సలహాలు సూచనలు చేయటానికి విస్తరణాధికారులను నియమించింది.

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు** : దేశంలోనే అత్యధికంగా ఏడు వేల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులు పండించిన మొత్తం వరి ధాన్యానికి మద్దతు ధరనిచ్చి కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. ఈ విధంగా ఇప్పటివరకు రూ.1.21 లక్షల కోట్ల విలువైన 6.76 కోట్ల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. కేంద్రం నిరాకరించినా, తెలంగాణ ప్రభుత్వమే పండిన పంటనంతా మద్దతు ధరతో కొని, సకాలంలో రైతుకు ధాన్యం అమ్మిన సొమ్మును అందజేయడంతో తెలంగాణ రైతు నిబ్బరంగా, నిశ్చింతగా ఉన్నాడు. రాష్ట్రంలో 2013–14 లో ఒక కోటి ఎకరాలలో పంటలు సాగయితే, 2022–23 నాటికి సాగు విస్తీర్ణం 2.20 కోట్ల ఎకరాలకు పెరిగింది. ధాన్యం ఉత్పత్తిలో ఒకప్పుడు 15వ స్థానంలో ఉన్న తెలంగాణా నేడు దేశంలో మొదటి స్థానానికి పోటీ పడుతున్నది. ఇక పంటల దిగుబడి విషయానికి వస్తే, వరి ధాన్యం 2014–15 లో రాష్ట్రంలో వచ్చిన దిగుబడి 68 లక్షల టన్నులు కాగా, 2022–23లో దాదాపు 3 కోట్ల టన్నులకు పైబడిన దిగుబడిని తెలంగాణ సాధించింది. పామాయిల్ పంటకు తెలంగాణ భూములు ఎంతో అనువైనవిగా ప్రభుత్వం గుర్తించింది. లక్ష కోట్ల రూపాయల పామాయిల్ దిగుమతి చేసుకుంటున్న మన దేశంలో ఆయిల్‌పామ్ సాగు ఎంతో లాభదాయకం. రైతులకు ప్రయోజనం కల్గించేందుకు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో కేవలం 32 వేల ఎకరాలలో మాత్రమే ఆయిల్ పామ్ పంట సాగయ్యేది. నేడు ఒక లక్షా ఐదువేల ఎకరాల్లో సాగవుతున్నది. ఈ పంట సాగు విస్తీర్ణాన్ని 20 లక్షల ఎకరాలకు పెంచేందుకు వ్యవసాయ శాఖ కృషి చేస్తున్నది.

**వానకాలం, యాసంగి కలిపి మొత్తం సాగు విస్తీర్ణం (కోట్ల ఎకరాలు)**

2014–15 లో 1.31లక్షలు, 2015–16 లో 1.21 లక్షలు, 2016–17లో 1.48 లక్షలు, 2017–18 లో 1.50 లక్షలు, 2018–19లో 1.43 లక్షలు, 2019–20లో 1.88 లక్షలు, 2020–21లో 2.04 లక్షలు, 2021–22లో 1.95 లక్షలు, 2022–23లో 2.09 లక్షలు సాగు అయ్యింది. వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో నేడు రైతుల లోగిళ్లు ధాన్యపురాసులతో కళ కళ లాడుతున్నాయి.

## రాష్ట్ర సాధనలో సిపిఐ ప్రముఖ పాత్ర

**ప్రజాపక్షం/బోడుప్పల్:** తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ పార్టీది ప్రముఖ పాత్ర అని మేడిపల్లి మండల సిపిఐ కార్యదర్శి రచ్చ కిషన్ అన్నారు. మేడిపల్లి మండలం ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్‌సింగ్ నగర్ కాలనీలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం నిర్వహించారు. మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సిహెచ్ మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి జె.లక్ష్మి, సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు విబి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ రాష్ట్ర సాధనకు బలిదానాలు చేసిన యువతను స్మరించుకోవడం ఎంతో సంతోషరమైన సందర్భమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.ప్రమీల, ఘట్కేసర్ మండల సిపిఐ కార్యదర్శి ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** తెలంగాణ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీ పోరాటాలలో భాగాంగ గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని ఎఐటియుసి జిల్లా నాయకులు కల్లూరి జయచంద్ర, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్,ఐఎఫ్‌టియు జిల్లా ప్రదానకార్యదర్శి శివబాబు, ఎఐటియుసి కోశాధికారి లోట్టి ఈశ్వర్‌లు కలిసి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ అధికారిగారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జేఏసీ కార్మికుల గురించి మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న సిబ్బంది మొత్తాన్ని పర్మనెంట్ చేయాలి, పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్‌ను వేతనంగా చెల్లించాలి అలోపు జీవో నెం 60 ప్రకారం స్వీపర్లకు రూ 15600 బిల్‌కలెక్టర్ కారోబార్లకు రూ 19500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ 22750 వేతనంగా నిర్ణయించాలని తెలిపారు. ప్రతీ నెలా రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించాలి పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలి వారికి పంచాయితీ అసిస్టెంట్‌గా నామకరణం చేయాలి పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి 8 గంటల పనిదినాన్ని అమలుచేయాలి ఆదివారం పండుగ సెలవులు జాతీయ అంతర్జాతీయ సెలవు తొలగింపులు అపాలి కార్మికులకు సంబంధించిన అంశాలలో ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యుల జోక్యాన్ని అరికట్టాలి,అలా జోక్యం చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## తట్టేపల్లి మండలాన్ని ప్రకటించే వరకు అండగా ఉంటా

**ప్రజాపక్షం/తాండూరు:** తట్టేపల్లిని నూతన మండలంగా ప్రకటించే వరకు తాను మీ వెంటా ఉంటానని తట్టేపల్లి వ్యవసా ప్రాథమిక సహకారం సంఘం చైర్మన్ లక్ష్మారెడ్డి ప్రకటించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురష్కరించుకుని శుక్రవారం మండల సాధన సమితి ఆద్వర్యాన తట్టేపల్లి చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తట్టేపల్లిని మండలంగా ప్రకటించే వరకు మండల సాధన సమితి చేపడుతున్న కార్యక్రమాలకు తాను ఎప్పుడు మీ వెంటా ఉంటానని హామిచ్చారు. తట్టేపల్లి మండల ప్రకటించాల్సిందేనని తేల్చి చెప్పారు. నాయకులు ఎవ్వరైన సరే మండలాన్ని ప్రకటిస్తామని హామి ఇస్తేనే దరిగడ్డపై అడుగు పెట్టానివ్వాలని పిలుపునిచ్చారు. శనివారం జరగే రైతుల ఉత్సవాలకు తట్టేపల్లి చట్టుపక్కల గ్రామాల నుండి పెద్దఎత్తున్న ప్రజలు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో తరలి రావాలని పిలుపునిచ్చారు. తట్టేపల్లి మండల సాధన గొంతును గట్టిగా వినిపించాలని మాజీ డైరక్టర్ ప్రభుకుమార్ కోరారు. మండలం ప్రకటించే వరకు తమ గ్రామ గ్రామన పర్యాటించి ప్రజలను చైతన్య పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి ప్రధాన కార్యదర్శి గోపాల్, ఎంపిటిసి శంకర్ నాయక్, డైరక్టర్‌లు బస్వరాజ్ తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు అండగా బిజెపి

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** తెలంగాణ ఉద్యమ కారులకు అండగా బీజేపీ పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూన ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేసి దేశ భక్తి గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు భారతీయ జనతా పార్టీ మద్దతు ఇవ్వకపోతే రాష్ట్రం ఏర్పడేది కాదని గుర్తుచేశారు. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకుని కేసీఆర్ కుటుంబం లబ్దిపొందిందని అన్నారు. ఎన్నికలు వస్తున్నాయని దశాబ్ది ఉత్సవాల పేరిట మళ్లీ ప్రజలను మభ్య పెట్టేందుకు కుట్రపన్నాడని ఆరోపించారు.

# వికారాబాద్‌జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి

### రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బి.వినోద్ కుమార్



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా లో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బి.వినోద్‌కుమార్ హాజరై జిల్లా లో 9సంవత్సరాలలో వికారాబాద్ జిల్లాలో సాధించిన ప్రగతిని జిల్లా ప్రజలకు వివరించారు. తెలంగాణ రాష్టం ఏర్పాడినప్పుడు 17 మండల లు ప్రస్తుతం 20మండలలో తో పునర్వ్యవస్థీకరించారు. జిల్లాలో తాండూర్‌ను రెవెన్యూ డివిజన ఏర్పాటు చేసి పాలన అందించడం జరుగుతున్నది అన్నారు. వికారాబాద్ జిల్లాలో పరిగి ,కొడంగల్ ను మున్సిపల్‌గా ఏర్పాటు చేశారు. వికారాబాద్ జిల్లాలో 143 గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. అందులో 84తాండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 24గంటల ఉచిత విద్యత్ అందించడం తో పాటు మిసన్ కాకతీయ పథకం ద్వారా చెరవులను పునర్దురించి సాగునీటి అందించడం ద్వారా రైతులు పంటలు పండుప్తూ వ్యవసాయాన్ని పండుగల చేస్కుంటున్నారు. జిల్లాలో రైతబంధు పథకం ద్వారా రైతులకు రెండు వేల ఆరు వందల ఇరువై రెండు కోట్లి ఇరువై నాలుగ లక్షల రూపాయలు నేరుగా బ్యాంక్ ఖాతాలలో జమచేయడం జరిగింది అన్నారు.

జిల్లాలో మరణించిన రైతులకు రెండు వందల పదముడు కోట్ల ముపైలక్షల రూపాయల భీమా పరిహారం అందిం,అన్నారు. జిల్లాలో కళ్యాణలక్ష్మి ,షాధిముబారక్ దీనిలో భగంగా రెండువందల డెబై ఆరు కోట్ల నాలుగు లక్షల రూపాయలు అందించామని తెలిపారు. అలాగే షాధిముబారక్ ద్వారా యాబై రెండు కోట్ల పదహరు లక్షల రూపాయలకు అందించామని తెలిపారు. రూర్బన్ పథకం ద్వారా తాండేడూర్ మండలంలోని మున్సిపాలిటి మినహయించి మిగిలిన ఇరవై ఐదు పాత గ్రామ పంచాయతీలలో ముప్పై కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు.

ఇందులో 20కోట్లు వివిధ అభివృద్ది పనులను ఖర్చు చేయడం జరిగిందిఅనితెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయ ఐరెడ్డి , జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీతారెడ్డి , అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,ఎమ్మెల్యేలు ,అనంద్ మహేష్‌రెడ్డి , జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ్ కుమర్ , మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల ,యంపిడిఓ సత్తయ్య ,తదితరులు పాల్గోన్నారు.

## భూ బాధితులపై ఎంఎల్‌ఎ అనుచరులు దౌర్జన్యం సరికాదు

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్



**ప్రజాపక్షం/తాండూరు:** బషీరాబాద్ మండలం పరిధి జీవన్గీ గ్రామ భూని ర్వాసితులకు పరిహారం చెల్లించాకే రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, తాండూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ రమేష్ మహారాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బషీరాబాద్ మండల జీవన్గి కా గ్నా వంతెన అప్రోచ్ రోడు నిర్మాణం పనులు వారు పరిశీలించారు. గత పదిహే ను రోజులు రైతులు తమకు న్యాయం చేయాలని పరిహారం చెల్లించాకే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టిన విషయం తెలిసిందేనని తెలిపారు. అట్టిరైతులకు రమేష్ మహారాజ్ మద్దతు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అప్రోచ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించకుండానే పనులు ప్రారంభించడం ఏమిటని ప్రశ్నించారు. రైతులపై ఎంఎల్‌ఎ అనుచరులు భయభ్రాంతులకు గురి చేయడం సరైన పద్దతి కాదన్నారు. రైతులకు తగిన న్యాయం జరగాల్సిందేని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్, సీనియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి, నర్సిరెడ్డి, తాండూరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అలీం, అబీబ్, చంద్రశేఖర్, శీను ముస్తఫా,లతిఫ్‌ఖాన్ తదితరులు పాల్గోన్నారు.

## అమరుల కలలు కమ్యూనిస్టులతోనే సాధ్యం

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సీపీఐ కార్యాలయంలో శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సీనియర్ నా యకుడు నారాయణ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు కేవలం బిఆర్ఎస్ కాకుండ యావత్తు తెలంగాణ సమాజం పోరాడిందని కానీ నేడు కేవలం కేసీఆర్, కేటీఆర్‌లు బిఆర్ఎస్‌లు పోరాడినందుకే వచ్చినట్లు వ్యవహరించడం తగదని అన్నారు. తెలంగాణ వ్యతిరేకులు నేడు తెలంగాణ కాబినెట్ లో ఉండడం సి గ్గుగా ఉందని నేడు ప్రజలు తెలంగాణ కొంతమంది కి మాత్రమే వచ్చిందని బాధపడుతున్నారని అన్నారు. బీజేపీ, ప్రధాని మోడీ తెలంగాణ ఏర్పాటునే అవమాన పరిచేలా నిండు పార్లిమెంట్ లో మాట్లాడటం మోడీకి తెలంగాణ పై ఉన్న ద్వేషం తెలియచేస్తుందని ఇక్కడి బీజేపీ నాయకులు ముందుగా మోడీ నుండి జవాబు తీసుకొని చెప్పాలన్నారు. బీజేపీ,టి ఆర్ ఎస్ రెండు కూడా తెలంగాణ ప్రజలు కలలు కన్న నిధులు, నీరు,నియామకాలను, విభజన హామీలను పట్టించుకోకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యిందని ఇక వారి సమస్యలను పరిష్కరించే బా ధ్యత సీపీఐ గా తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారని వాటిని సీపీఐ గా అమలు కొరకు పోరాడేందుకు సిద్ధం అని అన్నారు. రాబోవు ఎన్నికల్లో కూడా సీపీఐ మెజారిటీ స్థానాల్లో పోటీచేసి బూర్జువా పార్టీలకు ప్రత్యామ్నాయం సీపీఐ అని భావించేలా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఫ్ కార్యదర్శి వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అరవిం ద్,సీపీఐ నాయకులు రాజు, నగేష్ చారి, ఖయుమ్, మహబూబ్,నరేందర్,రాములు, శంకర్, మల్లేష్, ముసలయ్య,మోగిలెయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరని ఉద్యమ ఆకాంక్షలు, హామీలు

### ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మ ణ్



**ప్రజాపక్షం/బోడుప్పల్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లయినా ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదని, ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మ ణ్ విమర్శించారు. సిఎం కెసిఆర్ విద్యార్థి, యువకులకు చేసింది శూన్యమని అన్నారు. 1200 మంది విద్యార్థులు, యువత ప్రాణ త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, యువత పట్ల కెసిఆర్ చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతవరణ, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో అమర వీరుల స్థూపం వద్ద శుక్రవారం నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం, కెజి నుంచి పిజి వరకు ఉచిత నిర్బంధ విద్య అమలు, ఆంధ్రా కార్పొరేట్ కళాశాలలను నిషేధిస్తామన్న కెసిఆర్ హామీలు గాలికి పోయాయని అన్నారు. కెసిఆర్ విద్యను పూర్తిగా ప్రైవేటు పరం చేశారని, నారాయణ,శ్రీచైతన్య వంటి కళాశాలలకు రెడ్ కార్పెట్ వేస్తున్నారని అన్నారు. తెలంగాణలో ప్రజల జీవనప్రమాణాలు పెరగలేదని, కల్వకుంట్ల కుటుంబం, బిఆర్ఎస్ పార్టీలోని భజన బ్యాచ్ మాత్రమే బాగుపడి, బ్రమల తెలంగాణగా మార్చారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి అన్వర్, సామాజిక కార్యకర్తలు పంగ ప్రణయ్, మార్టిన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు హరీశ్ , రాజు, సిద్దు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## 20రోజులు దశాబ్ది ఉత్సవాల్లో ప్రచారం

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల అనంతరం అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆయాన మాట్లాడుతూ , ఈ రోజు నుండి 20 రోజుల పాటు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు పాల్గోని విజయవంతం చేయాలన్నారు. శనివారం నిర్వహించే రైతు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు జనాలను సమీకించే రైతు వేదికాల వద్దకు తరలించాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు శాసన సభ్యులు ,స్తానిక ప్రజాప్రతినిధుల సహకరంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లాలో 99రైతు వేదికాలనుఅందంగా అలంకరించే పూర్తి బాధ్యత వ్యవసాధికారులు ,గ్రామ కార్యదర్శులు చేపట్లాన్నారు, రైతు వేదికలలో వ్యవసాయం దాని అనుబంధ శాఖలు గత తొమ్మిది సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ది సంక్షేమ కార్యక్రమాల వివరాలను తెలిపే ప్లెక్సీలు పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ తప్పనిసారిగా పట్టించాలని తోలిపారు. ప్రజలకు కనిస సౌకర్యలు కల్పించాలని అదికారులను అదేశించారు.

# రైతు వేదికను ప్రారంభించిన ఎంఎల్‌ఏ



**ప్రజాపక్షం / కొడంగల్:** రైతులకు ఉపయోగకరమైన రైతు వేదికను శుక్రవారం స్థానిక ఎంఎల్‌ఏ పట్నం నరేందర్‌రెడ్డి హట్టహసంగా ప్రారంబించారు. మండల పరిధిలోని హస్నాబాద్, అప్పాయిపల్లి గ్రామాలలో 22 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు వేదికలను గ్రామ సర్పంచ్ పకిరప్ప, గీతా ఠాకూర్ సమక్షంలో ప్రారంబించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్‌ఏ మాట్లడుతు దేశానికి రైతు వెన్నముక లాంటోడు అలాంటి రైతులను సంరక్షిoచేందుకు మన ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల కన్నీళ్లను తూడుస్తున్నాడన్నారు. రైతు భీమా, రైతు బంధు పథకంతో పాటు పేదింటి ఆడబిడ్డల పెండ్లీళ్లు చేసేందుకు కళ్యాణ లక్ష్మి వంటి అనేక పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. రైతులు ఆరుగాలం పండించిన పంటలను నిల్వచేసేందుకు, రైతుల సమస్యలపై సమావేశాలను నిర్వహించేందుకు గాను రైతులకు ఒక కార్యాలయంగా ఉండేందుకు రైతు వేదికలను నిర్మించడం ఎంతో హర్షనీయమన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడ లేడని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని ప్రతి ఒక్కరు విధిగా పనిచేసి పార్టీ పటిష్టతకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ కట్కం శివకుమార్, కొడంగల్ మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, పార్టీ నాయకులు ఎంట్ల మల్లయ్య, సిద్దిలింగప్ప, పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజాద్‌లతో పాటు పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణిలతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.

## పండుగ వాతావరణంలో రైతు వేడుక

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు నిర్వహించే రైతు వేడుకలను జిల్లాలో పండుగ వాతావరణంలో కనువిందు చేసేలా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. రైతు వేదికల వద్ద వైభవంగా ఉత్సవాలను నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అనంతరం కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 9 రైతు వేదికల వద్ద జిల్లా వ్యవసాయాధికారిణి రేఖామేరీ పర్యవేక్షిస్తుండగా, ప్రత్యేకాధికారిగా కీసర ఆర్డీవో రవిని నియమించినట్లు తెలిపారు. ఈ నెల 3 నుంచి 22 వరకు నిర్వహించే కార్యక్రమాలపై అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు.

# దేశ చరిత్రలోనే రాష్ట్రానికి మరో ఖ్యాతి

**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరులో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుపుకున్నారు. దశాబ్ది ఉత్సవాలను పురష్కరించుకుని తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎంఎల్ఎ పైలెట్ రోహిత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 2కోట్ల నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులకు ఎంఎల్ఎ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, ఆర్డిఒ అశోక్‌కుమార్, ఫ్లోర్ లీడర్ శోభరాణి, కౌన్సిలర్‌లు నీరజ బా ల్‌రెడ్డి, విజయదేవి, సంగీత టాగూర్, నాయకులు పట్లోళ్ళ నర్సిములు, శ్రీనివాస్ చారి, ఇంటర్ బోర్డు అధికా రి శంకర్ నాయక్, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

### తెలంగాణ వచ్చాకే ప్రగతి

**ప్రజాపక్షం /కుత్బుల్లాపూర్:** తెలంగాణ రాక ముందు వచ్చిన తర్వాత ప్రగతిని గమనించాలని కుత్బుల్లాపూర్ ఎంఎల్ఏ కెపి.వివేకనంద పేర్కొన్నారు. శుక్రవారం పేట్ బాషిరాబాద్ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం నందు ప్రగతి నివేదిక బుక్‌లెట్‌ను ఆయన జర్నలిస్టు నాయకులతో కలసి అవిష్కరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నాడునేడు జరిగిన ప్రగతిని వివరించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టులు మారుతి సాగర్, గడ్డమీది బాలరాజు, తన్నీర్ శ్రీనివాస్, అశోక్, శేఖర్, సుదీర్ మంకాల, రంగు వెంకట్, రామరావు, ఎల్లారెడ్డి శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

### సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/మల్కాజ్‌గిరి:** మల్కాజ్‌గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ఆధ్వర్యంలో శుక్రవారం మల్కాజ్‌గిరి చౌరస్తాలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, సిరిగిరి నర్సింగరావు, జీవన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గుత్తి రాంచందర్, వినోద్ యాదవ్, ఉమేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారులకు సన్మానం...

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మల్కాజ్‌గిరి చౌరస్తాలో అమరవీరుల స్థూపం వద్ద అమర వీరులకు నివాళులరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిసి రాజు, కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీత రాము యాదవ్, మీనా ఉపేందర్‌రెడ్డి, సర్కిల్ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నాగరాజు, నాయకులు రాము యాదవ్, నర్సింగరావు, సత్యమూర్తి, పివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### వినాయక్‌నగర్ డివిజన్ ...

మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు ఓంప్రకాష్, నాయకులు ఆనంద్, నర్సింగ్‌రావు, సురేష్, పద్మ, అంజయ్య, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### మీర్జాల్‌గూడ చౌరస్తాలో...

గౌతంనగర్ డివిజన్‌లోని మీర్జాల్‌గూడ చౌరస్తాలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, ఉద్యమ కారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నేరేడ్‌మెట్ డివిజన్‌లో...

నేరేడ్‌మెట్ చౌరస్తాలో కార్యకర్తలతో కలసి జాతీయ జెండా ఎగురవేసి రాష్ట్ర అవతరణ వేడుకలను కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, శివ, గోపి, మహత్య, మహేష్, రాజేష్ పాల్గొన్నారు.

### అల్వాల్‌లో...

అల్వాల్ జిహెచ్‌ఎంసి సర్కిల్ కార్యాలయంలో ప్రొ.జయశంకర్ విగ్రహం వద్ద మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. బొల్లారం కొంపల్లి రహదారి వద్ద ప్రొ.జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజ్‌జితేంద్రనాథ్, సబిత అనిల్ కిషోర్, శాంతి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

**ప్రజాపక్షం/మల్కాజ్‌గిరి:** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి సత్యసాయి సేవా సమితి మల్కాజ్‌గిరి ఏవి స్వామి కుటుంబ సభ్యులు శుక్రవారం 20 మంది వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మల్కాజ్‌గిరి జిహెచ్‌ఎంసి సర్కిల్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగా, విజయ్‌కుమార్ విచ్చేశారు. ఏవి స్వామి, దుర్గప్రసాద్, కనక దుర్గ, ప్ర సన్న, జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వినయ్, మహిళా అధ్యక్షురాలు శాంతాబాయి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు.

### అమరుల త్యాగ ఫలమే ప్రత్యేక తెలంగాణ

**ప్రజాపక్షం / కొడంగల్ :** అమరుల త్యాగ ఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని స్థానిక ఎంఎల్ఏ పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొడంగల్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో, వ్యవసాయ మార్కెట యార్డులో జాతీయ జేండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో వైఎస్ ఎంపీపీ, ఐసీడీఎస్ కార్యాలయంలో సిడిపివో జయరామ్‌నాయక్‌లతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా సంబరాలను నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి సమక్షంలో కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మున్సిపల్ సిబ్బందితో కలిసి వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 20 రోజుల పాటు జరిగే దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు మండలంలోని అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

### కోర్ట్ ఆవరణంలో జెండా ఆవిష్కరణ

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా కోర్ట్ అవరణంలో జాతీయ జెండను ఆవిష్కరించిన జిల్లాప్రధాన న్యాయమూర్తి కె.సుదర్శన్ , ఈ సందర్భంగా ఆయాన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా 1వ అదనపు న్యాయమూర్తి చంద్రకిషోర్ , న్యాయమూర్తి శ్రీకాంత్ ,న్యాయవాదులు పాల్గోన్నారు.

### తెలంగాణ దేశానికే ఆదర్శం..

**ప్రజాపక్షం/నవాబుపేట్ :-** తెలంగాణ రాష్ట్రం భారతదేశానికే దిక్సూచిగా మారిందని నవాబుపేట ఎంపీపీ కాలే భవాని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎంపీపీ నవాబుపేట్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. చూసేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మార్వో ఎస్ రవీందర్,ఎంపిడిఓ సుమిత్రమ్మ ,స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి ప్రకాశం,ఏఎంసీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, పిఏసీఎస్ ఛైర్మెన్ పోలీస్ రాంరెడ్డి,జెడ్పిటిసి కాలే జయమ్మ, స్థానిక ఎంపిటిసి పద్మనాగిరెడ్డి,మండల ఎంపిటిసి ల సంఘం అధ్యక్షులు దయాకర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాందాడ నాగిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలో

**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ ఐల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐల కమిషనర్ విజయ గాంధీనగర్ ఐల చైర్మన్ వెంకటరాజ్యం, కార్యదర్శి స్వామి గౌడ్ హాజరయ్యారు. అనంతరం తెలంగాణ తల్లి ఫోటోకు పూలమాలలు వేశారు ప్రొఫసర్ జయశంకర్ సార్‌కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ ఐల మేనేజర్ సుధాకర్ రెడ్డి, ఐలా ఎక్స్ చైర్మన్ శివ ప్రసాద్ రెడ్డి, వాకిటి రామిరెడ్డి, రవీందర్ రావు, జగదీష్, సుధాకర్, కృష్ణారెడ్డి, హరినాథ్, గాంధీనగర్ ఐలా సిబ్బంది నరసింహ సాగర్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్రంలోనే అద్భుతమైన అభివృద్ధి

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అద్భుతమైన అభివృద్ధిని చేసుకుంటున్నామని నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ దన్‌రాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణ రావు, కార్పొరేటర్‌లు, కోఆప్షన్ సభ్యులు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

### దమ్మాయిగూడలో దశాబ్ది ఉత్సవాలు

**ప్రజాపక్షం/దమ్మాయిగూడ:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దమ్మాయిగూడ మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కౌన్సిలర్ కొత్త హేమాలతశ్రీనివాస్‌గౌడ్ జాతీయ జెండాను ఎగరవేసి సంబరాలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌గౌడ్,కోఆప్షన్ సభ్యులు షేక్ షాదాల్లా,వార్డు అధ్యక్షులు శ్యామ్‌కుమార్,శేఖర్,విజయలక్ష్మి ,హెడ్ మాస్టర్ సుధాకర్,దశదథ,నాగజ్యోతి, జయలక్ష్మి ,లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్యాలయంలో ..

దమ్మాయిగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చైర్మన్ జాతీయజెండాను ఆవిష్కరించి అమర వీరులకు జోహర్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,కమిషనర్ స్వామి,కౌన్సిలర్లు కొత్త హేమాలత,పాపనీరెడ్డి,స్వప్న హరిగౌడ్,శ్రీహరిగౌడ్,గోగుల సరిత,వెంకటరమణ,రమేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు



**జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో..**

ప్రజాపక్షం/హైదరాబాద్ : జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి పోలీసుల నుంచి వందనం స్వీకరించి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి కమిషనర్ డి.ఎస్.లోకేశ్ కుమార్, ఈ.వి.డి.ఎం డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి, అదనపు కమిషనర్ ప్రియాంక అలా, ఈ.ఎన్.సి జియా ఉద్దీన్, ప్రాజెక్ట్ సి.ఇ దేవానంద్, అదనపు కమిషనర్లు సరోజ, విజయలక్ష్మి, జయరాజ్ కెనడి, యాదగిరి రావు, చీఫ్ సిటీప్లానర్ ఎస్. దేవేందర్ రెడ్డి, డైరెక్టర్ ప్లానింగ్ శ్రీనివాస్ రావు, హౌసింగ్ ఎస్.ఇ విద్యా సాగర్, ప్రాజెక్ట్ ఎస్.ఇ లు వెంకటరమణ, రవీందర్ రాజు, ఎస్.డబ్ల్యూఎం ఎస్ఇ కోటేశ్వరరావు, చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ వకీల్, సిఎంఓహెచ్ డాక్టర్ పద్మజ, జాయింట్ కమిషనర్లు శశికళ, సంధ్య, ఉమాప్రకాష్, స్పోర్ట్స్ డైరెక్టర్ భాషా, పి.డి సౌజన్య, సెక్రటరీ లక్ష్మి తదితర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**హెచ్‌ఎండిఏలో**

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ(హెచ్‌ఎండిఏ), హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్(హెచ్‌జిసిఎల్)లలో ఆనందోత్సవాల మధ్య తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. హెచ్‌ఎండిఏ ప్రధాన కార్యాలయం ఆవరణలో సెక్రెటరీ పి చంద్రయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, నానక్ రామ్ గూడలోని హెచ్‌జిసిఎల్ కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ (ఇన్‌చార్జ్) బి.ఎల్.ఎన్. రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల కాలంలో హెచ్‌ఎండిఏ, హెచ్‌జిసిఎల్ చేసిన అభివద్ధి కార్యక్రమాలను ఉద్యోగులకు వివరించారు. హెచ్‌ఎండిఏ చేపట్టిన ప్రాజెక్టులు, చేసిన గ్రీనరీ అభివద్ధిపై ప్రజల నుంచి విశేష ఆదరణ లభించడం హెచ్‌ఎండిఏ ఉద్యోగులుగా తమకెంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమాలలో డైరెక్టర్(అర్బన్ ఫారెస్ట్రి) డాక్టర్ బి. ప్రభాకర్, డైరెక్టర్ (ప్లానింగ్) శివ శరణప్ప, ఎస్టేట్ ఆఫీసర్(ఈఓ) కిషన్ రావు, చీఫ్ అకౌంట్ ఆఫీసర్(సిఎఓ), విజయ లక్ష్మి, లీగల్ అడ్వైజర్ యశస్వి సింగ్, సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) పరంజ్యోతి, ఓఎస్‌డి రాంకిషన్, హెచ్‌జిసిఎల్ సిజిఎంలు మాజీద్ షరీఫ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.







**జలమండలిలో**

జలమండలి ఎం.డి. దానకిశోర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జలమండలిలో ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.డి. దానకిషోర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జలమండలి వినియోగదారులకు, ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణను దేశానికే తలమానికంగా నిలపడం గొప్ప విషయం అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. అన్ని రంగాల్లో ఎంతో అభివద్ధి జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ.డి. డాక్టర్ ఎం.సత్యనారాయణ, ఈఎన్‌సి, ఆపరేషన్స్ డైరెక్టర్1 అజ్మీరా కష్ణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్, ఫైనాన్స్ డైరెక్టర్ వాసుదేవ నాయుడు, ఆపరేషన్స్ డైరెక్టర్2 స్వామి, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్, తెలంగాణ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, అసోసియేట్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మెట్రోరైల్ కార్యాలయంలో**

బేగంపేట్‌లోని హైదరాబాద్ మెట్రోరైల్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మెట్రోరైల్ ఎం.డి. ఎన్‌విఎస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సిఎం కెసిఆర్ నిర్ధేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎయిర్‌పోర్టు మెట్రోరైల్ నిర్మాణం జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం ఖాయం

## అమెరికా పర్యటనలో రాహుల్ ఆశాభావం

**వాషింగ్టన్:** 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం సాధిస్తుందనే విశ్వాసంతో తాను ఉన్నానని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్... వాషింగ్టన్‌లో మీడియాతో ఇంటరాక్షన్ సందర్భంగా పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. రాబోయే రెండేళ్ళలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని తాను భావిస్తున్నానని తెలిపారు. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించిదని, త్వరలో జరగబోయే మూడు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇవే ఫలితాలను కాంగ్రెస్ సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు కచ్చితంగా ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తాయని రాహుల్ అన్నారు.



# గీతా ఆర్ట్స్ నుంచి భారీ చిత్రాలు

దక్షిణాది అగ్ర నిర్మాణ సంస్థలలో గీతా ఆర్ట్స్ సంస్థ ..అల్లు అరవింద్ నిర్వాహకుడిగా ఐదు దశాబ్దాలుగా సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్ హౌస్‌గా కొనసాగుతుంది. కేవలం నిర్మాణ రంగంలో మాత్రమే కాకుండా డిస్ట్రిబ్యూషన్ రంగంలోనూ విజయ యాత్రను కొనసాగిస్తుంది. టాలీవుడ్‌లో సక్సెస్ రేటు అత్యధికంగా ఉన్న నిర్మాణ సంస్థలలో ఇది కూడా ఒకటి. ఈ బ్యానర్ నుంచి సినిమా వస్తుందంటే మినిమం గ్యారెంటీ అనే భావన ప్రేక్షకులలో ఉంది. అల్లు అరవింద్ ఈ బ్యానర్ లో రూపొందబోయే సినిమాలను ప్రకటించాడు. మాస్ డైరెక్టర్ బోయపాటి దర్శకుడుగా ఓ భారీ సినిమా తెరకెక్కనున్నట్లు అల్లు అరవింద్ తెలిపాడు. బాలయ్యతో సినిమా తర్వాత ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కే చాన్స్ ఉంది. ఇక ఏజెంట్ తో విమర్శల పాలైన సరేందర్ రెడ్డితో ఓ సినిమాను చేయబోతున్నట్లు వెల్లడించాడు. ధృవ టైమ్ లోనే అరవింద్.. సురేందర్ రెడ్డి అడ్వాన్స్ ఇచ్చాడని సమాచారం. అన్ని కుదరితే అల్లు అర్జున్ తోనే సినిమా ఉండే అవకాశం ఉంది. ఇక యంగ్ డైరెక్టర్ చందూ ముండేటితో ఏకంగా మూడు సినిమాలను చేయబోతున్నట్లు అల్లు అరవింద్ ప్రకటించాడు. అందులో ఏకంగా రూ.300 కోట్ల బ్జడెట్ తో ఓ భారీ సినిమా కూడా ఉండనుందట. తమిళ హీరో సూర్య ఈ ఆ భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు సమాచారం. దీనితో పాటుగా నాగచైతన్యతో ఒకటి, హిందీ నటుడు కార్తిక్ ఆర్యన్ తో ఒక సినిమా చేయనున్నట్లు సమాచారం. వీటితో పాటుగా బాలయ్యతో ఓ హై బ్జడెట్ సినిమా చేయబోతున్నట్లు అల్లు అరవింద్ ప్రకటించాడు. ఇక గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో కూడా ఓ సినిమా ఉంబోతుందని తెలుస్తుంది. కన్ఫార్మ్ అయిందని చెప్పలేం కానీ దర్శకుడి వేటలో అల్లు అరవింద్ ఉన్నాడట. ఇక తమిళ దర్శకుడు మురుగుదాస్ కూడా గీతా ఆర్ట్స్ లైనప్ లో ఉన్నాడు. గజనీ టైమ్ లోనే అల్లు అరవింద్.. మురుగుదాస్ కు అడ్వాన్స్ ఇచ్చినట్లు సమాచారం. పలు కారణాల వల్ల ఈ కాంబోలో సినిమా సెట్ కాలేదు. అయితే అరవింద్ మాత్రం మురుగుదాస్ తో గట్టిగానే ఓ సినిమాను ఎలాన్ చేస్తున్నాడు. అది కూడా గజనీ2 అని టాక్. ఇప్పటికే అరవింద్ సీక్వెల్ కోసం పలు సార్లు అమిర్ ను కలిశాడట. కాగా గజనీ సినిమాను తెలుగు అల్లు అరవింద్ విడుదల చేశాడు.

రీల్





# శ్రీకాంత్ అడ్డాల....పెదకాపు 1

నారప్ప వంటి సూపర్ హిట్ తరువాత డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల తెరకెక్కిస్తున్న లేటెస్ట్ మూవీకీ 'పెద కాపు1' అనే టైటిల్ ను ఫిక్స్ చేశారు. అఖండ మూవీతో బిగ్గెస్ట్ హిట్ అందుకున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ద్వారకా క్రియేషన్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ మూవీతో కొత్త హీరో విరాట్ కర్ణ ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానుంది. అందుకే పోస్టర్ లో 'పెద కాపు 1' అని మెన్షన్ చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఇంట్రెస్టింగ్ ఉంది. పోస్టర్ అండ్ టైటిల్ చూస్తుంటే ఇది ఖచ్చితంగా పొలిటికల్ డ్రామాగా రానుందని అర్థమవుతోంది. ఇప్పటికే షూటింగ్ మొదలైన ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందించనుండగా మిర్యాల రవీంద్ర రెడ్డి నిర్మాణం వహిస్తున్నారు. టైటిల్, ఫస్ట్ లుక్ అనౌన్స్‌మెంట్స్ పోస్టర్‌తోనే.. శ్రీకాంత్ అడ్డాల ఈసారి మాములుగా రావడం లేదనే హింట్ ఇవ్వగా.. తాజాగా రివీల్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్‌తో ఇండస్ట్రీపై ఆయన డైరెక్ట్ అటాక్ చేయబోతున్నారనేది స్పష్టమైంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో హీరో విరాట్ కర్ణ ఇంటెన్స్ లుక్ ఆకట్టుకుంటోంది. భారీ జనసమూహంలో విజయానికి గుర్తుగా అభివాదం చేస్తూ కనిపించారు విరాట్ కర్ణ. అతని చుట్టూ జనసంద్రం కనిపిస్తోంది. ఈ పోస్టర్‌లో 'ఓ సామాన్యుడి సంతకం' అనే ట్యాగ్‌లైన్ మరింత ఆసక్తికరంగా ఉంది.

# రామ్, బోయపాటి కాంబినేషన్ మూవీ

## ఇది క్లైమాక్స్ కాదంటూ రామ్ ట్వీట్

బోయపాటి శ్రీను, ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తున్నాయి. తాజాగా అభిమానుల్లో జోష్ నింపే అప్‌డేట్ అందించాడు రామ్. మొత్తానికి 24 రోజులపాటు కష్టపడి స్టన్నింగ్ యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ పూర్తి చేశాం. ఇది క్లైమాక్స్ కాదు.. అంటూ ట్వీట్ చేశాడు రామ్. ఇప్పుడీ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని



అక్టోబర్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది రామ్ బోయపాటి టీం. అయితే ఈ ప్రాజెక్ట్ అనుకున్న సమయాని కంటే ముందుగానే ప్రేక్షకుల ముందుకు రాబోతుందని ఊహాగానాలు వస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఊరమాస్ అవతార్‌లో ఉన్న ఉస్తాద్ రామ్‌ను కలిసేందుకు రెడీగా ఉండండి.. అంటూ ఇప్పటికే డబ్బింగ్ అప్‌డేట్ కూడా అందించాడు బోయపాటి శీను. అఖండ తర్వాత బోయపాటి శ్రీను కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రం నుంచి ఇప్పటికే స్టైలిష్ గాగుల్స్ పెట్టుకున్న రామ్ ఓ గుడి ముందు భారీ దున్నపోతు ముక్కుతాడు పట్టుకొని వస్తున్న స్టిల్‌ను విడుదల చేయగా.. సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



పోరాడి సాధించుకున్న తెలంగాణలో

## హరించిపోతున్న కార్మిక హక్కులు

ప్రజాపక్షం/హైదరాబాద్ : పోరాడి సాధించుకున్న తెలంగాణలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.డి.యూసుఫ్, ఎస్.బాలరాజ్ విమర్శించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం వద్ద గురువారం నాడు జాతీయ జెండా జెండాను యూసుఫ్‌జ్ ఆవిష్కరించారు. అనంతరం యూసుఫ్, బాల్‌రాజ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం సకలజనుల సమ్మె సహా అనేక పోరాటాలు నిర్వహించి అనేక కార్మిక వర్గం విజయం సాధించన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్నప్పటికీ కార్మిక వర్గం ఆశించిన హక్కులు వారికి అందడం లేదన్నారు. గత 15 ఏళ్ళుగా కనీస వేతనాలు అమలు కాకుండా ఉన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర వచ్చిన తర్వాత కూడా సవరించకుండా నేటికీ కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీకి గురి చేయడం శ్రామిక వర్గాన్ని మోసం చేయడమే అవుతుందని వారు విమర్శించారు.తెలంగాణ కోసం తమ ఉద్యోగాలను, జీతాలను పణంగా పెట్టి కార్మిక వర్గం పోరాటం నిర్వహించారని, ఆర్‌టిసి కార్మికులు 50 రోజులకు పైబడి సకల జనుల సమ్మె, మున్సిపల్ కార్మికులు అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ప్రస్తుత టిఆర్‌ఎస్ ప్రభుత్వం కార్మికుల్ని చిన్నచూపు చూస్తూ వారి హక్కులను హరిస్తున్నదని, దీనిపై భవిష్యత్తులో కార్మిక వర్గం చైతన్యమై పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసిరాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, ఉపాధ్యక్షులు బి చంద్రయ్య, యేసురత్నం, నాయకులు పి.నరసయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు



## గాంధీ భవన్‌లో ...

ప్రజాపక్షం/ హైదరాబాద్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్‌లో జాతీయ పతాకాన్ని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి ఇంచార్జ్ మానిక్ రావ్ ఠాక్రే, ఎంపి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీ ఎంపి వి. హనుమంతరావు, ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ దామోదర్ రాజా నర్సింహా, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, ఎఐసిసి కార్యదర్శులు చిన్నారెడ్డి, రోహిత్ చౌదరి, నిరంజన్, మల్‌రెడ్డి రంగారెడ్డి, సంగిశెట్టి జగదీష్ పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో ..

# ఆర్‌టిసి కార్మికులు ఎందుకు పాల్గొనాలి?

## టిఎస్‌ఆర్‌టిసి ఇయు ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో ఆర్‌టిసి కార్మికులు ఎందుకు పాల్గొనాలని టిఎస్‌ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆర్‌టిసి కార్మికులకు జరుగుతున్న అన్యాయాలపై 11 అంశాలతో రాజిరెడ్డి ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించారు. గతంలో 57 వేల మంది కార్మికులున్న ఆర్‌టిసిలో 43000 వేలకు తగ్గించగా, 10,500 వేల బస్సులను 9000 వేల బస్సులకు తగ్గించి, ఆర్‌టిసిని కుదించారని, 1200 వందలు ఉన్న అద్దె బస్సులను 3000 వేలకు పెంచారన్నారు. 9200 ఉన్న ఆర్‌టిసి బస్సులను 6000 లకు తగ్గించి ఆర్‌టిసి కుదించారని, రెండు పేస్కేల్స్ పెండింగ్‌లో ఉన్నాయని, ఆర్‌టిసి ఉద్యోగులకు 2 పేస్కేల్స్ ఇవ్వకుండా ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ట్రేడ్ యూనియన్‌ల హక్కులను ఆర్‌టిసిలో అమలు చేయకుండ ప్రజాస్వామ్య హక్కులను హరించారన్నారు. ఆర్‌టిసి అనుబంధ విభాగాలైన వరంగల్ టైర్ రిట్రేడింగ్, మియాపూర్ ప్రింటింగ్ ప్రెస్ లాంటివి మూసివేశారన్నారు. ఉద్యోగులు, కార్మికులు స్థాపించుకొని, ప్రతి నెల వేతనాల నుండి రికవరీ చేసిన డబ్బులను చెల్లించకుండా కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తూ మూసివేసే దిశకు తీసుకొచ్చారని విమర్శించారు. డ్యూటీకి రిపోర్ట్ చేసిన వారికి వివిధ కారణాలతో డ్యూటీకీ పంపని పరిస్థితులలో హాజర్ ఇవ్వకుండా లీవు ఇవ్వడం హాజరువేయడం లేదన్నారు. డ్రైవర్స్‌పైన టిమ్ డ్యూటీకి పోవాలని వత్తిడి చేయడం, లేనిపక్షంలో రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు బదిలీ చేస్తూ వేధింపులకు గురిచేయడం ద్వారా పనిభారాలను పెంచడంతో పాటు కక్షసాదింపులకు పాల్పడటంతో ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులను కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన, మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి సెటిల్ మెంట్ డబ్బులు చెల్లించక పోవడం, వారి పిల్లలకు ఇవ్వాల్సిన రెగ్యులర్ ఉద్యోగాలు ఇవ్వడంలేదన్నారు. ఇంకా ఎన్నో సమస్యలతో డ్యూటీలు చేస్తున్నవారు, రిటైర్ అయిన వారు, చనిపోయిన వారి కుటుంబ సభ్యులు ఇలా ఎ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. ఈ ప్రభుత్వం ఆర్‌టిసి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనాలా ? అని రాజి రెడ్డి ప్రశ్నించారు.



తెలంగాణ రావడానికి మొదట

## ప్రతిపాదనలు ఇచ్చిందే చంద్రబాబు

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అసెంబ్లీ నుంచి మొట్టమొదటి ప్రతిపాదనలు ఇచ్చిందే చంద్రబాబు నాయుడు అని టిడిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఆవరణలో జాతీయ పథకాన్ని కాసాని జ్ఞానేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ విద్యార్థులు, యువత, అమరవీరులు కలలుగన్న సమసమాజం రాలేదన్నారు. తెలంగాణ రాలేదని ఆనాడు యువత ఆత్మ బలిదానాలు చేసుకున్నారని, తెలంగాణ వచ్చిన తర్వాత జరగాల్సిన అభివృద్ధి జరగలేదన్నారు. యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు కానీ, పెద్దస్థాయిలో తెలంగాణ సచివాలయాన్ని నిర్మించారని అన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకున్న తెలంగాణ రావాల్సిందేనని, ఇలాంటి దుష్ట ప్రభుత్వం పోవాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ కాట్రగడ్డ ప్రసూన, పార్టీ నాయకులు జ్యోత్స్న, సామభూపాల్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు ఎం.కె. బోస్ (టిఎన్‌టియుసి), షకీలారెడ్డి (తెలుగు మహిళ), పోలంపల్లి అశోక్ (ఎస్‌సి విభాగం), పొగాకు జయరామచందర్ (తెలుగు యువత), పర్లపల్లి రవీందర్ (టిఎన్‌ఎస్‌ఎఫ్), ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, నాయకులు కాసాని వీరేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు.

# ఎప్పుడు పిలిచినా తెలంగాణకు వస్తా

## లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్



ప్రజాపక్షం /హైదరాబాద్ : తనను ఎప్పుడు పిలిచినా, ఒక్క ఫోన్ కాల్ చేసినా తెలంగాణకు వస్తానని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ అన్నారు. రాజ్యాంగ పరిధిలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని, తెలంగాణ ప్రజల బాధలు చూసి రాష్ట్ర ఏర్పాటు చేశామన్నారు. కొంత మంది రాజ్యాంగానికి వ్యతిరేకంగా తెలంగాణ ఏర్పాటు జరిగిందనడం హాస్యాస్పదమన్నారు. తెలంగాణలో పరిస్థితులు చూసి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ బాధ పడుతున్నారన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టిపిసిసి ఆధ్వర్యంలో జరిగిన సభకు తెలంగాణ బిల్లు లోక్‌సభలో పాస్ అయినప్పుడు స్పీకర్‌గా వ్యవహరించిన మీరాకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు ఆమె గన్‌పార్క్‌లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం బషీర్‌బాగ్‌లోని తన తండ్రి, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. సభలో కాంగ్రెస్ నేతలు మాణిక్ రావ్ ఠాక్రే, ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజ నర్సింహ, మాజీ ఎంపిలు బలరామ్‌నాయక్, వి.హనుమంతరావు, పొన్నం ప్రభాకర్, ఎం.అంజన్‌కుమార్ యాదవ్, రాజయ్య, సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. సమావేశ ప్రారంభంలో గద్దర్ పాట పాడారు. తెలంగాణ మహిళలు తెచ్చిన బోనాన్ని మీరా కుమార్ ఎత్తుకున్నారు. గాంధీభవన్‌లో జరిగిన సభలో జై తెలంగాణ నినాదం చేస్తూ మీరాకుమార్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రజలను అందరూ మోసం చేశారని, తెలంగాణ సమస్య ఎవరు వినలేదని, సోనియాగాంధీ మాత్రమే తెలంగాణ ప్రజలను అర్థం చేసుకున్నారని అన్నారు. తొమ్మిదేళ్లలో తెలంగాణలో పరిస్థితులు మారనందుకు దుఖంగా ఉందని, తెలంగాణ రైతుల సమస్యలు, కార్మికుల సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. హైదరాబాద్ నుండి కాస్త పక్కకి వెళ్లి చూస్తే తెలంగాణలో ఉన్న పరిస్థితులు తెలుస్తాయన్నారు. తెలంగాణ బాధలు మార్చడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని, తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు రావాలని, అందరితో కలిసి ముందుకు వెళ్ళాలనేది కాంగ్రెస్ ఆలోచన అని మీరాకుమార్ వెల్లడించారు. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు నిర్ణయం మామూలు నిర్ణయం కాదన్నారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ కిరణ్‌కుమార్ రెడ్డి అసెంబ్లీ లో తెలంగాణకు ఒక్క పైసా ఇవ్వను అనడంతో కాంగ్రెస్‌కు భారీ నష్టం జరిగిందన్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు సంబంధించి నాటి హోం మంత్రి చిదంబరంతో రెండు సార్లు చర్చించడం సంతృప్తిని ఇచ్చిందన్నారు. మీరాకుమార్ ఎంతో ధైర్యంతో తెలంగాణ బిల్లును పాస్ చేసారని, ఆమె ధైర్యం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు.

# దేశం గర్వించే స్థాయికి తెలంగాణ

## బోయినపల్లి వినోద్ కుమార్

ప్రజాపక్షం/హైదరాబాద్: స్వరాష్ట్రం సిద్ధించిన తొమ్మిదేళ్ల కాలంలోనే అభివృద్ధి సంక్షేమ రంగాల్లో యావత్ భారతదేశం గర్వించే స్థాయికి తెలంగాణ రాష్ట్రం చేరుకుందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. అభివద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మేటిగా నిలిచిందని, దేశ వ్యాప్తంగా ఏ ఒక్క రాష్ట్రం కూడా తెలంగాణకు సాటి రావన్నారు. తొమ్మిదేళ్ళ రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని వినోద్ కుమార్ విశ్లేషించారు. 2014 సంవత్సరంలో రాష్ట్ర వార్షిక బడ్జెట్ రూ.40,000 కోట్లు కాగా ప్రస్తుతం రాష్ట్ర వార్షిక బడ్జెట్ రెండున్నర లక్షల రూపాయలకు చేరుతుందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం ప్రస్తుతం రూ. 3,15,115 కు చేరుకున్నదని, ఇది గతంలో రూ. 93,151 ఉండేదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సహా అనేక ప్రాజెక్టులను నిర్మించడం ద్వారా రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరిగిందని, తద్వారా వరి ధాన్యం ఉత్పత్తి నాలుగు మిలియన్ టన్నుల నుంచి 13 మిలియన్ టన్నులకు పెరిగిందని పేర్కొన్నారు. పుష్కలంగా సాగు నీటి సౌకర్యంతో రాష్ట్రంలో మాగాణం రెండు కోట్ల ఎకరాలకు చేరుకుందని, అదనంగా కోటి ఎకరాలకు సాగు నీరు అందించడం రికార్డ్ అని, వ్యవసాయానికి రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు వినోద్ కుమార్ తెలిపారు. రైతు బంధు, రైతు బీమా రైతుల భవిష్యత్‌కు బాటలు వేశాయన్నారు. రాష్ట్రంలో 1,002 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు కేవలం 298 గురుకులాలు మాత్రమే ఉండేవని తెలిపారు. వైద్య, ఆరోగ్యంలో రాష్ట్ర గణనీయమైన ప్రగతిని సాధించిందని, కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, డయాగ్నాస్టిక్ సెంటర్స్, బస్తీ దవాఖానాలు, 33 మెడికల్ కాలేజీలు, వైద్యుల నియామకాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణను మెరుగుపర్చడం వంటి అనేక పురోగతిని సాధించాయని వినోద్ కుమార్ తెలిపారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా సాగుతోందన్నారు. పరిశ్రమల స్థాపనలో రాష్ట్రం ఎంతో ప్రగతిని సాధించిందని, ఐటీ రంగంలో రాష్ట్రం దూసుకెళ్తోందన్నారు. అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధిని సాధిస్తూ, ప్రణాళికాబద్ధంగా రాష్ట్రం పురోగతి సాధిస్తోందని, గడిచిన తొమ్మిదేళ్ళ అనుభవాలతో, రానున్న పదేళ్ల కాలానికి ప్రణాళికలు రూపొందించి తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివద్ధి పథంలో తీసుకెళ్తామని వినోద్ కుమార్ వివరించారు.

# ఉద్యమంలో ఆర్‌టిసి కీలక భూమిక

## దశాబ్ది వేడుకల్లో టిఎస్‌ఆర్‌టిసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్‌టిసిది కీలక పాత్ర అని టిఎస్‌ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్ అన్నారు. సకల జనుల సమ్మెలో ఆర్‌టిసి ఉద్యోగులు కీలక భూమిక పోషించారని తెలిపారు. హైదరాబాద్‌లోని బస్‌భవన్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో సజ్జనార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ జీవితాలను, ఉద్యోగాలను సైతం లెక్క చేయకుండా ప్రత్యేక తెలంగాణ కోసం ఆర్‌టిసి ఉద్యోగులు పోరాడారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్‌టిసి ఉద్యోగుల పాత్ర చరిత్రలో నిలిచిపోయిందని సజ్జనార్ అన్నారుఆర్‌టిసి ఉద్యోగులు 29 రోజుల పాటు సకల జనుల సమ్మెను కొనసాగించారని.. 56,604 మంది ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొని స్వరాష్ట్ర సాధనకు నిర్విరామంగా కృషిచేశారని గుర్తు చేశారు. ఆర్‌టిసిఉద్యోగులు సమ్మెలో పాల్గొని బస్సు చక్రాలను ఆపడం వల్లే సకల జనుల సమ్మె ఉధృతమైందని.. విజయవంతం కూడా అయిందని అన్నారు. అనేక ఉద్యమాలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొని తమ పోరాట స్ఫూర్తిని చూపారని కొనియాడారు.